REGD. No. H 18 విడిప్రతి 0-25 పై. 22-12-67 శుక్రవారం

STOP! LOOK!
Armour
SHIRTS
&
BUSH SHIRTS
in
City Dresses
Phone: 444
TRUNK ROAD :: NELLORE.

జమీందార్

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంవత్సరి 39 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 50

మద్యానములో
ఎక్కడ దిగుతారు?
విజయలాడ్జిలో
దిగండి.
★★★
ప్రొప్రయిటరు
పి. వెంకయ్యగారు
కె. లక్ష్మినారాయణ.

ముఖ్యమంత్రి - చెన్నారెడ్డి మధ్య ఎడబాటు తప్పదా?

(మా హైదరాబాదు విలేఖరి)

ప్రదేశ్ కాంగ్రెస్ నంఘ నమావేశం డిశంబరు 14 న మొత్తంమీద ప్రశాంతంగా జరిగిపోయింది. నమావేశాన్ని జరిపించే అధికారం ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షునికి లేదని గగ్గోలుపెట్టిన ప్రదేశ్ రిటర్నింగ్ ఆఫీసర్, ఉభయవర్గాలు కలిసి తయారు చేసిన అ. భా. కా. నంఘ నభ్యుల జాబితాను 'ఏకగ్రీవంగా' ఎన్నికైనట్లు ప్రకటించి తమ 'విధి' నిర్వర్తించారు.

ప్రదేశ్ కాంగ్రెస్ నభ్యుల ఎంపికకై ఏ ప్రాతిపదికకు ముఖ్యమంత్రి వర్గీయులు అంగీకరించారో, జిల్లా నంఘాల నిర్మాణంలోకూడా దానినిపాటిస్తారో లేదో నన్న నందేహముశావడంమూలంగానే డిశంబరు 14 నాటి నమావేశానికి అనంతప్రపై వర్గం వారు అభ్యంతరం చెబుతూవచ్చారు. అనుకున్న ప్రకారం కాంగ్రెస్ మహానభకు



ముందుగా జిల్లా నంఘాల ఎన్నికలను ముఖ్యమంత్రి జరిపించక పోవచ్చునన్న నందేహంకూడా వారికి లేకపోలేదు.

ముఖ్యమంత్రిగారు అ. భా. కాంగ్రెస్ నంఘ వరిశీలకుడు లలిత్ సేన్‌గారి తోడ్పాటుతో, జిల్లా నంఘాల నిర్మాణానికి అంగీకరించారు. నభ్యుల నిర్ణయానికి ఒక ఉపనంహారాన్నికూడా చేశారు. ఇలా ఇద్దరి మర్యాదా ప్రతిష్ఠ దక్కాయి.

ఐతే ముఖ్యమంత్రిగారికి జిల్లానంఘాల వ్యవస్థీకరణ, ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్ష పదవికి అభ్యర్థి నిర్ణయం అంత సులభ సాధ్యమైన కార్యభారంగా తోచడంలేదు. జిల్లా నంఘాల్లో కూడా మూడవవంతు తమకు కావాలని అనంతప్రపై వర్గం కోరుతున్నది. వారు కోరుతున్న జిల్లాల్లో ముఖ్యమంత్రివర్గానికి ముఖ్యమైన అమ్మం, కర్నూలు, గుంటూరు జిల్లాలున్నాయి. వీటిని వదులుకొనడం దుస్తరమైన విషయం. ఇద్దరు మంత్రులను- శీలం సిద్ధారెడ్డి, కె. విజయభాస్కరరెడ్డిగార్లను ముఖ్యమంత్రి అనంతప్రపై పోటీయవలసి ఉంటుంది.

అ. భా. కా. నంఘ నభ్యుల నిర్ణ

—కొరవ 12 వ పేజీలో

"ముఖ్యమంత్రి ముంచనే ముంచాడు"!

నెల్లూరు రాజకీయాలు- హైదరాబాదు విశేషాలు

(మా రాజకీయ పరిశీలకుడు)

జిల్లాలోని విప్లవవర్గానికి ముఖ్యమంత్రి మరొకసారి విద్యుదాఘాతంవంటి అనుభూతిని కల్గించారు. "ముఖ్యమంత్రి ముందాడు అని ఇదివరకన్నారు. అప్పుడు ముందాడో లేదోకాని, ఇప్పుడుమాత్రం ముందనేముందాడు అనవలసి వస్తున్నది" అన్నాడు ఒక రాజకీయవాది. ఎంతటి అపేదన లేకుంటే ఇంతటి నిస్పృహాతోకూడిన మాట వస్తుందా అనేది మనం వూహించవలసిన విషయం ముఖ్యమంత్రిమీద ఇంతటి అయానం కలగడానికి నహేతుకమైన కారణాలేమైనా వున్నాయా? వున్నాయని విప్లవవర్గంవారెవరూ చెప్పడం లేదు; తేలుకుట్టిన దొంగలవలె గమ్మునున్నారు! —

కొరవ 7 వ పేజీలో



ఒకవైపు బాధ్యత—
ఇంకోవైపు బంధము
రావూరు విషయంలో ముఖ్యమంత్రికి ఎదురవుతున్న పరిస్థితి

నవీన్ వస్త్రాలయ

ట్రంకురోడ్డు — నెల్లూరు.

25-12-67 సోమవారము ఉదయం

ప్రారంభోత్సవము

నేత, మిల్లు, పట్టు, టెరిలిన్

మీకు అవసరమైన ప్రతి వస్త్రము కలదు.

ప్రతి రకములోను మా ప్రత్యేకతను మీరు గమనించగలరు.

దయచేసి విచ్చేయండి. ఫ్రెండ్ రేట్లుండి.

జమీన్‌రైతు

శ్రీ ప్లవంగ మార్గశిర బహుళ షష్ఠి శుక్రవారం 22-12-1967

ఇక రభస తగదు!

అధికారభాషా చట్ట సవరణబిల్లు లోక్‌సభ ఆమోదాన్ని పొందింది. రాజ్యసభ కూడా దాన్ని ఆమోదిస్తుంది. ఇంతకాలం దేశ ప్రజల్లో వాగ్వివాదాలు, ద్వేషాలు, వుద్రేకాలు పెంచి, నానారభసకు కారణమైన ఈ సమస్య యింతటితోనైనా సమసి పోవడం మంచిది.

బిల్లు వుద్దేశ్యం హిందీ భాషేతర ప్రాంతీయుల భయనందేహాలకు ఆస్కారం లేకుండా, ఇంగ్లీషు కు కూడా అధికార భాషగా హిందీతోపాటు సమాన ప్రతిపత్తిని అధికారయుతంగా కల్గించడమే. అలాంటిహామీ చట్టరీత్యా కల్పించగలమని, హిందీ భాషేతరులకు ఇష్టంలేకుండా హిందీని వారినెత్తిన రుద్దబోమని, ఇంగ్లీషును తొలగించబోమని స్వర్గీయ నెహ్రూ మాటయిచ్చారు. ఆమాటను గౌరవించడానికి, అమలుపరచడానికి ఈ సవరణ చట్టాన్ని తెచ్చారు.

సవరణ చట్టంలో చివర కొన్ని మార్పులు జరిగాయి. సామరస్య వాతావరణం నెలకొంటున్న సమయంలో, సవరణ చట్టం ఏకాభిప్రాయంగా పార్లమెంటు ఆమోదాన్ని పొందబోతుం దనుకున్న సమయంలో కొన్ని సవరణలువచ్చి, దానికి భంగం కల్గించాయి. హిందీ భాషావాదులు వీరవిహారం చేశారు. లోక్‌సభలో చిందులు త్రొక్కారు, బెదరించారు, నానా గందరగోళం చేశారు. బయట దౌర్జన్య కృత్యాలకు పూనుకున్నారు. ప్రభుత్వంమీద మితిమీరిన ఒత్తిడితెచ్చారు. వీరి ఒత్తిడికి తట్టుకోలేక ప్రభుత్వం కొంత లొంగుబాటుచూపింది. వారి ప్రీత్యర్థం కొన్ని సవరణలను ప్రతిపాదించింది; దీనితోనైనా లోక్‌సభ ఆమోదాన్ని పొందింది.

సవరణలలోముఖ్యమైనది; హిందీయేతరుల అసంతృప్తికి, అభ్యంతరానికి గురియైనది- కేంద్ర ప్రభుత్వోద్యోగాలకు హిందీ, ఇంగ్లీషు భాషలలో ఏది వచ్చివుండినా చాలుననేది. హిందీ మాతృభాషగా గలిగిన రాష్ట్రాలకు ఇది లాభదాయకము; వారు కేంద్రప్రభుత్వ వుద్యోగానికి ఏ ఇతరభాష చదువుకోవలసిన అవసరం లేకపోగా, హిందీ భాషేతరులు విధిగా ఇంగ్లీషుకాని, హిందీకాని నేర్చుకోవలసి వుంటుందని, అదివారికి నష్టదాయకమని హిందీ భాషేతరుల వాదం. అన్నిభాషల వారికీ ఈ అవకాశం కల్పించాలని, అప్పుడే అందరికీ సమానంగా న్యాయం చేకూర్చినట్లవుతుందని వీరి అభిప్రాయం. ఈ సవరణవల్ల ఇతర భాషలవారికంటే, హిందీ భాషావాదులకు ఎక్కువ అనుకూలత, లాభం కలిగినమాట వాస్తవమేకాని; హిందీ భాషావాదులకు పూర్వంకంటే అదనంగా సౌకర్యంకలిగినదీ యధార్థమేకాని; హిందీ భాషేతరులకు కొత్తగా కలగుతున్న నష్టమేమీ లేదేమోనని మా అభిప్రాయం. హిందీని దేశభాషగా చేయ్యాలని, దానికి ప్రత్యేక లాభాలు చేకూరుతున్నాయని వగచి ప్రయోజనం లేదు. ఇంతవరకు కేంద్ర ప్రభుత్వోద్యోగానికి మనకు- అంటే, హిందీ భాషేతరులకు- ఇంగ్లీషు పరిజ్ఞానం విధిగా అవసరం; ఇకముందూ అవసరమే. అందువల్ల హిందీ వాదులకు కొత్తగా సౌకర్యం లభించిందేకాని, మనకు కొత్తగా పోయిందేమీలేదు. హిందీభాషేతర ప్రాంతంలో కూడా హిందీ భాషాజ్ఞానం కలవారు ఎందరో వున్నారు. అలాంటివారికి ఇప్పుడు కొంత మేలుజరిగే అవకాశం ఏర్పడుతుంది.

అన్నిభాషలవారూ కేంద్రప్రభుత్వోద్యోగానికి అర్హులైనదిగా ప్రకటించబడితే, ఇక ఆ ప్రభుత్వమూ, ఆ పరిపాలన కుక్కలుచింపిన విస్తరిగావడమే కాదు, పరిపాలన నిల్చిపోతుంది. అది హిందీకాని, ఇంగ్లీషుకాని, మరే భాషైనాకాని- పరిపాలనకు ఒక భాష అవసరం. ఇప్పుడు మంత్రిత్వాల మధ్య, హిందీరాష్ట్రాలు కేంద్రంమధ్య, హిందీయేతర రాష్ట్రాలు కేంద్రంమధ్య, హిందీ - హిందీయేతర రాష్ట్రాలమధ్య వుత్తర ప్రత్యుత్తరాలకు ఈ సవరణబిల్లు సందర్భంలో కొన్ని ఏర్పాట్లు జరిగాయి. భాషోన్మాదానికి గురియైన హిందీవాదులకు ఈ ఏర్పాటు ఆత్మసంతృప్తికల్గిస్తే కల్గించవచ్చుగాని, ఆచరణలో అంత అనుకూలమైనది కాదని మా అభిప్రాయం. అనువాదాలు, అందువల్ల ఏర్పడే చిక్కులు, దానికి భాష్యాలు వగైరా గందరగోళాలెన్నో వుండబోతాయి. వుద్రేకాలుతగ్గి, ఆవేశాలు చల్లబడి, ప్రశాంతమైన పరిస్థితిఏర్పడినప్పుడు, ఈనాడు హిందీ వీరావేశంతో చిందులు త్రొక్కేవారుకూడా వుత్తర ప్రత్యుత్తరాల విషయంలో అంతపట్టింపు చూపబోరేమోకూడా!

భాషా వివాదం దేశానికి తీరనినష్టాన్ని కల్గించింది. వివిధప్రాంత ప్రజలమధ్య ద్వేషాన్నికూర్చింది. దౌర్జన్యకృత్యాలకు, హింసాచర్యలకు దారితీసింది. దేశంలో విషతుల్యమైన వాతావరణాన్ని సృష్టించింది. దేశాన్ని కలవరపెట్టే అత్యవసర సమస్యలు ఎన్నోవుండగా అవన్నీ అడుగున పడిపోయి, తక్షణావసరంకాని ఈ భాషాసమస్య చికాకు కల్గించింది. ఇకనైనా ఈ సమస్య దేశాన్ని, దేశప్రజలను చీల్చకుండా చూడడం అవసరం

దీనికి నాయకులు పూనుకోవాలి. అన్ని పార్టీల నాయకులూ పూనుకోవాలి. బాధ్యతతో వ్యవహరించాలి. లేకుంటే చైనాకంటే, పాకిస్తాన్‌కంటే, తిండి కఱవుకంటే, ఆర్థిక సంక్షోభంకంటే తీరని అపకారాన్ని ఈ భాషా సమస్య దేశానికి చేస్తుంది. అన్ని భాషలకు చెందినవారిలో, అన్ని పార్టీలకు చెందిన నాయకులలో సదసద్వివేకం కలగాలని, భాషకు సంబంధించి ఏదిన్నా అపోహ- అభిప్రాయభేదం వుత్పన్నమైనా, స్నేహ సామరస్య పరస్పరావగాహనాపూర్వక చర్చలు, సంప్రతింపులద్వారా పరిష్కరించుకోవాలనే సద్బుద్ధి కలగాలని మా ఆకాంక్ష. ఇక అందరూ ఇతర సమస్యల మీదకు దృష్టిని మరల్చడం, దేశశ్రేయస్కరంగా వ్యవహరించడం అవసరం. ఈ సమస్య ఇక ఒక వివాదాంశంగా తలెత్తకుండడంకూడా అవసరమే.

ఇంగ్లీషుమీద హిందీవాదులకున్న అకారణ ద్వేషం, హిందీమీద హిందీయేతరులకు లేదు. హిందీ భాషోన్మాదం, ఆ భాషావాదుల వితండ విపరీత ధోరణులు, ఆ భాషపట్ల హిందీయేతర ప్రాంతంలోవున్న గౌరవము సడలించి. జాతీయతకు, దేశభక్తికి ప్రతీకంగావుండిన హిందీ, ద్వేషానికి గురికావలసిన శోచనీయస్థితి కల్పించబడింది. భాషావిషయంలో ఈ పట్టింపులు రాకుంటే, హిందీ నేర్చుకోమనే నిర్బంధం అవసరమయ్యేదికాదు. హిందీ దేశభాషగా సుముఖ సంతోష వాతావరణంలో వర్ధిల్లేది. ఇప్పటికైనా హిందీ వాదులు వెర్రిమొర్రి ఆలోచనలు, ఎర్రి పిర్రి వ్యవహారాలు మానితే హిందీకి గౌరవం చేకూర్చిన వారవుతారు.

నెల్లూరు మున్సిపాలిటీవారి

ప్రకటన

నెల్లూరు ట్రైంకనరోడ్డు మునిసిపల్ మార్కెట్టు ముందుభాగములో నూతనముగా కట్టబడిన షాపురూములను 1-1-68 తేదినుండి 31-3-72 తేదివరకు అద్దెకు తీసుకొను హక్కును నెల్లూరు మునిసిపల్ ఆఫీసువద్ద 28-12-67 తేది గురువారం పగలు 11 గం॥ నుండి మునిసిపల్ సెక్రటరీవారిచే బహిరంగముగా వేలము వేయబడును. సదరు వేలము షరతులు - గుత్త నిబంధనలు వగైరా వివరములు మునిసిపల్ ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

—వి. యం. రామమోహనరావు,
సెక్రటరీ జవాబ్దారి.

వెంకటగిరి కో-ఆపరేటివ్ రూరలు బ్యాంకు లిమిటెడ్, 1041. వెంకటగిరి

వేలం నోటీసు

ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయుడ మేమనగా:- వెంకటగిరి కో-ఆపరేటివ్ రూరలు బ్యాంకువారికి రావలసిన రూ. 835-50 పైసలు మరియు వడ్డియితర ఖర్చులు రాబట్టు కొనుటకుగాను వెంకటగిరితాలూకా, కలవలపూడి మజరా, చిన్నపురెడ్డిపల్లె గ్రామ కాపురస్తుడు కాపిరెడ్డి వెంకటరెడ్డిగారి తాలూకు యీ క్రింద కనబరచిన షెడ్యూలు దాఖలా ఆస్తిని 25-1-68 తేదిన పగలు 11 గంటలకు చిన్నపురెడ్డిపల్లె గ్రామ చావడివద్ద నెల్లూరు సెంట్రలు బ్యాంకు సేలు ఆఫీసరువారిచే బహిరంగముగా వేలము వేయబడును. వేలములో పాడదలచినవారు వేలము షరతులకు లోబడి పాడవచ్చును.

షెడ్యూలు:-

గ్రామం	పట్టా	విస్తీర్ణం యఎ.ట్లు.	అనుభవం
కలవలపూడి మజరా చిన్న పురెడ్డిపల్లె	141/11	0-86	పూర్తి హక్కు
	150/3	0-22	
	198/4	0-21	
	199/7	0-46	
	209/3	0-23	
	229/3	0-52	
	229/8	0-19	

—కుల్లు:- య 2-69 సెంట్లు.

—యం. వి నారాయణరెడ్డి,
పరసన్-యిజాదార్టి.

నెల్లూరు డి॥ ము॥ కోర్టులో

E. P. No. 74 of 1967

Gudur O. S. No. 20 of 1953

The State of Andhra Pradesh represented by the District Collector, Nellore

—పిటీషనరు (డి. హో.)

ఓటిలి సీతారామయ్య

—రెస్పాండెంటు (జె. డి.).

ఈ క్రింది షెడ్యూలుదాఖలా రెస్పాండెంటు తాలూకు స్థిరాస్తి 29-1-68 తేదిన పైకోర్టువారియెదు బహిరంగముగా యేలం వేయబడును.

షెడ్యూలు: నెల్లూరు డిస్ట్రిక్టు గూడూరు సబ్ రిజిస్ట్రారు యిలాకా, నెల్లూరుతాలూకా పిడూరుగ్రామంలో నె 125 రు పట్టాదాఖలా సర్వే నె 446 రు య 4-46 ట్లు లేక 1-805 హెక్టార్లలో య 3-04 ట్లు లేక 1-226 హెక్టార్లకు హద్దులు:- [తూ] ఓటిలి సీతారామయ్య భూమి [ద] గడ్డం పరసయ్య భూమి [ప] లక్కు వెంకటసుబ్బయ్య భూమి [ఉ] కాలువ. యీ హద్దులలోని య 3-04 ట్లు లేక 1-226 హెక్టార్లభూమి ఎ కేహోల్డరు వాల్యుయేషన్ రూ. 1000/- అపినా వాల్యుయేషన్ రూ. 2500 లు/-

—పి. వి. రమణారెడ్డి,
గవర్నమెంటు ప్లీడరు.

ఈ వారం విశేషాలు

అరువుగుండె ఆగిపోయింది!

ఈ శీర్షిక వ్రాతమొదలుపెట్టే సమయానికి వర్గ్గా రేడియోలో విన్పించినవార్త. ఇది చదివేముందు- 3 పేజీలో 'వైద్యశాస్త్రంలో విప్లవం' అనే శీర్షికక్రింద, కారుప్రమాదంలో చనిపోయిన ఇరవై ఐదేళ్ల అమ్మాయి గుండెకాయతీసి; గుండె జబ్బుతో చావుకుసిద్ధంగావున్న వాష్కన్‌స్కీ అనే యాభైఐదేళ్ళ ముసలిరోగిష్టికి తగిలించి జయప్రదంగా ఆపరేషన్‌చేసిన బైనంగూర్చి వ్రాసిన అంశాన్ని-చదవండి.

ఆ వాష్కన్‌స్కీ ఆ కొత్తగుండెకాయను తగిల్చుకొని 18 రోజులు బ్రతికాడు. పెలివిజన్‌లోకూడా బాగామాట్లాడాడు. బాగుంది ఇంకొన్నాళ్లు బ్రతుకుతాడనుకొన్నాం. 18 వరోజున ఆ వాష్కన్‌స్కీ పాపం చనిపోయాడు. అంటే వాష్కన్‌స్కీ దేహంలో అమర్చిన ఆ అమ్మాయిగుండె ఆగిపోయిందన్నమాట. ఇదీ రేడియోవార్త. ఎన్నిరోజులు బ్రతికినా, ఇది విప్లవాత్మకమైన ఆపరేషన్, గొప్ప మెడికల్ ఫీట్!

ఈతకుపోయి అంతులేడు!

పాపం, ఆ స్ట్రేలియా ప్రధానమంత్రి హెరాల్డ్ హోల్ట్‌కి మొన్నఎందుకో సముద్రంలో ఈతకొట్టాలనే సరదాపుట్టింది. ఆ సముద్రంలో ఈతకొడ్తూపాయి వొక సుడిగుండంలోపడి హరీమన్నట్టున్నాడు. ఆయన శవంకోసం అంతా గాలించారు. ఎక్కడా జాడలేదు. ఆయనబదులు కొత్త ప్రధానిగా జాన్ మెకివెన్ అనేఆయనచేత ప్రమాణస్వీకారంకూడా జరిగిపోయింది.

ఇట్లాంటి ప్రమాదాలు ఎక్కడ సంభవిస్తాయనేకాబోలు మనమంత్రులు ఇట్లాంటి సరదాలేపెట్టుకోరు!

మాటతప్పిన మంత్రులు

దేశ ఆర్థికపరిస్థితి బాగులేదని గుర్తించి కాబోలు కేంద్ర మంత్రులంతా పొదుపును గూర్చి వూరకే వుపదేశపెట్టడమే కాకుండా, తాముకూడా తమ సొంత జీవితాల్లో పొదుపును పాటించడం మంచిదని భావించి కొన్నిపరిమితులు విధించుకున్నారు. విద్యుచ్ఛక్తి, సిటీఖర్చుల క్రింద నెలకు 200 రూపాయలు మించనీకూడదని కూడబలుక్కొని నిర్ణయించుకున్నారు.

కాని సగంమంది మంత్రులు ఈ పరిమితిని అసలు పాటించడమేలేదట. అనుకున్న దానికంటే 'డబల్' గా ఖర్చుచేసి ప్రభుత్వంమీద తోస్తున్నారట. కేంద్రంలో వుండే 54 మంది మంత్రుల్లో 26 మంది దాకా యీ అనుకున్నదానికంటే డబల్‌గా ఖర్చుపెడ్తున్నారు. హోంమంత్రి చవాన్ ఖర్చు రెట్టింపైపోయింది. పొదుపు అనుకోవడమెందుకు, ఆ వెంటనే దుబారా చేయడమెందుకు?

ఉత్తరప్రదేశ్ తత్తర

యు. పి. శాసన సభలో మంత్రిగారు వొక అధికారబిల్లు ప్రతిపాదించబోతే,

—కొరప 12 వ పేజీలో

కూనిరాగాలు



'లోకలిస్ట్'

★ పాడిందే అయినా పాడ్తూ వుండాల్సిందే!

★★ కలక్టరాఫీసు కక్కసులు, కూరుకపోయినవ్యాస్లు

మొన్న 'జనవాణి' శీర్షికలో వొక పాఠక మహాశయుడు ఫిర్యాదుచేసి వున్నాడు చూడండి- 'లోకలిస్టు' మరీ రాసిందేరాసి పాడిందే పాటగా పాఠకులను నిరుత్సాహపర్చడం బాగలేదంటున్నాడు. ఇంతకుముందొకదఫా 'గార్డియన్' పత్రిక వ్రాతగాడు వెలిబుచ్చిన అభిప్రాయాల్నుగూర్చి వ్రాసినా, మళ్లీ మొన్న అదే విషయమై వ్రాయడం బాగులేదని అంటున్నాడు నెల్లూరు 'నాయిన్‌న్యూసెన్సు'పై మళ్లీ మూడోసారి రాయొద్దనికూడా కోరాడు. బాగనేవుంది. ఏదైనా వొక విషయంపై 'లోకలిస్టు' వ్రాస్తే అది మామూలు పాఠకుల హృదయాల్ని హత్తుకొన్నట్లుగా తదధికారుల హృదయాలను తాకుతున్నట్లుగాలేదు అది జరిగేంతవరకు 'లోకలిస్టు' తన 'పైరేడ్'ను మానుకోడు- పాఠకులకు కొంత విసుగు కలిగినానరే.

ఉదాహరణకు సరిగా నవత్సరం క్రింద వి. ఆర్. కాలేజి క్యాలెండరు విషయంగా వ్రాస్తూ కొన్ని ఘోరమైన తప్పులు ఎత్తిచూపాడు. కాలేజివారుకదా, ఎత్తిచూపిన తప్పుల్ని సరిదిద్దుకొనే వివేకులని భావిస్తే అది తప్పే. అప్పుడు యీ లేఖకుడు ఎత్తిచూపిన తప్పుల్ని ఏవో కొన్నిట్ని సవరించుకొన్నారుగాని; మళ్లీ యీ సంవత్సరం మొన్న కొత్తక్యాలెండరు విద్యార్థులకు పంపకం చేస్తుంటే వొకటి నాదృష్టిలో పడ్డది. మళ్లీ అనేకప్పులు కొన్ని దోర్లడం జరిగింది. ఉదాహరణకు కాలేజి లైబ్రరీకి వస్తున్న వివిధ పత్రికల జాబితాలో 'స్వతంత్ర' అనే పత్రికను యింకా తమ లైబ్రరీ తెప్పిస్తున్నట్టుగా వ్రాసారు. ఆ స్వతంత్రపత్రికా, దాని సంపాదకుడు ఖాసా సుబ్బారావుగారు చచ్చి స్వర్గానికి పోయి కొన్ని సంవత్సరాలు కావస్తున్నా, రాని పత్రిక తమకు వస్తున్నట్టు ముద్రించుకొని తమ కాలేజి క్యాలెండరు పేజీలు నింపుకోవడం న్యాయమేనా? సవనవోన్నతంగా వుండాల్సిన కాలేజీలుకూడా యింత మొద్దుబారిపోతే ఎట్లా? మళ్ళీ అదే తప్పు చేస్తే ఎప్పుడో ఆతప్పు ఎత్తిచూపివున్నాము కదా మళ్లీ ఎందుకని, లోకలిస్టు గమ్మున్న గుండిపోవడమేనా? తన 'పైరేడ్' మానుకోవల్సిందేనా? ఏదోవ్రాతం చెల్లించినట్టు వ్రాసేసి, తనగలంతిని చెయ్యి కడుక్కొనే

—కొరప 12 వ పేజీలో

వైద్యశాస్త్రంలో విప్లవం

ఒకరి దేహంలో ఇంకొకరి గుండె!

చావబోయే యువతి గుండె పెరికి, గుండెజబ్బుతో చచ్చిపోయేవాడి గుండెస్థానంలో అమర్చి బ్రతికించిన అద్భుత సాహసగాథ

చచ్చిపోతున్నవాడి గుండెను పెరికి, గుండెజబ్బుతో మరణించడానికి సిద్ధంగా వుండే మరొకడి గుండెను కూడా లాగేసి, ఆ స్థానంలో మొదటివాని గుండెను తగిలించి బ్రతికించడం అనేది సాధ్యమా?

ఒక నారుమడిలో వుండే మొక్కను పెరికి ఇంకోచేలో నాటినట్టుగానే వొకరి గుండెను ఇంకొకరికి తగిలించడం అనేది సాధ్యమేనా?

సాధ్యమేనని రుజువుచేశాడు డాక్టరు బెర్నార్డ్ అనే దక్షిణాఫ్రికా డాక్టరు, పక్షం రోజుల క్రితం. మెడికల్ సైన్సులో ఇదొక కొత్తమలుపు. దీన్ని 'Heart transplantation'- అని అన్నారు డాక్టర్లంతా.

ఈ సంఘటన ప్రపంచాన్ని వుర్రూతలూగించింది. ఈ పరమాద్భుతమైన విషయాన్ని ముందుగా ఏ అమెరికన్ డాక్టరో, లేక మరే రష్యా డాక్టరో సాధించేదానికి ముందుగానే తమ దేశంలోని డాక్టరు సాధించినందుకు దక్షిణాఫ్రికా పరవశమై పోతున్నది.

ఇదెట్లా జరిగింది? దక్షిణాఫ్రికాలోని 'కేప్‌టౌన్' లో వుండే డాక్టర్ క్రిస్టియన్ నీత్లింగ్ బెర్నార్డ్ అనే నలభైనాలుగేండ్ల డాక్టరుదగ్గరికి మూడునెల్ల క్రితం వాష్కన్‌స్కీ అనే యాభైఐదేండ్ల ముసలి రోగిష్టి వచ్చాడు. రెండుసార్లుగుండెజబ్బువచ్చింది ఏడేళ్ల క్రితం వొకసారి; రెండేళ్ల క్రితం యింకోసారి. ఈ రోగిష్టి గుండెకాయ కండరాలకు సరిగా రక్తం వచ్చేదికాదట- మూసుకుపోయిన రక్తనాళాలనుండి. ఇదీ యితని గుండెజబ్బు. దీనికితోడు అతనికి డయబెటిస్- అంటే మధుమేహం కూడా వుంది. ఇన్సులిన్ తీసుకుంటూ వస్తున్నాడు. అతని కాలేయం (లివర్) కూడా లావెక్కి పోర్తున్నది. ఈ దశలో చేరాడు డాక్టరు బెర్నార్డ్ దగ్గరకు. డాక్టరుబెర్నార్డ్ క్రింద పనిచేసే డాక్టర్ల బృందమంతాకూడా 'అయ్యా వాష్కన్‌స్కీగారూ! ఏమీ లాభం లేదు; మీరు బ్రతకగలిగేది మహా అంటే మూడునెల్లు' అంటూవచ్చారు. ఇంతలో ఆయన శరీరమంతా నీరెక్కి వుబ్బుతూ వచ్చింది. నెలలుకాదు, వారాలలోనే దగ్గరపడ్డది మీ మృత్యువు - అని అనసాగారు. వారు అనడమేకాదు తనకి అర్థ

—తరువ 8 వ పేజీలో

యథా రాజా తథా ప్రజా అన్నారు. ఎప్పుడు? ఎన్నడో! నేటి పరిస్థితి? రాజే పరారైనాడు.

ఇది యదార్థంగా గ్రీసులో జరిగింది. గ్రీస్ పూర్వ వైభవం వర్ణనాతీతం. మనం సంస్కృతకావ్యాల, గ్రంథాలు చదివి జ్ఞానతృష్ణను తీర్చుకున్నట్టుగా యూరప్ వాసులు గ్రీక్ రచయితల పదనాన్ని, పద్యాన్ని, నాటకాన్ని చదివి ఆనందిస్తారు.

ఒట్టోమన్ గ్రీస్ పరాధీన మైనపుడు దాని స్వాతంత్ర్యపోరాటాన్నిగూర్చి గానంజేసిన ఆంగ్ల కవిచంద్రుడు బైరన్ అమరుడైనాడు.

ఈ గ్రీసులో కలియవలెననే సైప్రస్ లోని గ్రీకులు తాపత్రయపడినారు.

సైప్రస్‌లో గ్రీస్, టర్కీలు తమతమ జనానికి అండగానిల్చి, పెద్ద యుద్ధకాండకు కారణభూతమైనవి.

ఆ గ్రీసులోనే అంతరంగికంగా కల్లోలం పుట్టింది. ఒకప్పుడు కమ్యూనిజం అసీమను కబళించబోగా, ట్రూమన్ దొర కాచి రక్షించినాడు. ఇప్పుడూ అమెరికా స్వాములు, బ్రిటిష్ ప్రభువులు శ్రద్ధతో గ్రీస్ పరిస్థితిని పరికిస్తున్నారు.

నౌకల నిర్మాణంలో గ్రీకులు ఘటికులు. వీరి ఆర్థిక సౌభాగ్యానికి గట్టి పునాది పడితే, కల్లోలాలు రావు.

ఇటీవల మిలిటరీవారు దేశాన్ని వశపరచుకున్నారు. వారిని అనుసరించి నడుచుకునే ఓపికలేక తానే కొందరు సేనాపతులతో కలిసి రాజ్యాన్ని వశపరచుకుని పాలించవలెనని రాజుకు బుద్ధి పుట్టింది.

ఆ సంకల్పాన్ని అమలుపరచబోయే సరికి అధికారంలోవున్న మిలిటరీలోవారు అడ్డువచ్చారు. దామిట్! కథ అడ్డం తిరిగింది. రాజూ, రాణీ రంగంనుంచి నిష్క్రమించారు.

ఒక రాజప్రతినిధి నియామకమైనాడు. వస్తే, మళ్ళీ పాతరాజే రావచ్చును. లేదా

లోకవృత్తం

లోకసంచారి

- గ్రీస్‌లో కథ అడ్డంతిరిగింది- యథాప్రజా తథారాజా అంటున్నారు!
- యెమెన్‌పై లోకోద్ధారకుల చూపు
- రష్యాతో భేదం చైనాపై పుకు మొగ్గి- చైనాతో భేదం నాగ్జాల్‌బరీపోలేక!
- ససేమిరా అనే దక్షిణాఫ్రికారాజ్యాలను ఎవరేమి జేయఁగల్గుతున్నారు?

ఆరాజు కుమార్తెను మైనర్ - రాణీగాచేసి, ఆమెకొక గార్డియన్ను (రీజెంట్) ఏర్పాటు చేయవచ్చును.

అనగా రాజు అనే పదవిమీద ప్రజలకు ఏవగింపు కలగలేదు. యథా ప్రజా తథా రాజా లేక యథా ప్రజానాయకా తథా రాజా అనే పద్ధతిలో వర్తించుకునే రాజు కావలెను.

. . .

ఒక్క గ్రీసులోనేకాదు, ఎక్కడ ఏ కల్లోలం జరిగినా లోకోద్ధారకుల చూపు దానిమీద వుండనే వుంటుంది.

నిన్నగాక మొన్న ఏడెన్ స్వతంత్ర

—తరువ 8 వ పేజీలో

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

నెం. డి. 1. 5438/67.

జిల్లా వ్యవసాయ ఆఫీసరువారి కార్యాలయము - కావలి, 15-12-67.

వేలము ప్రకటన

ఇందుమూలముగా యెల్లరకు తెలియజేయడ మేమనగా:- ఈ దిగువ నుదహరించిన గవర్నుమెంటు భూములు 30-6-68 తేదివరకు కౌలునకు యిచ్చు నిమిత్తము నెల్లూరుజిల్లా, వుదయగిరి తాలూకా, వుదయగిరి గ్రామం లోని వ్యవసాయ విస్తరణాధికారి ఆఫీసులో 6-1-68 తేదిన మధ్యాహ్నం 2-30 గంటలకు బహిరంగ వేలము వేయబడును. పాటలో పాల్గొనదలచిన వారు సదరు తేదిన రూ. 100/- లు (అక్షరముల నూరురూపాయలు) దరావతుసొమ్మును చెల్లించవలెను. అమలులోవున్న నియమావళిక్రింద షరతులను పూర్తిచేయబడిన పిమ్మట అందరికన్నా ఎక్కువ పాటపాడినవారికి సదరు భూములను కౌలుకు యివ్వబడును. హెచ్చు పాటదారు పాట మొత్తమునకుగాను ధరావతుతో సహా ¼-వ వంతు ధనమును చెల్లించి రశీదు పొందవలెను. సదరు ¼-వ వంతుపోను మిగతా పాటమొత్తం పాట తెగిన 15 రోజుల లోపల చెల్లించి రశీదు పొందవలెను. ఈ ప్రకారము కట్టిన తర్వాతనే సదరు పాటదారుపేరిట ఖాయపరచబడును. భూమిని షరతుల ప్రకారము కౌలుకు యివ్వబడును. పైన చెప్పిన ప్రకారము నిల్వ ¾ వంతు మొత్తము 15 రోజుల లోపల కట్టకపోయిన యెడల పాటదారు కట్టిన ¼ వంతు వాపసు యివ్వబడదు. తిరిగి వేలం వేయుటకు డిపార్టుమెంటుకు అధికారము కలిగివుండును. అన్నిటికంటె పెద్దపాటనుకూడ కారణములు తెలుపకుండానే నిరాకరించడానికి ఈ క్రింద సంతకము చేసినవారికి హక్కు వుండగలదు. పాటలో పాల్గొనువారు గవర్నమెంటు నిబంధనలకు కట్టుబడియుండవలెను.

భూముల వివరములు:-

వరుస నెం.	తాలూకా	గ్రామం పేరు	సర్వే నెం.	విస్తీర్ణం య.సెం. మాగాణి	విస్తీర్ణం య.సెం. మెట్ట	రిమార్కులు
(1)	వుదయగిరి	నందిపాడు	138/A	—	1—88	యింతకు ముందు ప్రభుత్వ సీడు ఫారము లుగావున్న భూములు.
			134	—	3—50	
			133	9—02	—	
			132	—	2—65	
		మొత్తం:-		లు 9—02	7—88	
(2)	వుదయగిరి	తిమ్మారెడ్డిపల్లి	331/2	2—58	—	
			331/1	5—56	—	
			329/1	2—01	—	
			329/2	5—03	—	
			324	—	6 51	
		మొత్తం:-		య 15—18	6 51	

యితర వివరములకు - జిల్లా వ్యవసాయ ఆఫీసరు కావలిగాని లేక వ్యవసాయ విస్తరణాధికారి వుదయగిరిని సంప్రదించండి.

-బి. నరసారెడ్డి,
జిల్లా వ్యవసాయ ఆఫీసరు - కావలి.

దేశంలో అన్నీ కంపాలే!

పెద్దల కండ్లు తెరుపుడుపడడంలేదు!

ఈ మధ్య మనకన్నీ కంపములే! ఎటువంటి కంపములనుకున్నారు? కొంత దీసే కంపములు. ఒకటి రాజకీయకంపం, రెండవది భాషా కంపం. ఈ రెండు కంపాలు ఇంకా సాగుతూవుండగానే ఒక పెద్ద భూకంపం వచ్చింది.

ఈ భూకంపం రావడం ఎట్లా వచ్చిందంటే, అనలేపాంతమైనా సురక్షితమా అనిపించింది.

ఇక ఒక్కొక కంపాన్ని గూర్చి ఆలోచింతాం. పశ్చిమ బంగాళంలో వచ్చిన రాజకీయ కంపంవలన లెఫ్టుకమ్యూనిస్టులనే వారితోకలిస్తే, నాగ్జాల్బారీ కమ్యూనిస్టుల వలన నానాతిట్లు, కొట్లు అందరం తిన వలసి వస్తుందని కాంగ్రెసేతరులకు తెలిసి వచ్చింది. కాగా, కాంగ్రెస్ వైపునుంచి క్రమబద్ధమైన సంస్థ వెల్లడికాలేదుగనక, ఇంకా కొంతకాలంవరకు మనకు దిక్కుతప్పదు.

దాహమైనప్పుడు బావి తవ్వుకునే స్థితిలోనే కాంగ్రెస్ వున్నదిగాని దూరదృష్టితో తన అంగ నిర్మాణాన్నీ, భారత రాజకీయ భవిష్యత్తునూ దిద్దడంలేదు. కోయిలిషన్ ప్రభుత్వాలకు సిద్ధమా అని అడిగితే కాంగ్రెస్ నాయకులు కాదంటారు. కాని ఒరిస్సాలో, కేరళలో కొన్ని పరిస్థితులలో తత్తుల్యమైన వ్యవహారానికి సిద్ధపడినారు. దేశం కూడా ఆ సంగతి మరచిపోయింది. ఇక ఇప్పుడు పశ్చిమబంగాళంలో ఒక్క అతుల్యఘోష్ వాక్యమే కోయిలిషన్ పద్ధతి కనుకూలంగా వున్నది. దేశం మొత్తం మీద కాంగ్రెస్ పెద్దలైనవారెవరూ ఆ పద్ధతిని హర్షించలేదు.

ఎట్లయినా పశ్చిమ బంగాళం తిరిగి శుద్ధంగా, మొత్తంగా కాంగ్రెస్ హస్తగతమై పోతుందని ఈ పెద్దల స్వప్నం

వారం వారం

లేక భిక్షువు

కాబోలు! కేరళ దృష్టాంతం ఎదుటవున్నా, వీరికి దృష్టిమాంద్యం కలిగింది!

ఈ దేశానికి సూక్ష్మప్రజాస్వామిక పథకం కావలెను. జీవంలేని ప్రస్తుత విధానం స్థానే, పొంగి- పరుగులువేసే చైతన్యాన్ని సృష్టించగల ప్రజాస్వామికశక్తి ప్రత్యక్షం కావలెను. జాతీయ భావాలు కలిగి శక్తిని ఆరాధించే ప్రజాస్వామిక పక్షాలేకమైతే గాని ఆ శక్తి పుట్టదు. వంపిణీలో, భద్ర స్థావర నిర్ణయంలో సోషలిజం ప్రాధాన్యాన్ని గుర్తించి, ఉత్సాహంతో ఉత్పత్తిని పెంచే విధానం మన కవసరం.

ఈ సందర్భంలో, ఇజములను మించి పోవలెననే ఇందిరాగాంధి ఉద్బోధ ఎంతో సముచితమైనది. కాని ఆమెకూడా నిజంగా ఇజములను దాటిపోలేకున్నది. తన తండ్రి గీచిన గీటులో ఒక ఇజం దాగివున్నదనీ- కొద్ది మార్పులతో దానిని సాగించుక పోవడమే తన పెత్తనానికి శ్రీరామరక్షయనీ ఆమె భావిస్తున్నది. ఈ పొరపాటును ఆమె ఎంతశీఘ్రం సవరించుకుంటే అంత మంచిది.

జపాన్, జర్మనీ, రష్యా, అమెరికా, బ్రిటన్, స్కాండినేవియా- ఈ వరుసన సౌభాగ్యం పొందిన సీమలు ఒక్క ఇజమును అనుసరించే పైకివచ్చినవా? ఎవరి దారిన వారు వర్ధిల్లినారు. ఆఖరుకు ఇజంలోని యుగోస్లావియా, పోలాండ్, రుమేనియాలు ఏం చేస్తున్నవి?

ఐనా మనలను నడిపించే పెద్దలకండ్లు తెరుపుడు పడడంలేదు. ఇక మనకు వెలుగునిచ్చే వారెవరు?

. . .

ఇక రెండవ కంపం సంగతి. రాజాజీ వంటి చతురుడు సైతం అదిరిపడినాడు. దక్షిణాదిన విద్యార్థికులందర్నీ విప్లవానికి పిలిచిన ఈ మన రాజకీయభీష్ముడు ఉత్తరాది విద్యార్థుల విప్లవ ప్రతిఘాతమునకు విస్మయుడై తెల్లపిల్లవాలల భాషా శాసనం వద్దనే వద్దన్నాడు. తన విప్లవ శంఖారావం వినిపించకముందు, ఈ శాసనం గుడ్డిలో మెల్లగా వుండేది. ఇప్పుడది మెల్లలో గుడ్డిగా మారింది. న్యాయం కృతావధాం!

—తరువ 8 వ పేజీలో

వైభవ లోకం

విశాఖ ఎరువుల కర్మాగారం

48 కోట్ల ఫ్యాక్టరీ– 3 కోట్ల టన్నుల ఎరువులు– అనేక అనుబంధ పరిశ్రమలు


విశాఖపట్నంలోనే భాయం అవుతుం దనుకున్న 300 కోట్ల రూపాయలుపోసి ఇదో వుక్కు ఫ్యాక్టరీ గోయింగాకొట్టినా, 48 కోట్లు ఖరీదుచేసే కోరమండల్ ప్రయివేట్ ఎరువుల ఫ్యాక్టరీకి మొన్న 10 వేది మొ రార్టీ దేశాయ్‌గారు విశాఖ పట్నంలో ప్రారంభోత్సవం చేశారు అదే పదివేలను కొందాం మనం. ఇన్ని సంవత్స రాలుగా పరిశ్రమలకు వాదిపోయి అత లోకుగా ఎదురు చూస్తుంటిన మన ఆంధ్ర ప్రదేశ్ యింతకంటే పించేయు కలుగు తుంది పావంగా విశాఖపట్నం అదృష్టం కొద్దీ, మరో 40 కోట్లు దాకా ఖర్చయ్యే 'భారత్ హెవీ ప్లేట్స్ అండ్ వెస్సల్స్ ఫ్యాక్టరీ' వొకటి పబ్లిక్ రంగంలో త్వరలోనే అవతరించబోతున్నది. విశాఖపట్నం హిందూస్థాన్ షిప్‌యార్డుకు అనుబంధంగా 'డ్రయిడాక్'కు కూడా మొరార్జీగారు శంకుస్థాపన చేశాడు కాబట్టి అదీ త్వరలో గాక పోయినా కాస్త ఆలస్యంగానైనా రాబో తుందనే అనుకుంటాం. పోతే ఇక 30 కోట్లు చేసే ఔండ్‌షుద్ధి కర్మాగారం వొకటి విశాఖ పట్నానికే రావల్సివుంది. మరి వస్తుందో రాదో తెలియదు. ఏమైతేనేం యిట్టా పారిశ్రామికంగా విశాఖపట్నం క్రమంగా ఇండియాకే వొక 'మాంచెస్టర్' కాబో తున్నది.

నిజానికి, యిక యీ గొడవమానేసి విశాఖ పట్నం ఎరువుల ఫ్యాక్టరీ విషయానికొస్తాం. ఆంధ్రప్రదేశంలో యివ్వటికి యిదే మొట్ట మొదటి అధునిక ఎరువుల ఫ్యాక్టరీ. ప్రయివేటురంగంలో పీర్పడిన బృహత్తర ఫ్యాక్టరీ. ఈ ఎరువుల ఫ్యాక్టరీ అమెరికావారి సహాయంతో, అమెరికా పారిశ్రామికుల అధ్వర్యంలో, భారతీయ పెట్టుబడిదారులను కూడా కల్పుకుని పీర్పడింది.

రెండు పెద్ద అమెరికన్ కంపెనీలు– ఇంటర్నేషనల్ మినరల్స్ అండ్ కెమికల్ కార్పొరేషన్, చెవ్రాన్ కెమికల్ కంపెనీ; మరో భారతీయ పారిశ్రామిక సంస్థ– మద్రాసు ఇ. ఐ. డి. ప్యారీ కంపెనీతో కల్సి కోరమాండల్ అనే వుమ్మడి వ్యాపార నంస్థగా రూపొందింది. ఇందులో చెవ్రాకో దగిన వాటాదారుగా శ్రీ పి. వి. జి. రాజు గారుకూడా వున్నారు.

విశాఖపట్నం కాలైక్స్‌మానె భుద్ధి కర్మా గారానికి దగ్గర్లో 500 ఎకరాలస్థలంలో ఈ కోరమండల్ ఎరువులఫ్యాక్టరీ, గిడ్డంగులు, ఫ్యాక్టరీ కార్యాలయం వగైరాలన్నివున్నవి. సంవత్సరానికి 2 లక్షలా 60 వేల టన్నుల అమ్మోనియం ఫాస్ఫేటు (28-28-0 మిశ్రమ ఎరువులు); 16 వేలా 500 టన్నుల యూరియాను యీ విశాఖఫ్యాక్టరీ

—కొరవ 10 వ పేజీలో



విశాఖ పట్టణంలో కోరమండల్‌వారి ఎరువుల ఫ్యాక్టరీ దృశ్యం

శివా రెడ్డి పద్యాలు

అపూర్వ సన్మానం

పీటినోము నోచె 'రామనాథము' తొల్లి
దుర్పిపీటవేసి కూర్చొబెట్టి
వట్టుకొల్వగప్పి వంపాడు కోడూరు
శ్రీనివాసరెడ్డి సినిమహాల్లో!

పాలకులగ తాము వందాయతీరాజు
లొచ్చినాక ఎంతో పెచ్చుపెరిగి
అయ్యవార్లు దొర్లు అడ్డాములిలాడు
పెరిగినారు, లేదు పేదరికము

స్కూలు మాష్టరంపె చుల్కనైపొయ్యాడు
ఎకసెకమ్ము వ్రజలశేవగింవు.
హైకమేండుమాత్రం అవ్వార్డులిస్తుంది
అడవదడవ పిలిచి అంతెడాలు!

చెయ్యదలచుకుంపె చేర్మేను, సీనయ్య
మాటపెపితె తాను మననువిప్పి
కానిదేదిలేదు, వానెయ్యపాగారు
గుండునున్న తిరిగి దండగేర!

విడవలూరు సన్మానం

వట్టుకొల్వగప్పి పారితోషికమిచ్చి
స్వామిదాసుగార్ని నత్కరించె
అవట విడవలూరు హైస్కూలు టీచర్లు
కవిని నేనుగూడ కదిలిపొయిన

ఎమ్మె రామస్వామి హెచ్మమ్మ భోగట్లు,
రవ్వనియరు వొక్క కాలగంట
సేవు స్వామిదాను చిత్తశుద్ధిగూర్చి
వొక్కిచెప్పినాడు వొక్కమాయ్న!

అందఱందతోర హైస్కూలు టీచర్లు
కాపీనిచ్చియిచ్చి కాకాబట్టి
మమ్ము ప్రేకినెట్టి మాట్లాడమంబారు
వేదికెక్కి, యెట్లకాదనేది?

అందచందములతొ నుందరేశంగారి
పర్యవేక్షణమున పాఠశాల
హొటుకవికి నాకు ముద్దటగొల్పింది
కనులవండుగైంది కమ్మగుంది!

అనువర్తి గొప్ప హైస్కూలు, కాలేజి
ర్టబ్బు, యింగిలీసు కానువెంటు
విడవలూరు విశ్వవిద్యాలయంగుంది!
వల్లెటూరు స్వర్గవట్టమైంది!

ఏతప్పజేసినాడనొ
యీతప్పముదెద్దిపెట్టిరొజ్జలు, యేతా
రోతది దిన్నదిమొదలెమ
యాతనబడ్డాను భయము అమాపెశ్రే!

పెళ్లిళ్లు పబ్లిసిటీ ప్రాసిక్యూటర్

కన్నెపూగులాని, చిన్న తావిలిశేఖ
వధువు రమణి, నంజివయ్య పెళ్ళి
కొడుకు అందగాడు కొద్దిగొప్పలేవు
యిద్దజొకపె తగిన వుద్ది జోడు!

కడువుమంట నాకు కస్తూరిదేవి వి
ద్యాలయంలొ పెళ్లి అంపెడాలు,
ఎందుకంపె కవికి కందమూలాదులు
యింగిలీపుకార్డు యిష్టపడవు!

అల్లాడి అన్నపూర్ణమ్మ

హైద్రబాద్లొ పెళ్లి, అన్నపూర్ణమగారు!
కానిపోటిబేరం కవరువేస్తు,
అంతదూరమొచ్చె ఆ యేజిదాటింది
బయట రావలంపె బాధతల్లి!

గునుపాటి జనార్దనరెడ్డి

రాతివూట పెళ్లి రాలేదు అనుకోకు
వయసుకొచ్చ అన్ని వదులుకున్న
వల్లెవేసివేసి పెళ్ళిర్డముబ్బట్లు
దనిలిపొయిన వంట్లొ వనురుతగ్గె!

సిద్ధవరపు పిచ్చిరెడ్డి

పిచ్చిరెడ్డిగార! పిలుపు బంపిందారు
తాము ముందుగానె, తాతనైన
వింనుకొచ్చి చేసెదేంది నాబొబోడు?
రామబోను డబ్బు రయముగాక!

అమ్మ (హిందీ పిక్చర్)

'అనుసు' బాదివచ్చి ఆరోజు నైటంత
కలవరించ, వొంపె గలభరచ్చ
తమ్ము! ఏమిచెవుదు తలకాయవాచింది
భార్యగారిచేత బండతిట్లు!

అమ్మ! ఎంతకొంకు? ఆకాన్వెడాయిరు
వంగునూలి, తినిపారనూకు
అడియన్నబాది అనందవడతారు,
యిదొక నంఘసేవ యీదినాల్లొ!

ముద్దబెట్టవచ్చు, ముద్దుబిత్తవచ్చు,
కౌగలించవచ్చు, కలసిమెలసి
తిరుగవచ్చు డబ్బుకొంకు చేయగరాని
కార్యమేమిలేదు కలియుగంలొ!

——

ఎల్లప్పుడు మా నాగలి మార్కు క్రిమి సంహారక మందులువాడి మీ అమూల్యమైన పంటలను కాపాడండి.



ది ప్లాంట్ ప్రొటెక్షన్ ప్రొడక్ట్స్
ప్రైవేట్ లిమిటెడ్,
నెల్లూరు-2.



⊕ మల్లాం సుబ్రహ్మణ్యస్వామి–
మంత్రి రామలింగరాజు సందర్శనం
⊕ అయ్యవార్లను నియమించనందుకు
అంబవరం విద్యార్థుల సమ్మె
⊕ ముత్తుకూరు సబ్ రిజిస్ట్రారే మేలు!
⊕ చిట్టమూరు విద్యార్థి గోడు
⊕ ఇనమడుగు రూరల్ బ్యాంకి ఎన్నిక

మల్లాంలో మంత్రి

దేవాలయాలమంత్రి శ్రీ రామలింగరాజు గారి మల్లాంసందర్శనవార్త గతవారంతప్పిపోయింది. గూడూరు శాసనసభ్యుడు శ్రీ వేమూరెడ్డి రామచంద్రారెడ్డిగారితో కలిసి మంత్రిగారు, గూడూరు సమితి అధ్యక్షుని స్వగ్రామమైన మల్లాంలో వెలసివున్న శ్రీ సుబ్రహ్మణ్యస్వామిని సేవించి వచ్చారు. మంత్రిగారికి శ్రీ ఈపూరు కుమారస్వామి రెడ్డి పూర్ణకుంభంతో స్వాగతమిచ్చి ఆలయమంతా తిప్పి చూపించారు. శిల్పకళాఖండంగావుండే లతామండప పునరుద్ధరణ కార్యక్రమం ఆలస్యమైపోతున్నదని, అవసరం జరిపించవలసిందిగా కోరుతూ గ్రామస్థులు మంత్రిగారికి నివేదిక సమర్పించారు. తక్షణం ఇంజనీరునుపంపి, జరుగవలసిన రిపేర్ల వ్యవహారాన్ని పరిశీలించ చేయగలనని హామీ యిచ్చారు. దీని పునరుద్ధరణకు లక్షరూపాయలవుతుంది.

మల్లాం సుబ్రహ్మణ్యస్వామి ఆలయం పురాతనమైనది; చరిత్రాత్మకమైనది. ఇలాంటివాటి పునరుద్ధరణ విషయంలో దేవాలయాలశాఖ శ్రద్ధ వహించడం అవసరం.

దేవాలయాల మంత్రి శాసనసభ్యుని గ్రామానికికూడాపోయి, ఆయన విందును కూడా సేవించారట. జి. ప. ఛైర్మన్ అతిథ్యానికి విరుద్ధమైనా, మంత్రిగారు ముఖ్యమంత్రిగారి సలహాను పాటించారని వదంతి. — ఓ. వి.

క్లాస్‌మేటు–గ్లాస్‌మేటు!

ముఖ్యమైన ఒక మంత్రిగారు నెల్లూరు పర్యటనసందర్భంగా కావలి జవహర్ భారతి విదిదిలో విందుఅనంతరం అంతా కూర్చుని వుండగా, వలానాకాలేజి ప్రిన్సిపాల్ గారు యివ్వడు వలానావారా అని చిన్న బోతూ–అతను నా క్లాస్‌మేటు అని అన్నారు. ప్రక్కనున్న వాకటిల్లా ఎం. ఎల్. ఏ. అందుకుని, వరిచరులతో వాక జోకు విసిరాడు క్లాస్‌మేటా; లేక గ్లాస్‌మేటా !–అని. మంచి జోక్! ఇంతకూ ఆ మంత్రి గారికి ఇది నచ్చిందో లేదోమరి!

అంబవరం సమ్మె

హైస్కూలుకు హెడ్మాస్టరు లేరట; తెలుగుపండితుడు నియమింపబడలేదట. మూడునెలలపరీక్షలు జరగలేదట. జి.ప.కు మొరపెట్టుకున్నా, జిల్లా విద్యాశాఖాధికారికి వ్రాసుకున్నా అరణ్యరోదనమైందట. అయ్యా! మేము సమ్మెచేస్తాం అని తంతు లిచ్చినా అంతులేదట. విద్యార్థులు విసిగిపోయి 12 తేది నుండి సమ్మెకుదిగారు. ఆరునెలల పరీక్షలు లేదు గీరునెలల పరీక్షలులేదు పొమ్మన్నారు. తాము సమ్మె చేయడమేకాదు, చుట్టువట్లవున్న ఎలిమెంటరీస్కూళ్లు–అన్ని టులు–పోస్టాఫీసులు అన్నిటినీ మూయించిపారేశారట.

ఇప్పటికైనా జి. ప. గాని, విద్యాశాఖ గాని కదిలిందో లేదోమరి!

కోట సబ్ రిజిస్ట్రారు

కోటనుండి ఒక రామరెడ్డిగారు ఇలా వ్రాస్తారు–

"8 తేది జమీన్‌రైతులో ముత్తుకూరు సబ్ రిజిస్ట్రారు వెయ్యికి ఐదు రూపాయలు వ్యంతపీజు వసూలు చేస్తున్నారని వ్రాశారు. ఆయన ఎంతో మేలు. మాకు ఇక్కడ గవర్నమెంటు పీజు ఎంతో, అంత కట్నం చెల్లించందే పత్రాలు రిజిస్టరు కావడం లేదు. ఎవరైనా కట్నం తగ్గించమని బేరం పెడితే, పత్రంలోని తప్పొప్పులు అప్పుడు బయటకువస్తాయి. అందువల్ల చచ్చినట్లు చెల్లించవలసి వస్తున్నది. ముత్తు

—తరువాయి 11 వ పేజీలో



శ్రీ ఆర్. వి. వి. కృష్ణారెడ్డిగారి దబ్బుతో నెల్లూరు పెద్దాసుపత్రిలో గోడలదాకా లేచి నిల్చిపోయిన కట్టడాన్ని తీసుకుని, నెల్లూరు రోటరీక్లబ్బు పక్షంగా శ్రీ పొన్నలూరు రమణారెడ్డి ఔదార్యంతో వారితల్లి శ్రీమతి కోటమ్మగారిపేర వెలయింపజేసిన "పాల్ హారిస్ పాలిక్లీ" వార్డు. ఈ 25 వేల రూపాయలవార్డు పిల్లలకు ప్రత్యేకించబడుతుందట. గతమాసంలో రోటరీ గవర్నరు శ్రీ కంకర్ల ప్రారంభోత్సవం చేశారు. రోటరీక్లబ్బు అధ్యక్షులు సి. రామకృష్ణ; పెద్దాసుపత్రి డాక్టరు శ్రీమతి సావిత్రమ్మకూడా చిత్రంలో కలరు.

కోవూరు సమితిలో ప్లానింగ్ మంత్రి

రాబోయే రెండేళ్లు గడువి– రోడ్లు గీడ్ల పనులు జరగవు– 1969 వరకు ఓపిక పట్టండి!

–శ్రీ నారాయణరెడ్డి ఓదార్పుమాట



పదిరోజులక్రితం రాష్ట్ర ప్లానింగు మంత్రి శ్రీ కె. వి. నారాయణ రెడ్డిగారికి కోవూరు సమితిలో పర్యటన కాలక్షేపం దొరికింది. ఆరోజిల్లా సమితి రాజా కోడూరు శ్రీనివాసులరెడ్డికి చేతినిండా పని దొరికింది. అమంగుమంత్రి పర్యటన వుండింది కాబట్టి శాసనసభ్యులు వేమూరెడ్డి వెంకురెడ్డిగారు కూడా ఆహూపేణా తన నియోజకవర్గంలో తిరగవలసివచ్చింది. బెజవాడ పాపిరెడ్డిగారుకూడా వెంటవుండినారు.

ఈరోజుల్లో సమితుల్లో ఏమిపనులు జరుగుతున్నాయి వాక్క కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు తప్ప? పోతిరెడ్డిపాళెంలో కుటుంబనియంత్రణ ఉపకేంద్ర భవనానికి మంత్రిగారు ప్రారంభోత్సవం చేసి, సమితిపర్యటనకు బోణీచేశారు.

తర్వాత పంచాయతీ సమితి సమావేశంలో మంత్రిగారు పాల్గొన్నారు. డబ్బులేని కొరతవల్ల, జి. వో. ల అడ్డంకుల వల్ల తమ సమితిలో దాదాపు 10 గ్రామాలలో మంచినీటిపథకాలు మధ్యలో నిల్చిపోయివున్నాయని, వాటికిమోక్షంకలిగించేటట్లు చూడమని శ్రీనివాసులురెడ్డిగారు మంత్రికి విన్నవించుకున్నారు.

మంత్రిగారు మాట్లాడుతూ యింకవాకటి రెండు సంవత్సరాలపాటు రాష్ట్ర

—తరువాయి 11 వ పేజీలో

వాకాడు విద్యానగర్ కళాశాలకు వంద ఎకరాలు భూదానం!

—శ్రీ బాలకృష్ణారెడ్డి త్యాగం

ఉనువేసి, పాదిచేసి, నీళ్లుపోసి, పెంచి పెద్దదాన్ని చేస్తున్న విద్యానగర్ కళాశాల మొక్కకు శాశ్వత వుపకృతిని చేసి చరితార్థుడయ్యాడు శ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డి

గూడలి కొండపై వెలసివున్న భీమేశ్వరునికి ఎదురుగా, కొండకు తూర్పుగా, స్వర్ణముఖీతీరానవందఎకరాల భూమినుకొని ఎంతో వ్యయంతో దానిని చదును చేయించి, గట్లు వేయించి, నీటివసతి కల్గించి, సాగుయోగ్యంచేసి, ఆ వంద ఎకరాలను కళాశాలకు అంకితంచేస్తూ మొన్న మార్గశిర బహుళ విదియ ఆదివారం (17 తేది) మధ్యాహ్నం ఆ క్షేత్రంలోనే ఒక చిన్న కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు శ్రీ



బాలకృష్ణారెడ్డి. భీమేశ్వరుని కనుసన్నలలో వున్న క్షేత్రంకాబట్టి భీమేశ్వర వ్యవసాయ క్షేత్రం అని నామకరణంచేశారు.

ఈ క్షేత్రప్రారంభోత్సవానికి వెంకటేశ్వరవిశ్వవిద్యాలయ వైస్‌ఛాన్సలర్ డాక్టరు బి. సి. వామనరావు, జి. ప. ఛైర్మన్ శ్రీ నల్లపరెడ్డి చంద్రశేఖర రెడ్డి, వ్యవసాయ శాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ ఎ. సుబ్బరాజు, జిల్లా వ్యవసాయ రక్షణాధికారి శ్రీ ఎం. మాలకొండయ్య, పరిసరగ్రామ రైతు ముఖ్యులు పలువురువిచ్చేశారు. ఈ క్షేత్రం మూడుపూలు ఆరుకాయలుగా ఫలితాన్నిచ్చి విద్యానగర్ ఆసంఖ్యాక విద్యాసంస్థలతో విరాజిల్లాలని ఆకాంక్షిస్తూ అందరూ ఫలవృక్షాలను నాటారు. పనస, మామిడి, పునరిక, సపోటా మొక్కల వనమహోత్సవం నయనానందంగా జరిగింది.

తర్వాత డాక్టరు వామనరావు అధ్యక్షతన చిన్నసభ జరిగింది. శ్రీ బాలకృష్ణారెడ్డిగారు తన సంస్థల భావిభాగ్యోన్నతిని గూర్చి కంటున్న కలలకు మాటలరూపమిస్తూ ముచ్చటించారు. ఆయన వూహలు, ఆలోచనలు, ఆకాంక్షలు చూస్తే చాల

—తరువాయి 12 వ పేజీలో

డీసెల్ ఆయిల్ ఇంజన్లు

బిర్లాకార్

ఆంధ్రగవర్నమెంటుచే అప్రూవుచేయబడినది

పెటర్‌టైపు 5 H.P.

లిస్టర్‌టైపు 6 H.P.

భవాని ఇండస్ట్రియల్ కార్పొరేషన్

రంగనాయకులపేట – నెల్లూరు



సూళ్ళూరుపేట గ్రామ పంచాయతి

టెండరు నోటీసు

నెల్లూరుజిల్లా, సూళ్ళూరుపేట గ్రామ పంచాయతీ యేరియాలో యీ క్రింద కనుపరచిన పనులు చేయుటకుగాను 5-1-68 తేది సాయంత్రము 4 గంటలకు సీలువేసిన టెండర్లు మరియు కొటేషన్లు ఈ క్రింద సంతకము చేసినవారిచేగాని - వారి అనుమతి పొందినవారిచేగాని కోరబడుచున్నవి. సదరు టెండర్లు అదేరోజు సాయంత్రం 4-30 గంటలకు హాజరైన టెండరు దారుల సమక్షమున తెరువబడును. తదితర విషయములు పంచాయతీఆఫీసు పని చేయు కాలములో తెలుసుకొనవచ్చును.

వ. నెం.	పనిపేరు	ఎస్టిమేటు మొత్తము	డిపాజిట్ చేయవలసిన మొత్తం
(1)	గవండ్ల వీధిలో బండిలదొడ్డి కట్టుట	రూ. 4000/-	రూ. 200/-
(2)	యం. సి. రోడ్డుకు తూర్పున సిమెంటు రోడ్డుదగ్గర గేటు నిర్మించుట	రూ. 3000/-	రూ. 150/-
(3)	పంచాయతీకి కావలసిన సిమెంటు డస్టు బిన్స్ 25 సప్లయి చేయుట	—	రూ. 25/-
(4)	పంచాయతీకి కావలసిన సిమెంటు డ్రైన్ పైప్స్ 1' డయామీటరు 6' పొడుగుతో 20 సప్లయి చేయుట	—	రూ. 25/-

–షేక్ మస్తాన్,

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు - గ్రామ పంచాయతి - సూళ్ళూరుపేట.

నెల్లూరు కబుర్లు

విమర్శకుడు

గవర్నర్ డాక్టరు బెజవాడ గోపాలరెడ్డి ఈరోజు మధ్యాహ్నం నెల్లూరు వచ్చారు. కారాగారవార్డం శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి కమ్మని విందుచేశారు.

గోపాలరెడ్డిగారు రాజుపాలెం వెళ్ళి స్వర్గీయ ఏ. సి. కంటుబాన్ని పరామర్శించివచ్చారు.

గోపాలరెడ్డిగారు 23 వుదయం మద్రాసుకు పోయి; అక్కడనుండి 25 తేది టి. టి. లో కాన్పూరుకు బయలుదేరుతారు.

• • •

కేంద్రమంత్రి శ్రీ కె. వి. రఘునాధరెడ్డి, రాష్ట్ర విద్యామంత్రి శ్రీ బి. వి. రామవుల కార్యక్రమాలు రద్దయినవి.

• • •

కలెక్టరు శ్రీ మురళీధరరావుగారి బదలీ ఖాయమైంది. రాజకీయవాదుల ప్రయత్నాలు విఫలమైనాయి. వీరి బదులు రాబోయే శ్రీ శంకరజా మనకు పాతవాడే; జాయింటు కలెక్టరుగా నిర్దుష్టంగా పనిచేసి మంచి పేరు తెచ్చుకున్నవాడు. పాతవారెప్పుడుపోయేదీ, కొత్తవారెప్పుడు వచ్చేది తెలియదు.

జిల్లా రివిన్యూఆఫీసరుగా శ్రీ చంద్రమౌళిరెడ్డి నియమింపబడినారు. వీరూ పాతవారే. జనవరిలో చార్జితీసుకుంటారు.

• • •

వాకాడు కళాశాల వ్యవహర్త శ్రీ ఎ. జనార్దనరెడ్డిగారి తండ్రి, వాకాడు సంస్థల జనకుడు శ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డిగారి అన్న శ్రీ సుబ్బరామరెడ్డి 21 తేది నెల్లూరులో కాలధర్మం చెందారు. 80 ఏళ్ల వయస్సు.

శ్రీ బాలకృష్ణారెడ్డిగారికి, శ్రీ జనార్దనరెడ్డి సోదరులకు మా గాఢ సంతాపాన్ని తెలియజేస్తున్నాము.

• • •

1-1-66 తేది మడమనూరులో జరిగిన మర్డరుకు సంబంధించి, 15 మంది ముద్దయిలకు జిల్లా సెషన్సుజడ్జిచే యావజ్జీవ కారాగారశిక్ష విధింపబడి, హైకోర్టుకు అప్పీలు చేసుకోబడగా; న్యాయమూర్తులు శ్రీ నసీరుద్దీన్ అహమ్మద్, శ్రీ కొండయ్య గారలు విచారించి, కేసును కొట్టివేస్తూ, ముద్దయిలను నిర్దోషులుగా వదలివేస్తూ 21 తేది తీర్పుచెప్పారు. ఈ 15 మంది ముద్దయిలలో మడమనూరు పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ మరుపూరు దశరథరామరెడ్డి ఒకరు.

హైకోర్టులో శ్రీ పి. రామచంద్రారెడ్డి, శ్రీ బి. రాజగోపాలరెడ్డి ముద్దయిల తరపున వాదించారు.

కనకమహల్ కథ

పహిల్వాన్ కాంతారావు లెఫ్ట్‌కమ్యూనిస్టుబృందం జైలుకు పోయింది– నాలుగు రోజులపాటు వీధుల్లో తిరిగిన విద్యార్థిబృందం క్లాసులకు పోయింది!

బలవంతుడ నాకేమని
పలువురితో నిగ్రహించి పలుకుటమేలా
బలవంతమైన సర్పము
చలిచీమలచేతచిక్కి చావదె సుమతీ!

సుమతి శతకకారుడు చెప్పిన యీ పద్యమూక్తి యీ కనకమహల్ కథకు నీతి వాక్యంగా మిగిలిపోయిందిమరి!

పాపం ఏనుగంతటిమనిషి, అంతపెద్ద పహిల్వాన్ కనకమహల్ కాంతారావుగారు, మైనర్‌తీరని కాలేజి పిలకాయల చేతుల్లోపడి బెయిల్‌కూడా నిరాకరింపబడి జైల్లో వున్నాడంటే ఏమనాలి?

లెఫ్ట్ కమ్యూనిస్టుగా చలామణిలో వుంటూ, పహిల్వాన్ కాంతారావుగా, కనకమహల్ ఎజమానిగాగండాగొందిమనిషిగా ప్రసిద్ధికొచ్చి; మున్సిపల్ కౌన్సిలరుగాకూడా కొంతకాలంవుండి, కనకమహల్ సినిమాహాలు కట్టుకున్నమీదటనుండీ క్రమంగా రాజకీయాలకు కాస్త కాస్త దూరమవుతూ సినిమా రుచిమరిగి బిజినెస్‌లోపడి, సినిమా నటుడై, డబ్బింగ్ సినిమా నిర్మాతై, ఇప్పుడు డబ్బింగ్ చిత్రాలనుకూడా మానుకుని డైరెక్టు చిత్రనిర్మాణంలో నిమగ్నమై విడుదలకు సిద్ధంగావున్న 'అసాధ్యుడు' మీద ఆశలు పెట్టుకొనివున్న శ్రీకాంతారావు పాపం; 'అవే కళ్ళు' అనే సినిమా తన థియేటర్ కనకమహల్లో విడుదలైతే మర్నాడునుంచి నెల్లూరొచ్చి, సినిమా చూడ్డానికొచ్చిన కాలేజి విద్యార్థిమీద చేయిచేసుకుని, గొడవల్లో చిక్కుకున్నాడు.

చిలికిచిలికి గాలివానగా అంతమైన విధంగా యీ కనకమహల్ కథ కొట్లాటలమీదుగా, పోలీసుల అరెస్టులమీదుగా, జైలుకు వెళ్లడంమీదుగా యీదశకు చేరుకున్నది.

ఇక జరిగినకథ చెప్పుకుందాం:

పోయినవారం జమీన్‌రైతు పేపరు అచ్చుకుసిద్ధమై మెషీన్‌మీదకు పోబోతుండగా 'కనకమహల్' దగ్గరకు వి ఆర్. కాలేజి విద్యార్థులు; అంతకుముందురోజు రాత్రి తమలో ఒకవిద్యార్థిని కొట్టాడనే వుక్రోషంతో విద్యార్థులంతా కల్సి జట్టుగా, కట్టుగా కలెక్టరువద్దకువెళ్లి ఇంటర్‌వ్యూ నిరాకరింపబడగా, హాలుమీదకు పోవడం; వొకటిరెండురాళ్లు హాలుమీద వేయడం; అక్కడేవున్న పహిల్వాన్ కాంతారావు తన సహచరులతో ముందుకుదూకి కర్రతిప్పుతూవచ్చి వాళ్లమీదపడి చేయిచేసుకోవడం; పిలకాయలమీదకు పొంకరిస్తూ వురకడంతో పిలకాయలు బెదిరిపోయి చెల్లాచెదరు కావడం జరిగింది.

ఇదేదో శాంతియుతంగానే పరిష్కారమవుతుందనే వుద్దేశ్యంతో యీ స్వల్ప సంఘటనను పత్రిక కెక్కించడ మెందుకని వొకప్రక్క, మరోప్రక్క వ్యవధి లేనందువల్లను గతవారం దీనివిషయమై మేమేమీ వ్రాయలేకపోయాం. అప్పటికి స్వల్ప సంఘటనగా వుండినది. యిప్పుడు సవాలక్ష పరిణామాలుపొంది, కాస్త రాజకీయమైన రంగులువూనుకుని, వొక పెద్ద దుర్ఘటనగా తయారై నెల్లూరు టౌన్‌ను వుద్రేకపర్చేంతదూరం వచ్చింది.

సరే, ఇక అసలుకథకొస్తాం. తర్వాత ఏమి జరిగింది? చెల్లాచెదరై వచ్చిన పిలకాయలకేమీ పాలుపోలేదు, కాలుగాలిన పిల్లిలా తయారైంది వారి పరిస్థితి. అంతా కల్సి కట్టుగా పోలీసులకు వెళ్ళితే కాంతారావు కాళ్ళబేరానికొచ్చి కసినం బహిరంగక్షమాపణైనా చెప్పకపోతాడా అనే ఆశతోవెళ్లిన విద్యార్థులకు ఎదురైన దృశ్యం అది. పోలీస్ లారీలనేలాక్కొని వాటితోనే తమను బాదడానికి వురికిన పోలీసులు వచ్చి ముద్దల్లా గుద్దవ్వగించినారే. అని పోలీసుమీదకూడా వారి ఆక్రోశం ప్రసరించింది. కాని పాపం ఏంచేస్తారు?

మళ్ళీ కట్టుగా కాలేజి దగ్గరకొచ్చారు. అక్కడ 'కనకమహల్ పోస్టరు''అవే కళ్లు పోస్టర్' కనపడ్డవి. దాన్ని లాగి తగలబెట్టారు; వాళ్ల ఆవేశం అట్లా అవే కళ్ళ పోస్టర్లమీదపడి వాట్ని విధ్వంసం చేయడంతో కాస్త వుపశమించినట్లయింది. అట్లా సాయంత్రం గడచిపోయింది; రాత్రయింది. విద్యార్థులు కాళ్లుగాలిన పిల్లుల్లా అక్కడకూ యిక్కడకూ తిరిగి సలహాలు తీసుకుంటూ ఆవేశాన్ని వుంటాకంటూ వచ్చారు.

వీళ్లపరిస్థితి యిక్కడిట్లావుంటే అక్కడ కాంతారావు – హాల్, మా పోస్టర్లు చించి పారేస్తారా–అని వళ్లు పటపటకొరికేదశలోనే వున్నాడు.

రాత్రిగడిచి వుదయమైంది. క్లాసులకు పోకుండావీధుల్లో చెట్లక్రిందచేరినారు. ఆర్. కాలేజివిద్యార్థులకుసానుభూతిగా పాలిటెక్నిక్‌వాళ్లుకూడా తయారై పెన్నదగ్గరుండే పోస్టర్లు చించేయడం ప్రారంభించారనే వార్తలు పొక్కుతూవచ్చాయి.



గుండెపోటుతో హఠాత్తుగా మరణించిన నెల్లూరుతాసిల్దారు ఏం. శిరోమణి

ఈ దశలో కొందరు విద్యార్థులు వీధిన నడుచుకుంటూ పూర్ణా బిస్కట్‌ఫ్యాక్టరీ దగ్గరకొచ్చేసరికల్లా కనకమహల్ బృందం వారొచ్చి అడ్డగించి వాళ్లమీద పడ్డారట. కృష్ణారెడ్డి అనే పేద కాలేజి విద్యార్థికి పెద్ద దెబ్బలే తగిలాయి, పోలీసులక్కడే వుండి దెబ్బలుతిన్నవారినిమాత్రం జయప్రదంగా పట్టారు! చేతులతో, కర్రలతో విద్యార్థుల్ని కనకమహల్ మనుషులు బాదారని వార్తలు వ్యాపించాయి.

ఈ అత్యాచారంతో టౌన్ రాజకీయనాయకులు గందరగోళంలోపడ్డారు. విద్యార్థులు మరింత తోకత్రొక్కిన పాములయ్యారు. పోలీస్‌కూడా కళ్లుతెరవక తప్పలేదు. తమ వుద్యోగపు వునికి వూగిసలాడినట్టు భావించక తప్పలేదు. డి. ఎస్. పి. శ్రీ రామచంద్రరావుగారు సర్కిల్ ఇన్‌స్పెక్టరాది పరివారంతో హుటాహుటిన వెళ్లి హాలును చుట్టుముట్టారు. 85 మందిని కస్టడీలోకి తీసుకున్నారు. పహిల్వాన్ కాంతారావు, కనకంబాబు, లెఫ్ట్‌కమ్యూనిస్టీయులు జక్కా వెంకయ్య, బొన్నా కోటయ్య, ఇందుకూరు పేట డ్రిల్‌మాస్టర్ రామనాథం ఇత్యాదులంతా వున్నారు కస్టడీలోకి తీసుకున్నవారిలో.

వీళ్ళంతా విద్యార్థుల నెదుర్కొనుటకు ఆయత్తులై వుండినారన్నట్లు కొందరు దండధారులై వున్నారు; ఇనుప ఎదురుకర్రలు, పది పూటుకర్రలు, లొంతై సోడా సీసాలు - ఈ ఆయుధసామగ్రిని పోలీస్ వశపర్చుకున్నారు.

కనకమహలీయులను పోలీస్ అరెస్టు చేసిందనే వార్త టవునంతా పొక్కిపోయింది. ఇది విన్న విద్యార్థులు తమ ప్రత్యర్థికి తగినశాస్తి జరిగిందని ఆనందపరవశులై శివమెక్కిపోయారు. విద్యార్థులంతా పోగయ్యారు–వి. ఆర్. హైస్కూలు నుండి టౌన్‌హాలుదాటి కె. వి. ఆర్. పెట్రోలు దాకా కిటకిటలాడి పోయారు.

పహిల్వాన్ కాంతారావు బృందం పోలీస్‌చేతుల్లో ఇరుక్కునేసరికి– ఇంతదాకయీ కనకమహల్ కథలో లోలోపల వుండిన నగర రాజకీయ నాయకులకు కాస్త ధైర్యంవచ్చినట్లున్నది, బయటపడ్డారు.

శ్రీ ఆనం వెంకటరెడ్డి, ఎన్నన్నా అయినప్పుడు నెల్లూరు నగర ప్రథమ పౌరుడు గద్యాబొజ్ఞా జనసంఘం ఎం ఎల్. సి. అన్నదాత మాధవరావుగారు, ఎల్. వి. కృష్ణారెడ్డి– ఇత్యాది బృందమంతా కార్లో వి. ఆర్. హైస్కూలు మైదానానికి వచ్చింది. విద్యార్థుల్ని రమ్మని పిల్చారు. అంతా అక్కడ సభచేశారు. శాంతి శాంతి అంటూ కాంతారావుమీద దుమ్మెత్తిపోస్తూ వుపన్యాసాలు దంచిపారేసి విద్యార్థుల్ని వుపశమింప జేశారు.

కనకమహల్ ముఠానంతా పోలీస్ కస్టడీలోకి తీసుకొన్నతర్వాత వీళ్ళంతా ఎందుకు ప్రమేయం పెట్టుకోవల్సి వచ్చిందయ్యా అంటే– విద్యార్థులు ఆ ఆవేశంలో అప్పుడెక్కడ హాలుమీద దాడిచేసి ధ్వంసంచేస్తారో, అందుమీదపోలీసులక్కడ కాల్పులు జరుపుతారో, ఆ కాల్పుల్లో కొందరు అమాయకులు ఎక్కడచచ్చిపోతారో, యీ కర్మకాండ జరక్కుండా విద్యార్థుల్ని తమ వుపన్యాసాలతో వొప్పించాలని, వుపశమింపజేయాలనే బృహత్తరబాధ్యతను తమమీద తామువేసుకొని వచ్చినట్లు తమ వుపన్యాసాల్లో వెల్లడిచేశారు.

విద్యార్థులు మొత్తానికి ఆనం వెంకటరెడ్డిగారిచేత కాంతారావుగార్ని కాంతారావు గాడు–కాంతడు అని అనిపించారు బలవంతంగా. ఇంకొక వక్తచేత అది కనకమహల్ కాదు, కమ్యూనిస్టు కిరాతకులహాల్ చైనాహాల్ అని అనిపించారు. కె వి.ఆర్. గారిచేతకూడ 'మీకేసహాయం కావాలన్నా సిద్ధమే' అని అన్పించుకోగలిగారు.

ఇక భవిష్యత్ కార్యక్రమమేమిటో; తేల్చుకొనేదానికి మళ్లీసాయంత్రం అక్కడే సమావేశమవాలనుకున్నారు. అట్లనే సాయంత్రం మళ్లీ సభజరిగింది. మళ్లీ వాళ్లే వుపన్యాసకులయ్యారు. అన్నదాత మాధవరావు, ఆనం వెంకటరెడ్డి. ఎల్. వి. కృష్ణారెడ్డి, ఎం. సుందరాచారి, ఇంకో కృష్ణారెడ్డి. ఎల్. వి. రమణారెడ్డి యిత్యాదులంతా మాట్లాడారు. ఎల్. వి. రమణారెడ్డిగారికి ఏంబాధవేసిందోపాపం, యిది ముండరాజ్యంగా వుందన్నారు.

హాలును విద్యార్థులంతా బాయ్‌కాట్ చేయాలని; ఇంత దుండగాలకు తయారైన యీ హాలుకు లైసెన్సు రద్దుచేయాలని; పోలీస్ ముందు పచ్చిముద్దలుగా వ్యవహరించినందుకు; కలెక్టరు ముందు ఇంటర్వ్యూ యివ్వనందుకు అభిశంసిస్తూ తీర్మానాలు చేయడంగూడా జరిగింది. ఆరాత్రి యెవరిదారిన వారుపోయి నిద్రపోయారు.

మరురోజు కనకమహల్ మేనేజిమెంటు పేర వొక కరపత్రం వెలువడింది.

అందులో కథా ప్రారంభంనాడు కాలేజి అబ్బాయి హాలుకి గుపద్దవేరి అడవాళ్ళను అల్లరిచేస్తుంటేవాణ్ణి, అతన్ని తాము మందలించబోతే దౌర్జన్యానికి దిగి



నావూరు వెంకటసుబ్బయ్య మరణం

'జమీన్‌రైతు' ఫోర్‌మెన్‌గా దాదాపు పాతికేళ్ల విశ్వాసపాత్రంగా పనిచేసి రిటైరైన నావూరు వెంకటసుబ్బయ్య 17 తేది కాలధర్మంచెందాడు. వయస్సు 62 ఏండ్లు.

శ్రీ వెంకటసుబ్బయ్య ప్రెస్ పనిలోనే కాదు, అన్ని చేతిపనులలోను ఆరితేరినవాడు. కష్టజీవి, పెద్దమనిషి. వెంకటసుబ్బయ్య మరణానికి సానుభూతిగా సోమవారం జమీన్‌రైతు కార్యాలయం మూయబడింది.

వెంకటసుబ్బయ్య ఆత్మకు భగవంతుడు శాంతిని ప్రసాదించుగాక. వారి కుమారులకు మా సంతాపం తెలియజేస్తున్నాము.

నాడ... పేర్కొన్నారు. ఇది మళ్లీ విద్యార్థుల్లో కోపతాపాలకు దారితీసింది.

18 తేది వుదయం నెల్లూరు మున్సిఫ్ మేజిస్ట్రేటు శ్రీ డి. వి. సుబ్బారావుగారి ముందు అరెస్టు చేయబడిన ఆ 85 మందిని, కనకమహల్‌లో స్వాధీనపరచుకున్న ఆయుధసామగ్రిని హాజరుపర్చారు. 12 రోజులరిమాండులో వుంచమని వుత్తర్వు జారీచేశారు మేజిస్ట్రేటుగారు.

ముద్దాయిలపక్షంగా అడ్వకేట్లు పి. సి. రెడ్డి, బి. రామమూర్తి, ఎం. రఘురాం, ఎన్ రంగనాధంగారలు బెయిల్ పిటిషన్ దాఖలుచేశారు. బెయిల్ ఇవ్వకుండా పిటిషన్ పై విచారణకు 19 తేదికి వాయిదా వేశారు. 19 తేది బెయిల్ పిటిషన్‌పై విచారణ ప్రారంభమైంది. కాంతా


—కొరవ 7 వ పేజీలో

వర్ధమాన సమాజం షష్ట్యబ్ది పుత్సవం

★

60 ఏళ్లు నిండిన నెల్లూరు వర్ధమాన సమాజం– 24 తేది షష్ట్యబ్ది పుత్సవాన్ని జరుపుకుంటున్నది. 24 తేది సా. 4 గంటలకు డాక్టరు సి. డి. దేశముఖ్ ప్రారంభోత్సవం జరుపెదరు. శ్రీ మాడభూషి అనంతశయనం అయ్యంగార్ అధ్యక్షత వహింతురు.

రాష్ట్ర గ్రంథాలయ సభలు 23, 24, 25 తేదులలో పురమందిరంలోనే జరుగును. పెక్కుమంది పెద్దలు పాల్గొంటున్నారు.



వివాహమునకు - ముందు వెనుక పోయిన యవ్వనమును తిరిగిపొందండి

ఎటువంటి కారణముచేతనైనా మీరు బలహీనత పొందివుంటే సిగ్గు పడవద్దు. నేడే డా॥ చౌదరిగారిని సంప్రదించి, పోయినశక్తిని బలపర్చుకోండి. పురుషత్వం తక్కువ, ఇంద్రియ బలహీనత, ఇంద్రియ స్ఖలితం, శీఘ్రస్ఖలితం, మూత్రములో ఇంద్రియం పోవుట, జ్ఞాపకశక్తి తక్కువ, మలబద్ధకం, ఆకలి లేకపోవుట, బాలప్రాయంలో వృద్ధత్వం పొందుట, నరముల బలహీనతకు ఔషధము తోనూ, ఎలక్ట్రిక్ చేతనూ త్వరగా బాగుచేయబడును. రికప్ప 100% గ్యారంటీ.

చౌదరి డిస్పెన్సరి, 16/112, ట్రంకురోడ్డు – జిల్లా కో-ఆపరేటివ్ బ్యాంకు యెదుట – నెల్లూరు.

నెల్లూరు రాజకీయాలు

(మొదటి పేజీ తరువాయి)

ఎన్నికలకుముందు బ్రహ్మానందరెడ్డి గారువేరే, ఎన్నికలానంతరం బ్రహ్మానంద రెడ్డిగారువేరే అను విషయాన్ని; ఎన్నికల ముందు రాజకీయాలకు, ఎన్నికలానంతర రాజకీయాలకు తేడావున్నదనే వాస్తవికతను దృష్టిలో వుంచుకున్న వుడు, ముఖ్యమంత్రి పాత అనుయాయుల్లో అసంతృప్తి, నిస్పృహ వుంటడం అసహజంకాదని పిస్తుంది. ఓట్లవర్గంవారికి మొదటి షాక్ స్వర్గీయ శ్రీ వి. సి. మంత్రిత్వం; రెండవది- రావూరు ఉపఎన్నిక కాంగ్రెస్‌అభ్యర్థిత్వం. ఇక చిల్లరమల్లర విషయాలు మరికొన్ని వుండవచ్చు.

మొన్న పిసిసి ఎన్నిక సందర్భంలో జిల్లా రాజకీయాలకు సంబంధించి కొన్ని విశేషాలున్నట్లే వున్నాయి. ఓట్లవర్గానికి చెందిన పిసిసి సభ్యులేకాకుండ, శాసన సభ్యులు, సమితి అధ్యక్షులుకూడా హైదరాబాదు చేరుకున్నారు. జి. ప. ఛేర్మెన్ శ్రీ చంద్రశేఖరరెడ్డిగారుకూడా పోయారు. అందరూకలసి మాట్లాడుకొని రావూరు అభ్యర్థిత్వం విషయం తేల్చుకోవాలను కున్నట్లుంది. బెజవాడ పాపిరెడ్డి, బత్తేపాటి రామరెడ్డిగారలుకూడా సమయానికి అక్కడకు చేరుకున్నారు. అందరూ కట్టగా ఆనందనిలయానికి పోయారు. ముఖ్యమంత్రి గారు సాదరంగా నే మాట్లాడారు. ఈ విషయంలో వున్న సాధకబాధకాలనుగూర్చి బ్రహ్మానందరెడ్డిగారు సుదీర్ఘోపన్యాసం చేశారు. అందరయిన తర్వాత బత్తేపాటి రామరెడ్డిగారు తొణకకుండా, తొందరపడకుండా, నెమ్మదిగా ముఖ్యమంత్రిని అడగాల్సిన నాలుగు మాటలు అడిగేశారు: ''నేను 25 ఏళ్లనుండి కాంగ్రెస్‌వాదిని. వి. సి. సుబ్బారెడ్డిగారికి అత్యంత సన్నిహితుణ్ణిగా వుండినవాణ్ణి. మీకోసం, మీ నాయకత్వంకోసం కాంగ్రెసునుకాదని, ఎ. సి. ని ధిక్కరించి, వేలు వేలు తగలేసుకున్నాం. ఈనాడు మళ్ళీ అభ్యర్థిత్వాన్ని వారికే కట్టబెడితే మేమంతా ఏమిచేయాలి? మా వాళ్లకంతా ఏమి చెప్పుకోవాలి? ఏముఖం పెట్టుకొని తిరగాలి? మమ్మల్ని ఏమి చేయమంటారో మీరే తెలవివ్వండి!'' -అని సూటిగా అడిగాడు. ఇంత 'కన్విన్సింగ్'గా అడిగి, ముఖ్యమంత్రిని ఇరుకున పెట్టినవారు రాయబారవర్గంలో మరొకరులేరని ఆ రాయబారవర్గంలోని ఒకరన్నారు. ''నిజమే! మీ బాధలు మీకున్నాయి'' అని ముఖ్యమంత్రి అనకతప్పలేదు. ఇంకొకరన్నారట- ''సాంప్రదాయం సాంప్రదాయం అంటారు. గ్రామాధికార్ల వారసత్వాలే తీసి పారేసిన రోజులివి. రాజకీయాలలో వారసత్వాలేమిటి? రావూరు వి. సి. స్వంత నియోజకవర్గంకాదే! ఈ దుస్సాంప్రదాయానికి స్వస్తిచెప్పించుటకు మీరెందుకు నాయకత్వం వహించకూడదు?'' -అని అన్నాడట ఆ సభ్యుడు.

ఆఖరున తేలిన సారాంశం- రావూరు ఆనంవాళ్లకే పోతుంది. ముఖ్యమంత్రి స్పష్టంగా ఈ విషయాన్ని చెప్పివేశారు. సీరకొండ రామారావు మొదలు ఆలపాటి వరకు అనుసరింపబడిన సాంప్రదాయాన్ని కాదనలేని బాధ్యత ఒకవైపు; తనకోసంగా ఆనంవాళ్లకు వ్యతిరేకులై, త్యాగంచేసిన అనుయాయులబంధం ఒకవైపు ముఖ్యమంత్రిని ఎదుర్కొన్నట్లున్నాయి.

ఆనంవాళ్లలో ఎవరికిస్తారు అనేది తర్వాతి ప్రశ్న. ముఖ్యమంత్రి ఫలాని వాళ్లకు యిస్తామని చెప్పినట్లులేదు. శ్రీ సంజీవరెడ్డికే యివ్వబోతారని అందరి వూహ. కనీసం సంజీవరెడ్డికి యివ్వకుండా చేయాలనే ప్రయత్నం ఒకటి వుండవచ్చు. అది ఎంతవరకు నెరవేరుతుందోమరి! వి.సి.కి మంత్రిత్వం యివ్వవద్దని కోరారు; తర్వాత కనీసం పోలింగ్‌వరకై నా యివ్వవద్దని ప్రాధేయపడ్డారు. రెండూ నెరవేరలేదు ఇప్పుడుమాత్రం ఇది నెరవేరుతుందనే నమ్మకమేముంది? ముఖ్యమంత్రి ఈపాటికే ఒక నిర్ణయానికి వచ్చేసివుండాడని కొందరి అనుమానం. బ్రహ్మానందరెడ్డిగారి హృదయపు లోతులు ఎవరికీ తెలియని వంటారు.

ఈ రాయబారంలో మంత్రి శ్రీ చెంచు రామానాయుడుగారులేరు. ఎందుకులేరో తెలియదు. ఆరోజువుదయంముఖ్యమంత్రిని కలసుకొని ఆయనక్యాంపువెళ్ళిపోయాడట. జి. ప. ఛేర్మెన్ చంద్రశేఖరరెడ్డిగారు రాయబారవర్గాన్ని అనుసరించారు అసలు ఈ విషయంలో రాయబారంపోవడం వారికి యిష్టంలేదని, గ్రూపుకోసంగా-బలవంతపు బ్రాహ్మణార్థంగా-పోయారని, మౌనంగా కూర్చున్నారని ఒకమాట. కాదనిపించుకోడానికి పోవడమెందుకనేదే చంద్రశేఖరరెడ్డిగారి అభిప్రాయమని అంటారు. మా అనుమానం, ఈ విషయంలో చంద్రశేఖరరెడ్డిగారిలో 'రిజర్వేషన్స్' వున్నాయని. ఈ 'రిజర్వేషన్స్' స్వయంగానే ఏర్పడ్డాయో, లేక యితర కారణాలవల్ల ఏర్పడ్డాయో చెప్పలేము.

నిన్ననేడు నెల్లూరులో ఒక వందంతి: ఈ రాయబారవర్గంలోని ముగ్గురువ్యక్తులు ముందుగానో, తర్వాతనో ముఖ్యమంత్రిని కలసుకొని శ్రీ సంజీవరెడ్డికి అభ్యర్థిత్వం యివ్వవలసిందిగా విజ్ఞప్తిచేశారని; మళ్ళీ వద్దనేవాళ్ళతో సూరలని పోయారని ఒక వుకారు. టౌంకురోడ్డువుకార్లకు ఒక్కోసారి తల తోక రెండూవుండవు. ఈ వదంతి ఏ తరగతిలోకి వస్తుందో మనకు తెలియదు. ''ఇలాంటివదంతి మీ చెవికేమైనా వచ్చిందా?'' అని నేను చంద్రశేఖరరెడ్డి గారిని అడిగాను. ''టౌంకురోడ్డు వుకార్లను కూడా నమ్ముతారా'' అన్నాడు సూటిగా.

ఈ రాయబార సమయంలో ఆనం సంజీవరెడ్డిగారుకూడా హైదరాబాదులోనే వుండినారు. ఆయన ముఖ్యమంత్రిని కలసుకోలేదట. వేమారెడ్డి వెంకురెడ్డి, దొడ్ల లక్ష్మీనరసారెడ్డి ప్రభృతులను కలసుకొని ఆశీర్వాదాలు కోరాడట. ఆశీర్వాదఫలమో లేక వుత్తదో తెలియదుగాని, వెంకురెడ్డి గారు ఒక ఆపిల్‌పండుమాత్రం చేతిలో పెట్టిపంపాడట. సంజీవరెడ్డి చంద్రశేఖర రెడ్డినికూడా కలసుకున్నట్లున్నది. ముఖ్యమంత్రిని కలుసుకోకుండా, ప్రత్యర్థి వర్గంలో ఒక్కొకర్నికలసుకొని వారి అనుకూలతను అభిలషించడం; టిక్కెట్ ప్రయత్నం చేయలేకండా, వీరి వ్యతిరేకత లేకుండా చేసుకునే ప్రయత్నం చేయడం చూచినప్పుడు ఏమి అనుకోవాలి? కాంగ్రెస్ అభ్యర్థిత్వం తనదని నిర్ధారణై పోయింది; కావలసింది ఎన్నికలో అందరినహకారమేనని సంజీవరెడ్డి భావిస్తున్నాడంటే పొరపాటవుతుందా?

* * *

హైదరాబాదులో మరో విశేషం- పి. ఐ. సి. సి. సభ్యత్వం విషయమై జరిగిన ఒక రాయబారం. ఎనిమిదిమంది (ఇందులో మంత్రి నాయుడుగారు, శ్రీ బి. సి. కొండయ్య లేరు) పి.సి.సి. సభ్యులు పోయి శ్రీ రేబాల దశరథరామరెడ్డిగారికి ఏ. ఐ. సి. సి. సభ్యత్వం యివ్వవలసిందిగా కోరారట. ''ఎక్కడున్నాయ్! మీ మంత్రికివ్వాలగదా!'' అని ముఖ్యమంత్రి అన్నారట. ''మేము ఎనిమిదిమందిమి వున్నాము గదా! మా సభ్యత్వాన్ని ఆర్. డి. ఆర్. కు యివ్వండి. మంత్రిగారికి తక్కువ పడితే రాష్ట్రంలో ఎక్కడైనా సర్దండి'' అని ఈ అప్పదిగ్గజాలు అన్నారట. ఈ రాయబారము, ఈ మాటలు అపోహలకు, అభిప్రాయభేదాలకు దారితీశాయని కొందరి మాట.

ముఖ్యమంత్రిగారు చెంచురామానాయుడు, చంద్రశేఖరరెడ్డిగార్ల పేర్లు తన జాబితాలో చేర్చుకొని వుండినారని; ఈ రాయబారం తర్వాత చంద్రశేఖరరెడ్డి బదులు దశరథరామరెడ్డిపేరు చేర్చారని; చెంచురామానాయుడుగారు వదలుకొని కొండయ్యగారికిచ్చారని తెలుస్తున్నది. సమోద్యుల కోటాలో శ్రీ సంజీవరెడ్డికి వచ్చింది. ఎన్ని వంకరలు తిరిగి వచ్చినా, మూడు సభ్యత్వాలు రాతగినవారికే వచ్చాయని మా అభిప్రాయం. ఈ విషయాన్ని యింతకుమించి విస్తరించడం యిప్పుడు మంచిదికాదు.

జిల్లా రాజకీయాలు మరొకసారి ప్రసవవేదనలో వున్నాయి. కుక్కమూలిపించెలువుడుతున్నాయి. ఆ సూచనలు రోజురోజుకు స్పష్టంగా కనిపిస్తున్నాయి. టైం అయింది; మరొకసారి కలసుకుందాం.

కనకమహల్ కథ

(6 వ పేజీ తరువాయి)

రావుకు బెయిల్‌యిస్తే నెల్లూరులో వుండకుండా మద్రాసుకు వెళ్తాడని; మిగతా వారంతా కోర్టుకు హాజరవుతూ శాంతియుతంగావుండగలరని, కనుక బెయిల్ యివ్వండని పి.సి.రెడ్డి ప్రభృతులుకోరారు.

ఎ. పి. పి. శ్రీ చలపతిరావుగారు వాదనకు దిగి వుపన్యాసమే చేశాడు. బెయిల్ ఇస్తే నగరంలో శాంతి భద్రతలకే భంగమవుతుందని వాదించాడు. అందుమీదట మేజిస్ట్రేటు సుబ్బారావుగారు బెయిల్ యివ్వాలా లేదా అనేవిషయమై తనతీర్పు యిచ్చేదానికి 21 తేదికి వాయిదావేశారు.

కాంతారావు బృందం జైల్లోవున్నా హాల్లోమాత్రం సినిమా ఆడుతూనే వుండినది. ఇది విద్యార్థులకు సంతృప్తి నివ్వలేదు. ఆనం వెంకటరెడ్డి ప్రభృతుల కొందరు విద్యార్థుల్ని వెంటబెట్టుకొని కార్యాచరణ సంఘంగా కలెక్టరువద్దకెళ్ళి గట్టిగా నిలేసి అడిగారు-హాలు లైసెన్సు రద్దుచర్యమన్ని లేకుంటే విద్యార్థులు హాలుముందర పికెటింగ్ చేయవలసివస్తుందనే వాదన చేయడం జరిగింది. పోలీస్ ఇతర అధికారులతో దీర్ఘమంతనాలు జరిగినతర్వాత, 20 తేది తాసిల్దారుగారు హాలు పరిసరాల్లో 144 సెక్షను నెలపాటు అమలువరుస్తూ ఆర్డరు జారీచేశారు. అంటే ఆరోజుకి గంటలనుండి హాలులో సినిమా వేయడం నిల్చిపోయింది. విద్యార్థులు చల్లబడ్డారు.

బెయిల్ పైతీర్పుకు 21తేది వాయిదా-ఆ తేది వచ్చింది. మళ్ళా కోర్టు కిటకిటలాడింది. ఆరోజు మధ్యాహ్నం 1½ గంటలకు మేజిస్ట్రేటుగారు బెయిల్ పిటిషను త్రోసివేస్తూ తీర్పుచెప్పారు. అంటే బెయిల్ నిరాకరించబడిందన్నమాట; అంటేకాంతారావుగారి బృందమంతా జైలులో వుండాల్సిందేనన్నమాట!

ఇప్పుడు మళ్ళీ ముద్దాయిలపక్షంగా వాదించినలాయర్లు మళ్ళీజిల్లాజడ్జి కోర్టులో ఈరోజు అప్పీలు చేసుకున్నట్లున్నారు. అదే మవుతుందోతెలియదు. ఇకపోతే ప్రదర్శనలు లేకుండా 144 సెక్షను విధించడంపై హైకోర్టుకుకూడా వెళ్ళాలంటున్నారు గాని అదేమైందీ యింకాతెలియడంలేదు.

బెయిల్ నిరాకరించబడిందన్న వార్త వినగానే విద్యార్థులు ఉడుకువడి క్లాసులకు పోవడం ఆరంభించారు. జరిగినదొకటి-కాంతారావు జైలుకుపోయాడు; పిలకాయలు కాలేజీకిపోయారు!

మచ్చుకొన్ని పిట్టకథలు:

మొత్తం యీ కనకమహల్ -కాలేజి విద్యార్థులమధ్య జరిగినకథలో వాళ్లిద్దరిమధ్య కరపత్రాలయుద్ధంసాగడం బాగుందే కాని రైట్‌కమ్యూనిస్టుపార్టీపేర వొకకరపత్రం, లెఫ్టుకమ్యూనిస్టుపార్టీపేర యింకో కరపత్రం కరకరమంటూ కాట్లాడుకోవడం ఆశ్చర్యమేకాదంటారా?

కథారంభంలో అనవరు విద్యార్థి ముందు సినిమాటిక్కెట్టు క్యూలో నిలబడివుండినాడు. క్యూతోపుడుకు బయటికినెట్టివేయబడి, మళ్ళీ క్యూలోకి దూరబడపోతుంటే కాంతారావునచ్చి దౌర్జన్యంగా కొట్టాడని ఆరోపవస్తే, ఆ అబ్బాయి బ్లాకు టిక్కెట్టు బుకింగ్‌దగ్గర అల్లరిచేస్తుండినాడని హాలుమేనేజిమెంటు కరపత్రం చెప్తుంది. ఇది సర్వాబద్ధమే. ఎందుకంటే యీ విలేఖరి వాళ ముస్సవల్ కాన్సలర్‌తో కల్సి కాంతారావు పోలిస్‌స్టేషనలో కస్టడీలో వుండగా కల్సినప్పుడు- యీ బ్లాకు బుకింగ్‌గొడవలే చెప్పలేదు. పైగా తాను ఏదో ఆవేశంలో చేయిచేసుకోవడం పొరబాటు అనుకుంటే తప్పు అన్నట్లుగానే చెప్పారు.

ఏమైతేనేం- యీ కథానీతిఏమంటే- ఎవరైతేనేం; ఎప్పుడైతేనేం ఒకరు ఇంకొకరుమీద చేయిచేసుకోవడం యీ నాగరికయుగంలో తగదు-అదిమాత్రమేకదా!

ఆఖరుగా వొకమాట: ఈ గత్తరలో పడి సినీప్రేక్షకులకు 'ఆవేశభ్య' దర్శనం మాత్రం కరువైంది. -మా.వి.

★★★ యాత్రాసప్తాహం ★★★

(1967 డిశంబరు 25 నుంచి 31 వరకు)

ఆంధ్రప్రదేశ్ మీకు స్వాగతం చెబుతున్నది

రమణీయమైన ప్రకృతి దృశ్యాలతో, సుందరమైన సరస్సులతో, మనోహరమైన జలపాతాలతో, ఆహ్లాదకరమైన వేసవి విశ్రాంతి కేంద్రాలతో, వేటకు అనువైన అరణ్యాలతో విలసిల్లుతున్న ప్రాచీన రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. ప్రపంచమంతటిలోకి పెద్ద రాతిఆనకట్ట అయిన నాగార్జునసాగర్ అపూర్వ కళాఖండాలతో కూడిన సాలార్‌జంగ్ మ్యూజియం ఈ రాష్ట్రంలోనే వున్నాయి. ఇవన్నీ యాత్రికులకు కనువిందు కలిగిస్తాయి.

యాత్రికులకు భూతలస్వర్గం ఆంధ్రప్రదేశ్.

రాష్ట్రాన్ని తప్పక సందర్శించండి - హైదరాబాదు నగరంలో ప్రత్యేక కార్యక్రమాలు.

- నగరంలోని దర్శనీయ స్థలాల సందర్శనకు పర్యటనలు.
- టూరిస్టుకోచ్ ''మనోరమ''లో ప్రయాణంచేసే యాత్రికుల కొరకు లక్కీ డ్రా, డ్రాలో గెలుపొందిన వారికి బహుమతులుగా హైదరాబాదునుంచి, ఔరంగాబాదుకు వెళ్ళిరావడానికి రెండు మొదటి తరగతి రైల్వే టిక్కెట్లు, రిస్టువాచీలు యిస్తారు. నాగార్జునసాగర్‌ను సందర్శించడానికి అవకాశం కలిగిస్తారు.

ఎక్స్‌కర్షన్ పర్యటనలు:

హైదరాబాదు - బెంగుళూరు - అజంతా - ఎల్లోరా - హంపి - తుంగభద్ర - తిరుపతి - నాగార్జునసాగర్.

కళాశాల విద్యార్థులకొరకు ప్రత్యేక ఎక్స్‌కర్షన్ పర్యటనలు:

హైదరాబాదు - నిజాంసాగర్ - భద్రాచలం - నాగార్జునసాగర్.

- విమాన విహారం - ఉదయం 10 గం॥ మధ్యాహ్నం 2 గంటల మధ్య. చార్జి రూ. 25/- లు (ఉచిత రాన్కతోసహా.) లక్కీడ్రాలో గెలుపొందినవారికి ఆమూల్యక గోడగడియారాన్ని కానుకగా యిస్తారు.
- ప్రతిరోజు ప్రసిద్ధ హోటళ్ళలో ప్రత్యేక సాంస్కృతిక ప్రదర్శనలు జరుగుతాయి.
- జూబిలీహాలులో టూరిస్టు యెగ్జిబిషన్ జరుగుతుంది.
- జూబిలీహాలులో రోజూ సాయంత్రం 6-30 గం॥నుండి యాత్రిక వార్తా చలనచిత్రాలను ప్రదర్శిస్తారు.
- సాలార్‌జంగ్ మ్యూజియం 1967 డిసెంబరు 29-వ తేది శుక్రవారంనాడు కూడా తెరిచి వుంటుంది. టూరిస్టు బృందాలకు 50 శాతం రాయితీ లభిస్తుంది.
- కళాశాల విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన పోటీలు జరుగుతాయి. (గెలుపొందినవారు నాగార్జునసాగర్‌ను ఉచితముగా సందర్శించి రావచ్చు.)
- ఆంధ్రప్రదేశ్ పికార్‌క్లబ్బుగో ఫ్యాషన్‌మాటింగ్ షో వుంటుంది.

పూర్తివివరాలకూ - సహాయానికి దిగువ తెలిపినవారిని సంప్రదించండి.

రాష్ట్ర యాత్రిక సమాచార కేంద్రం,

జనసంబంధశాఖ (పౌరసంబంధశాఖ), ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, ముకర్రంజాహీరోడ్డు - హైదరాబాదు.

ఫోను :: 43281—43282.

విద్యావిహార

ఇంగ్లీషు మీడియం స్కూలు

ఏతవలూరు

జనవరినుండి విద్యార్థుల సంఖ్యను పెంచుతున్నాము. హాస్టలు వసతిగూడ కల్పించబడును. వలయువారు సంప్రదించండి

హెడ్మాస్టరు,

విద్యావిహార — ఏతవలూరు.

నెల్లూరు జిల్లాకోర్టులో

O. P. No. 75 of 1967

దాసరి రామకృష్ణయ్య —పిటీషనరు.

బూదిదె లక్ష్మయ్య వగైరా - రెస్పాండెంట్లు.

ఈ నెంబరు పిటీషనరు శట్యకాగొల్లు కాపురస్థుడు లేటు బూదిదె వెంకటరమణయ్య మయినరు కొమార్తె విజయదుర్గ పుణ్ణి శాంతమ్మ Person and property గార్డియన్‌గా తన్ను నియమించవలసినదిగా కోరి పిటీషను దాఖలు చేసినందుకు 8-1-1968 తేది వాయిదా వేయబడివున్నది. ఆక్షేపణలున్నవారు సదరు తేదిన పై కోర్టుకు పగలు 11 గంటలకు హాజరై తెలుపుకోవలసినది.

—బి విశ్వనాథం, పి॥ అడ్వొకేటు.

విజయవాడ డి॥ ము॥ కోర్టులో

O.S. 503 of 66. E.P. 120 of 67.

అబ్దుల్ వహీద్ —డిక్రీహోల్డరు.

హాజిరా బీబీసాహెబా—జెడ్జిమెంటు డెట్టర్.

కృష్ణాజిల్లా విజయవాడ స॥ రి॥ ఇలాకా విజయవాడ యిస్లాంపేటలోని జె. డి. ఆర్. తాలూకు యీ నెంబరు డిక్రీవాక్రింద 22-1-1968 తేదిన వేలంఅయ్యే స్థిరాస్తి వివరం: హెచ్. ఎస్. సి. నె 5007 రు మునిసిపల్ డోరు నె 8/69 రు, ఎ. టి. యస్. నె 188 రు బ్లాకు నె 3 రు రివెన్యూ వార్డు నె 4 రు, మునిసిపల్ వార్డు నె 8 రు గల పెంకుటిల్లు స్థలముకు హద్దులు-[తూ] మునిసిపల్ రోడ్డు 4-2 గ. [ద] నఫియా బీబీసాహెబా స్థలం 21-2 గ. [ప] కలవ పెద్ది నారాయణస్వామిగోడ 4-2 గ [ఉ] రాబియా బీబీసాహెబా స్థలము 21-2 గ. ఈహద్దులమధ్యనున్నయైన 101-1 చ॥గ॥ స్థలమున్నూ యిందులోని పెంకుటిల్లు, తలుపులు, దర్వాజాలు, కిటికీలు, అలమారులు సహా. కిమ్మతు రూ. 3000 లు కావలసినవారు వచ్చి పాడుకొనవచ్చును.

—యస్. రామకృష్ణ, అడ్వొకేటు.

నెల్లూరు ప్రిన్సిపల్ డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

S. C. S. No. 329 of 1967.

ది ఆంధ్రాబ్యాంకి లిమిటెడ్ —వాది.

పైడిపోగు సుందరరావు —ప్రతివాది.

వాది తనకు రావలసిన ప్రామిసరి నోటు బాకీ రూ. 225-50 పైన లకుగా దాఖలుచేసిన యీ దావా ప్రతివాదికి నోటీసుకుగా 10-1-68 తేదికి వాయిదా వేయబడి యున్నది. ప్రతివాదికి అందుకేదేని ఆక్షేపణలున్నయెడల ఆరోజు పగలు 11 గంటలకు పై కోర్టుకు హాజరై తెలుపుకొనవలెను. లేనియెడల దావా అతని పరోక్షములో తీర్మానించబడును.

—మేనకూరు ఆదిశేషారెడ్డి, వాది అడ్వకేటు.

పసిరికలు - కామెర్లు

శయపతవనిలేదు

డాక్టరు సి. రామయ్యంగారు.

రంగనాయకులపేట—నెల్లూరు.

ఒకరి గుండె ఇంకొకరికి

(3 వ పేజీకొరవ)

మైంది, తాను చనిపోబోతూ వున్నట్టు.

ఇదిట్లావుంటే డెనిస్ యాన్ డార్వల్ అనే ఇరవైఐదేళ్ళ అమ్మాయికి చావు అలోచనే అనేదిలేదు. ఆ అమ్మాయి పాపం తన అమ్మానాన్నతో కల్సి ఎవరో స్నేహితుల శనివారం మధ్యాహ్నం యిచ్చే టీ పార్టీకి కారులో పోతున్నది. అమె నాన్న ఒకచోట కారు ఆపాడు. అమెతల్లి, అమె కల్సి ఎదురుగావుండే షాపులో కొన్ని కేకులు కొనడానికి బయలుదేరారు. అంతే, స్పీడుగావచ్చే ఇంకోకారువచ్చి వారికి గుద్దుకున్నది. తల్లి అక్కడికక్కడే చనిపోయింది పాపం. డెనిస్ బ్రతికిందనేకాని తలకాయి, మెదడు, అంతా వచ్చడి వచ్చడి అయిపోయింది, కొద్ది నిమిషాల్లో చావుకు సిద్ధంగా. హాస్పిటల్‌లో చేర్చారు.

ఎమర్జన్సీవార్డునుండి డాక్టరు బెర్నార్డుకు అత్యవసరమైన పిలుపు వచ్చింది. బెర్నార్డ్ పోయిచూశాడు, రెండు మూడు నిముషాలు తన శాయశక్తులా ప్రయత్నించాడు. పెదవి విరిచాడు. చావబోతూవున్న ఆ అమ్మాయితండ్రి కలచిపోయిన హృదయంతో, కన్నీళ్ళతో అక్కడే నిలబడి వున్నాడు.

డాక్టర్ బెర్నార్డుకు చటుక్కున ఆలోచన తట్టింది- "ఏమండీ, కొంచెం ప్రక్కకు వస్తారా?" అని ప్రక్కకు పిల్చాడు. చేతులు రెండూ పట్టుకొని ప్రార్థించాడు. విషయమంతాచెప్పి-"మీఅమ్మాయిగుండె నాకు కావాల"-అన్నాడు.

ఈ చరిత్రలో ఎవరూ అట్లా అడిగి వుండరు 'మేము చేయవలసినదందాచేశాం- ఇక మీ అమ్మాయి బ్రతికేదానికి మేము చేయవలసినదంటూ యింకేమీలేదు. అమె బ్రతుకుతుందనే ఆశ ఏకోశానాలేదు. కాని మీరు చేయతగిందిమాత్రం వొకటుంది. మాకు, ఈమానవజాతికి, మీరుచేయతగిన వొక గొప్ప సహాయంవుంది. మీఅమ్మాయి గుండెనుతీసి, ఇంకో గుండెజబ్బులో బాధపడుతూ చావుకు సిద్ధంగా పడివుండే రోగిష్టికి దానంచేయండి. అతని గుండె స్థానంలో మీ అమ్మాయి గుండెను అమర్చితే అతను బ్రతకవచ్చు. చనిపోబోతున్న మీ అమ్మాయి యింకొకడికి ప్రాణదానం చేసిందనే పుణ్యంగట్టుకోండి. దయచేసి మీరింనుకు ఒప్పుకోండి" అని రెండుచేతులూ పట్టుకొని ప్రార్థించాడు డాక్టర్ బెర్నార్డ్.

అంతటి బండెడు దుఃఖంలోకూడా ఆ తండ్రి వొక్కనిట్టూర్పువదిలి అంగీకరించాడు. కరుణతప్తమైన హృదయంతో ఆ తండ్రి అన్నాడు- "అమె బ్రతికేదానికి ఇంకే ఆశాలేకుంటే, ఇంకొకరి జీవితానికైనా దీపం పెట్టనీండి"- అని వొప్పుకుని తన అంగీకారం తెల్పుతూ హృదయదాన పత్రంపై సంతకం చేశాడు.

డాక్టరు బెర్నార్డ్‌గారు వాష్కెన్‌స్కీకి అంతకుముందే చెప్పాడు తన మెదడులో మెదిలినవిషయాన్ని. "రెండురోజులు ఆలోచించుకోండి బాగా." అన్నాడు. రెండు నిముషాల్లోగానే వాష్కెన్‌స్కీ - 'యస్, కానీండి, కాటికి కాళ్ళుచాచుకొని వున్నవాణ్ణి. మీయిష్టంవచ్చినట్టు చేయండి'-అని చెప్పివుండినాడు.

తన మహాప్రయోగాన్ని ప్రపంచానికి ఋజువుచేసే ఆ మహాక్షణం ఆసన్నమైంది డాక్టర్ బెర్నార్డుకు. డాక్టర్లు - నర్సులతో కూడిన తన 30 మంది బృందాన్ని గబగబాపిల్చాడు. వాష్కెన్‌స్కీ వుండిన ఆపరేషన్‌రూముకు కొన్ని అడుగుల దూరంలోకి, మరణశయ్యపై కళ్ళు మూతలుపడబోతుండగా డెనిస్‌ని తీసుకొచ్చారు. డెనిస్ చనిపోయింది. అమెగుండె ఆగిపోయింది. అంతే క్షణాలమీద అమె ఎద్దురొమ్మును కోసేసి అమెగుండెను, రక్తపాత్రలతో సహా (Blood vessels తోసహా) చెక్కుచెదరకుండా పైకితీశారు. మామూలుగా మనిషి చనిపోయినాకూడా కొన్ని జాగ్రత్తలు తీసుకుంటే గుండెసుమారావు20నిముషాలదాకా చెడిపోకుండావుంచవచ్చు. ఆ జాగ్రత్తలన్నీ తీసుకున్నారు. గుండెనుండి నరనరాలద్వారా దేహానికంతటికీ రక్తం పోతుంది. అట్లనే చెడురక్తం నరాలనుంచి గుండెకువచ్చి శుభ్రమై మళ్ళీ దేహానికంతటికీ ప్రసరిస్తూవుంటుంది. అట్లా heart requires its oun nourishment and transmision of impulses by nerves to keep it beating.

హార్టు-లంగ్ మెషీన్(heart- lung-machine) అనే వొకదానికి గుండె అయోర్టా ఆర్టీ నుండి ప్లాస్టిక్ ట్యూబుతో అమర్చి ఆక్సిజెనేటెడ్ రక్తాన్ని పుష్టాగ్రతను తగ్గింది పంపుచేస్తూవుంటే గుండెను కొంతసేపు ఆడించుతూరావచ్చు. అట్లనే ఈ రెండు గుండెలకు యీ హార్టులంగ్ మెషీన్స్ పెట్టి ఆక్సిజనేటెడ్‌రక్తాన్ని పంపు చేస్తూ గుండె కంపనాలను జరిపిస్తూ వచ్చారు. వాష్కన్‌స్కీకి మైకం పెట్టి ఆపరేషన్‌చేసి గుండెనుతీసి, హార్టు-లంగ్ మెషీన్‌కుకల్పి నందువల్ల, అతని గుండెను బయటకు తీసివేసినాకూడా ఆక్సిజనేటెడ్‌రక్తాన్ని అతని దేహంలోనికి పంపుతూ వున్నందువల్ల అతన్ని జీవంతో వుంచగలిగారు.

ఇన్ని అతి జాగ్రత్తలు, మెళకువలు తీసుకుని ఆ అమ్మాయి గుండెకాయను భద్రంగా తీసి, ముసలాయనగుండె స్థానంలోపెట్టి రక్తనాళాలన్నీకుట్టి సరిచేసి పెట్టేశారు. ఆ ముసలాయన ఇప్పుడు భద్రంగావున్నాడు. 18 రోజులైంది ఆపరేషన్‌చేసి, బ్రతికేబాగున్నాడు. టెలివిజన్‌లోకూడా మాట్లాడాడు.

ఈ ఆపరేషన్‌ను జయప్రదంగా చేసేదానికి నాలుగ్గంటలకుపైగానే పట్టింది. ఇంకా ఎన్నో మెడికల్ జాగ్రత్తలు యీ ఆపరేషన్ సందర్భంగా పాటించారు. అవన్నీ తెలుగుభాషలో వివరంగా చెప్పాలంటే కష్టతరమైనవనే.

ఇందులో ముఖ్యంగా గమనించాల్సింది ఏమిటంటే; ఒకరిరక్తాన్ని ఎవరికంటే ఎవరికి ఎట్లా ఎక్కించడానికి వీలులేదో, అట్లనే ఒకరిగుండెను ఎవరికంటే ఎవరికి అమర్చేదానికిలేదు. ఆ రెండుదేహాల్లోను ఒకే 'హోమొలగస్ టిస్స్యూ - ఏకజాతికి చెందిన కొన్ని ప్రాథమిక లక్షణాలు వుండాలి. లేకుంటే కొన్ని విపరీతమైన రియాక్షన్లు ఏర్పడి వెంటనేచచ్చే అవకాశం వుంది. పరస్పర విరుద్ధదేహలక్షణాలు యీ యిద్దరిలో కనపడలేదు గనుకనే యీ ఆపరేషన్ జయప్రదమై ఆ ముసలాయన బ్రతకగలిగాడు.

గుండె అనేది- ప్రేమ, కరుణ వగైరా మానవోన్నతభావాలకు కేంద్రంగా మనం భావిస్తూవచ్చాం. నిజానికి గుండెలో ఆత్మకాని, వ్యక్తిత్వం(పర్సనాలిటీ)గాని వున్నది లేదు అది వొకవిధమైన మాంసపుముద్ద. పంపు యంత్రం వంటిది. అంతే. మెదడు, పనిచేయకపోయినా మనిషి 'కోమా'లో స్పృహలేకుండా బ్రతికుండవచ్చుగాని, గుండె ఆగిపోతే కొన్నిక్షణాల్లోనే చచ్చిపోతాడు. అట్లాంటి అత్యంతకీలకమైన భాగాన్నితీసిమరొమనిషిలోపెట్టి బ్రతికించవచ్చునని డాక్టర్ బెర్నార్డు నిరూపించి మెడికల్‌సైన్సులో విప్లవాన్నే లేకెత్తాడు.

('టైమ్' ఆధారంగా -బం. గో. రె.)

వారం.....వారం

(3 వ పేజీ కొరవ)

హిందీ నెగ్గింది, నెగ్గుతుంది. అంపలో మళ్ళీ హిందీ వద్దన్నవారే ప్రవీణులై భారతావనికి శిరోభూషణాలు కానున్నారు.

ఈలోగా ఈరభసంతా, రాజకీయ కారణాలవలన, తప్పదు. హిందీ పక్షాన సంయుక్త సోషలిస్టుపార్టీ నాయకులు, మంత్రులతో సహా నిల్చకపోతే స్వర్గీయ లోహియా స్మరణకు అపచారం వస్తుంది; అంతేగాక ఉత్తరాదిన జనసముహం వారిని పోతుంది; ఆ ప్రాంతంలో సంయుక్త సోషలిజం కరిగిపోతుంది; అంతేగాక రాజకీయంగా తమ పలుకుబడిని నిల్పుకుని, విస్తరింప జేసుకోదలచిన సంయుక్త సోషలిస్టు పార్టీ వంటి Militant శక్తిగల పక్షానికి గత్యంతరంలేదు.

రాజాజీ ఆశీర్వాదంతో అన్నాదురై అంతవని తేసినతర్వాత, అంతకంటె పెద్ద అర్భాటం చేయకపోతే సేట్ గోవిందదాస్ పరువు నిలుస్తుందా? ఈయన ప్రథమం నుంచీ పేరెన్నికగన్న హిందీ వీరాగ్రేసరుడాయె! అన్నాదురై ఎదురుతిరిగితే; మిలిటరీని తీసుకవెళ్ళి భారతఏకత్వాన్ని రక్షావు చేస్తానన్న శూరుడాయన!

ఒకవైపున వీరులుంటే, ఎదటివైపున శూరులున్నారు. ఎవరు ఈ యుద్ధకాండను ఆపగలిగేది?

ఈ రెంటిమధ్యా 'మా మధ్యేమార్గమే హితవుగదా!' అని కేంద్రప్రభుత్వ నాయకులు తమ్ముతాము ఓదార్చుకుని, కలహప్రియులైన మహాయోధులకు శాంతిబోధ చేస్తున్నారు.

వీరి బోధ అందకముందే యోధాగ్రేసరు లిరువైపులవారూ తమతమ బలాబలాలు తేల్చుకుని ఇక ఈ దౌర్జన్యం వద్దనుకున్నారు. శాంతియుతంగా 'యుద్ధం' మాత్రం సాగుతుంది.

కడకు 'ఏదైనా ఇంతేరా. వీరి చేతగానితనంవల్లనే దేశం దిగజారి పోతున్నది. ఆతరవిషయాలలో వీరు మనలను కడతేర్చారుగనక ఇందులో వీరేమైనా గట్టిగా చేయలేదని విలపింతామా? ఇది అసమర్థుల పరిపాలన'-అనే జనవాక్యం వినిపిస్తున్నది.

* * *

ఈ భూకంపం సంగతి. ఇదివరకు కొయినా ప్రాంతంలో కొన్ని కంపాలు వస్తే, దానిని ఎవరూ లక్ష్యపెట్టలేదు. ఇపుడిక నిపుణులు ఖండాంతరాల నుండి వచ్చి కోయినా రక్షణమార్గాన్ని చూపుతారట.

ఒక ఊహ! అమెరికాలో భూగర్భాన అణుశస్త్ర పాటవ పరీక్షలు జరిగినవి గనక, అమర్నాడే కొయినా కంపించింది గనక, దానికీ దీనికీ లంకె వుంటే కూడదా? బాదరాయణ సంబంధం కూడా సంబంధమేగదా!

మన భూగర్భశాస్త్రప్రావీణ్యం కుంటుపడిందని ఒప్పుకోరాదా? ఇకముందు మన శాస్త్రజ్ఞానాన్ని వృద్ధిచేసుకుని రాబోవు కంపాలకు హెచ్చరికలైనా ముందుగాఇచ్చే మార్గం చూడరాదా!

లోకవృత్తం

(3 వ పేజీ కొరవ)

రాజమై దక్షిణ యెమెన్ అనే నామధేయంతో వర్ధిల్లినది. దానిమీద అప్పుడే అగ్రరాజ్యాల కన్ను పడిందని వినికిడి.

ఉత్తర యెమెన్‌లో (దీనిని యెమెన్ అని పిలుస్తారు) అప్పుడే అమెరికన్లు, రష్యన్లు తమ ప్రాబల్యాన్ని వ్యాపింపచేయడం కోసం యత్నిస్తున్నారు బ్రిటన్ ఖాళీచేసిన భాగాలో వీరు ప్రవేశిస్తారు. రష్యన్లు 24 మిగ్గులను యెమెన్ ప్రభుత్వానికిచ్చారు. 40 మంది రష్యన్ సాంకేతికులక్కడ వున్నారు. అరబ్ రిపబ్లిక్ ఇక ఆ ప్రాంతానికి ఎక్కువ మిలిటరీ సాయం చేయలేదు. ఇదంతా అమెరికన్లు కనిపెట్టిచూస్తున్నారు.

* * *

మన దేశాన్నిమాత్రం ఈ లోకోద్ధారకులు మిగిల్చారా? మన పార్లమెంట్‌లో దర్పంవల్ల విదేశీయులజోక్యం మన ఎన్నికలలో పరోక్షంగా వుందని తేలింది.

ప్రత్యక్షంగా చైనా భక్తుల ప్రకటనలు తమ కార్యక్రమాలకి సాక్ష్యమిస్తూవున్నవి. ఇదంతా కలవెడుతూవున్నామని మన గృహమంత్రి చవాన్ అనేసరికి, విపులక్ మనించి కాబోలు, శ్రీ పి. రామమూర్తి లోక్‌సభలో తన పార్టీ ధ్యేయాన్ని గంభీరంగా వెల్లడించి కొంత ఆత్మసంతృప్తిని పొందినాడు.

ఆయన తెలియజేసింది విన్నతర్వాత ఆపార్టీ ఉద్దేశ్యాలను గూర్చి మనకు స్పష్టంగా నిజం తెలుస్తూనేవున్నది. శ్రీ రామమూర్తి ఉవాచ: "చైనా తో సమాధానంకోసం సంప్రదింపులు కావలెనని మేము కోరుతూనేవుంటాము. మనకదే హితవని మా అభిప్రాయం"

మనమీదకు దండెత్తినవారితో సమాధానపడడమే మనకు హితవా?

శ్రీ రా: "రష్యా, చైనాల పెద్దకమ్యూనిస్టు పార్టీలతో లేచింది విప్లవంపై మా అభిప్రాయాలను వెల్లడించాము. ఇది ఐగద్విధితం."

రష్యాతో లేచం చైనావైపుకు మొగ్గి చైనాతో లేచం నాగ్జాల్‌బారీ గుంపుతో మరీ నాశనకరమైన మార్గానికి పోలేక!

జనప్రజకీ స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకునే కమ్యూనిస్టు (యుగొస్లావియా, రుమేనియాలలో మినహా) ప్రపంచంలో కొత్త, వింతదృశ్యం గనక దీనికి మా స్వాగతం! ఇతరుల స్వాతంత్ర్యాన్ని హరించినా, తన స్వాతంత్ర్యాన్ని కోరుకొనేవాడు గొప్పవాడే గదా!

* * *

లోకోద్ధారకులపై మనకెంత కోపమున్నా, వారియందుగల కొన్ని గుణములు మనం గమనింపదగినవి.

ఉదా: జాన్సన్ కూతురు వివాహం ఇటీవల జరిగింది. కొన్ని లక్షల ఖర్చుతో మహావైభవంగా జరిగింది. అంతా అన తర్వాత అల్లుడు (అమెరికా అధ్యక్షుని జామాత) ఏం చేయబోతాడు. వియత్నాం యుద్ధరంగానికి సైనికుడై వెళతాడు.

ఇదేమిటయ్యా అని అడిగితే కాప్టన్ రాబ్ (కొత్త పెండ్లికొడుకు) ఇచ్చిన జవాబేమనగా: 'ఒక లక్షమంది అమెరికన్లు ఆ యుద్ధంలో దెబ్బతిన్నారు. అందులో నేనొకడను.'

ఆ విధంగానే నాటి దండయాత్రను రష్యన్లు యెదుర్కొన్నారు. ఇవి మనం అగ్రరాజ్యాలవలన నేర్చుకోవలసిన గుణాలు.

* * *

ఇక ఆఫ్రికా వెళదాం దక్షిణాఫ్రికా మీద ఆంక్షలు విధించి, దానిదుంప తెంచవలసిందని ప్రపంచమంతా సర్వసభ్యసమావేశం కోరింది. కాని సెక్యూరిటీ కౌన్సిల్ (భద్రతామండలి)దానిని అమలుపరచదు.

ఇంతకూ దక్షిణాఫ్రికా నియంత వెర్వోర్డ్ ఏమంటున్నాడు? కేటాయింపు పద్ధతివలన సంపూర్ణంగా తెల్లవారు, నల్లవారు ఎదిగివస్తారు; అందరికి అదేహాయి! జాతులు కలిసిపోవాలనే పిచ్చివాదం పట్టుకుని వేళ్ళాకకండి!-అని అతడు లోకానికి హెచ్చరిక చేస్తున్నాడు.

రొడీసియా ప్రక్కతాళం వేస్తున్నది.

ఎన్నిమార్పులు వచ్చినా, మార్పుకు తలఒగ్గేవారి రాజ్యాలలో - నయాన, భయాన-మార్పులు వస్తున్నవిగాని ససేమిరా అనేవారిని, పరమ దుర్మార్గులను ఎవ్వరూ ఏమీ కదల్చలేకున్నారే? స్పెయిన్, పోర్చుగల్, ద. ఆఫ్రికా, రొడీసియా చెక్కుచెదరకుండా సాగిపోతున్నవి! చిత్రం!

చిత్ర జగత్

*** మా మద్రాసు సినిమాలేఖరి ***

★ ఏరోటిదగ్గర ఆ పాటపాడడం కళాకారులకూ అలవాటైపోయింది!

★ సెంచరీకొట్టిన ఎస్. డి. లాల్

★ నటుడుగా అదృశ్యుడైన అమరనాథ్ నిర్మాతగా వెలుగులోకి వస్తున్నాడు

★ బెంగాలీ తర్వాత మళయాళ చిత్రాలు

★ శతచిత్రసుందరి సరోజాదేవి

★ మద్రాసు దత్తనటుడు సునీల్‌దత్



"రక్తసింధూరం"లో విజయలలిత, కృష్ణ

గుమ్మడికాయల దొంగలు

"సీమ కళాకారులలో భేదాలులేవు. అందరూ ఒకే వృత్తిలోనివారు. వారి ఆశయం కళను అభివృద్ధిపరచడం, తమ కృషిలో విజయం పొందడం"

అని శ్రీ అక్కినేని నాగేశ్వరరావుగారు ఇటీవల కర్నూలులో ఫిలింఫాన్స్ సంఘం వారు చేసిన సన్మానసభలో ప్రసంగిస్తూ చెప్పారు. గుమ్మడికాయల దొంగ అంటే భుజాలు తడువుకున్నట్లు ఈ వ్యాఖ్యానాలు ఎందుకో అర్థంకాదు. ఒకేవృత్తిలోనివారికే భేదాలుంటాయి. అందుకు కారణం పోటీ. గుణగణాల తారతమ్యంలో నిలిచేపోటీ. అది సినిమారంగంలోనూకాదు, అన్నిరంగాలలోనూ వున్నదే. ఉన్నమాటకు వులిక్కిపడవలసినవసరంలేదు. పరిశ్రమలో పోటీ వున్నది. పోటీలో ఎవరికివారు తనదిపైచేయికావాలని ప్రయత్నిస్తారు. అంతమాత్రాన అది వ్యక్తిగత వైరంకాదు అని అంటే బావుండేది.

పోటీవుంటే మంచినిరుకు తయారవుతుంది. నాణ్యతకు అవకాశం వుంటుంది. పోటీపడడం సిగ్గుచేటుకాదు. అయితే అది పోరుగా మారకూడదు. దానివల్ల ముఠాలు ఇట్టు పీర్పడకూడదు. ఇర్మ్ గాలి మన సినిమా పరిశ్రమలో పిది జరగకూడదో అదే జరిగింది. అదే అనర్థం అయింది.

కర్నూలు ఫిలింఫాన్సు సంఘాధ్యక్షుడు కాననమండలి సభ్యుడు శ్రీ పాలాది రామయ్య అనాటి సభకు అధ్యక్షతవహించి శ్రీ నాగేశ్వరరావుకు షీల్డు, ప్రశంసాపత్రం చదివిందారు.

శ్రీ అక్కినేని కర్నూలు లయన్స్‌క్లబ్‌లో ప్రసంగించారు. నిజాయితీకలవారు, సేవాతత్పరులు లయన్స్‌క్లబ్‌లలో చేరాలని, కళాసేవచేయాలని, అలాటివారికి తనునహాయం చేయడానికి సిద్ధంగావున్నానని అన్నారు.

పిరోటిదగ్గర అపాట పాడడం రాజకీయనాయకులకేకాదు, వారితో పొత్తు పీర్పరచుకున్న కళాకారులకూ అలవాటై పోతున్నది!

నిండుమనసులు-పేదకడుపులు

ఎన్. డి. లాల్ దర్శకత్వం వహించిన 'నిండుమనసులు' శతదినోత్సవం చేసుకున్నది. లాల్ హిట్ పిక్చర్ డైరెక్టరు అయినాడు. ముగ్గుర్ని చంపితేగాని డాక్టరు కాడంటారు. మూడు పిక్చర్స్ అనుభవం వుంటేగాని, హిట్ డైరెక్టర్‌కూడా కారేమో! మొనగాళ్ళకు మొనగాడు, భీమాంజనేయ యుద్ధం, వింతకులొమ్మన్నాడు బాగర్త

సిద్ధంగావున్న చిత్రాలు

పి. ఎ. పి. వారి బ్రహ్మచారి హైదరాబాద్‌లో తయారైంది.

కె. ఎ. పిక్చర్స్‌వారి 'సతీ అరుంధతి' నటరన్ మూవీటోన్‌లో తయారైంది. నిర్మాత: జి. కె. రెడ్డి, దర్శకుడు: సి. ఎస్. రావు.

మధు పిక్చర్స్ వారి నాల్గవ చిత్రం సారథిలో తయారైంది. ఇటీవలనే దివర పాట అమద్ర వ్రాయగా రికార్డు చేశాడు. మల్లికార్జునరావు నిర్మాత, వి. మధుసూదన రావు డైరెక్టరు.

ఈ మూడు చిత్రాలు హైదరాబాదులో తయారైనాయి.

అమరనాథ్ : దేవదాసు

హీరోగా నిలబడశేక, వేషాలుకూడా కరువైన అమరనాథ్ ప్రొడ్యూసర్ అయినాడు. శ్రీ దేవి చిత్రాలయక్రింద 'దేవదాసు' తీస్తున్నాడు. అంజలీదేవి, గీతాంజలి, రాయదేవి, హరనాథ్ నటవర్గం.

డైరెక్టర్: ఎం. ఆర్. అప్పారావు.

మళయాలచిత్రాల ముందంజ

నిన్నటివరకు బెంగాలీచిత్రాలు ప్రొగ్రెస్‌లో వున్నాయి. ఆ స్థానం క్రమంగా మలయాళ చిత్రాలు కాజేస్తున్నాయి. చెమ్మీనుకు నిరుడు రాష్ట్రపతి స్వర్ణపతకం లభించింది. 'ఇరుత్తింటి ఆత్మావు'కు (ఇందులో కథా నాయిక మన శారద) ప్రత్యేక బహుమతి లభించింది. బెంగాలీ తర్వాత మందిచిత్రాలు తయారుచేస్తున్న గౌరవం కేరళకే దక్కుతుంది.

కొచ్చిన్ ఎక్స్‌ప్రెస్ అనే మళయాళ చిత్రాన్ని, మూడుభాషల్లో తీస్తున్నారు. హిందీ, తమిళం, తెలుగు,—

గౌరి ప్రొడక్షన్సువారు దీనినినిర్మిస్తారు

తర్వాత ఎన్. డి. లాల్ సెంచరీకొట్టాడు. నూరురోజుల వండగ సంబరంలో డిస్ట్రిబ్యూటర్, థియేటర్లవారు, విజయవాడ దుర్గామహల్‌లో పేదలకు అన్నదానం చేశారు. నిండుమనసులు 'వూల్ బొర్ పత్తర్' అనే హిందీ చిత్రానికి అనువరణ చిత్రం. ఇందులో ఎల్. విజయలక్ష్మి, ఎర్స్‌పెషల్‌స్టార్, శృంగారనృత్యాలు వుక్కలంగావున్నాయి. అడవాని ఒంపుసొంపులు నూరు రోజులపాటు తెలుగుజనం చూడగలరు. ఫరవాలేదు.

అమరనాథ్ : దేవదాసు

హీరోగా నిలబడశేక, వేషాలుకూడా కరువైన అమరనాథ్ ప్రొడ్యూసర్ అయినాడు. శ్రీ దేవి చిత్రాలయక్రింద 'దేవదాసు' తీస్తున్నాడు. అంజలీదేవి, గీతాంజలి, రాయదేవి, హరనాథ్ నటవర్గం.

డైరెక్టర్: ఎం. ఆర్. అప్పారావు.

మళయాలచిత్రాల ముందంజ

నిన్నటివరకు బెంగాలీచిత్రాలు ప్రొగ్రెస్‌లో వున్నాయి. ఆ స్థానం క్రమంగా మలయాళ చిత్రాలు కాజేస్తున్నాయి. చెమ్మీనుకు నిరుడు రాష్ట్రపతి స్వర్ణపతకం లభించింది. 'ఇరుత్తింటి ఆత్మావు'కు (ఇందులో కథా నాయిక మన శారద) ప్రత్యేక బహుమతి లభించింది. బెంగాలీ తర్వాత మందిచిత్రాలు తయారుచేస్తున్న గౌరవం కేరళకే దక్కుతుంది.

కొచ్చిన్ ఎక్స్‌ప్రెస్ అనే మళయాళ చిత్రాన్ని, మూడుభాషల్లో తీస్తున్నారు. హిందీ, తమిళం, తెలుగు,—

గౌరి ప్రొడక్షన్సువారు దీనినినిర్మిస్తారు

తర్వాత ఎన్. డి. లాల్ సెంచరీకొట్టాడు. నూరురోజుల వండగ సంబరంలో డిస్ట్రిబ్యూటర్, థియేటర్లవారు, విజయవాడ దుర్గామహల్‌లో పేదలకు అన్నదానం చేశారు. నిండుమనసులు 'వూల్ బొర్ పత్తర్' అనే హిందీ చిత్రానికి అనువరణ చిత్రం. ఇందులో ఎల్. విజయలక్ష్మి, ఎర్స్‌పెషల్‌స్టార్, శృంగారనృత్యాలు వుక్కలంగావున్నాయి. అడవాని ఒంపుసొంపులు నూరు రోజులపాటు తెలుగుజనం చూడగలరు. ఫరవాలేదు.

అమరనాథ్ : దేవదాసు

హీరోగా నిలబడశేక, వేషాలుకూడా కరువైన అమరనాథ్ ప్రొడ్యూసర్ అయినాడు. శ్రీ దేవి చిత్రాలయక్రింద 'దేవదాసు' తీస్తున్నాడు. అంజలీదేవి, గీతాంజలి, రాయదేవి, హరనాథ్ నటవర్గం.

డైరెక్టర్: ఎం. ఆర్. అప్పారావు.

మళయాలచిత్రాల ముందంజ

నిన్నటివరకు బెంగాలీచిత్రాలు ప్రొగ్రెస్‌లో వున్నాయి. ఆ స్థానం క్రమంగా మలయాళ చిత్రాలు కాజేస్తున్నాయి. చెమ్మీనుకు నిరుడు రాష్ట్రపతి స్వర్ణపతకం లభించింది. 'ఇరుత్తింటి ఆత్మావు'కు (ఇందులో కథా నాయిక మన శారద) ప్రత్యేక బహుమతి లభించింది. బెంగాలీ తర్వాత మందిచిత్రాలు తయారుచేస్తున్న గౌరవం కేరళకే దక్కుతుంది.

కొచ్చిన్ ఎక్స్‌ప్రెస్ అనే మళయాళ చిత్రాన్ని, మూడుభాషల్లో తీస్తున్నారు. హిందీ, తమిళం, తెలుగు,—

గౌరి ప్రొడక్షన్సువారు దీనినినిర్మిస్తారు

ఎక్స్‌ప్రెస్'గాతయారుచేస్తున్నారు. కృష్ణ, విజయనిర్మల ప్రధాన పాత్రధారులు. మాటలు పద్మరాజు. దర్శకుడు: మళయాళ దర్శకుడు ఎం. కృష్ణన్, ఒక మళయాళ తెలుగు చిత్రాన్ని డైరెక్టు చేయడం బహుశా ఇదే ప్రథమం అనుకుంటాను. ఇది అన్నదే అయిదురీళ్లు తయారైంది.

సరోజాదేవి చిత్రకథ

1955 లో చిత్రరంగంలో కాలిడిన వి. సరోజాదేవి 1967 నాటికి మూడు చిత్రాలు పూర్తిచేసింది. అందులో 15 తెలుగుచిత్రాలు, తమిళం 58, కన్నడం 17, హిందీ 10; ఎం. జి. ఆర్. తో 26, శివాజీతో 12, జెమినితో 10, ఎన్. టి. ఆర్. తో 9, ఎ. ఎన్. ఆర్. తో 6 చిత్రాలలో నటించింది.

ఆమెకు 'అభినవవరస్వతి' అనే బిరుదాన్ని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప 1964 లో అమరశిల్పిజక్కన సందర్భంలో యిచ్చారు.

ప్రస్తుతం 5 తమిళ చిత్రాలలో, రెండు తెలుగు చిత్రాలలో నటిస్తున్నది.

మద్రాసుకు దత్తనటుడు సునీల్‌దత్

సునీల్‌దత్ ప్రాయికంగా బొంబాయి సీమారంగంలో వృద్ధి పెరిగినా, దక్షిణాదికి దత్తత వచ్చేడని, మద్రాసులో తయారయ్యే అనేక హిందీ చిత్రాలలో సునీల్ హీరో అని శ్రీ నాగిరెడ్డిగారు సునీల్‌దత్ వన్నావనతలలో చెప్పారు.

'యాదియేం'కు గ్యాండ్‌ఏక్స్ బహుమతి

—కొరవ 10 వ పేజీలో

★ ప్రశ్నోత్తరావళి ★

ఎ. సులోచన, కోట

ప్ర: మన తెలుగు సినిమా రంగంలో అందంగా, ఆరోగ్యంగా వున్న యాక్టర్ ఎవరు?

జ: సినిమాకు, వేషాలకు కావలసిన అందం అందరికీవుంది. ఆరోగ్యంగా లేనివాడు తెరమీద కనిపించరుగా. మనలోమాట హరనాథ్‌రాజు గురించిగాని ఆడగలేదుగదా!

పి. సత్యనారాయణమూర్తి,

ప్ర: రెండేళ్లు ఎల్. విజయలక్ష్మి నర్తకిగా వుండినది. ఇప్పుడెవరు?

జ. పెద్దక్కయ్యలో జ్యోతిలక్ష్మిని చూడలేదా! మరెవరో వస్తారు, నాలుగు నెలలు ఓపికపట్టండి.

సి. భారతి, నెల్లూరు

ప్ర: నేను బి. యే. తెలుగు లిటరేచర్. నాకు సినిమా రచయిత్రి కావాలనేది అభిలాష.

జ: 'లిటరేచర్' అనే మాటకు తెలుగుమాట లేదా! అగ్రహారంలో 'సినిమా రచన' వున్నదా! తెలుగు బి. ఎ., రచయితకు ఒక అర్థంకాదు! అందుకనే తెలుగు సినీ రచయితకు

ఇ. టి. రామారావు, కావలి

ప్ర: ఈ సంవత్సరం ప్రపంచ సుందరి పోటీకి భారతదేశం ఎవరిని పంపలేదా!

జ: ఈ సుందరమ్మలు పీకుమేకై కూర్చుంటారని ప్రభుత్వభయం ఈసారి మరో కాపిడ నెగ్గి, డైనావెళ్ళి, మావోతో వరపాలాడకా సనవచ్చు. ముందు జాగ్రత్త!

సి. హెచ్. చలమయ్య, ఐచ్చి

ప్ర: సతి, నిజాయితిగా బ్రతికే వ్యక్తిని దేవుడు ఎప్పటికైనా కటాక్షించడంలేదని నా నమ్మకం.

జ: దేవుడు కటాక్షిస్తాడు నిజమేనండి, మనం బ్రతుకుతూంది దేవలోకంలో కాదేమరి!

ఎం.ఎ.సుబహాన్, సూళూరుపేట

ప్ర: 'అర్ధరాత్రి' నిర్మాణం విరమించారా?

జ: లేదే! పూర్తి కావచ్చింది, ఒకటి రెండు రీళ్లలో అయిపోతుంది.

సో. శం. రా—

ప్ర: ఇండియాలో నటీమణులు ప్రపంచ సుందరి పోటీలో పాల్గొనరెందుకే?

జ: ప్రపంచ సుందరులే నటీమణులు కావడానికి ప్రయత్నిస్తున్నందున.

దుర్గా వరప్రసాద్, నెల్లూరు

ప్ర: మద్రాసులో మీరుతప్ప నాకు అప్తులు, మిత్రులు ఎవరులేరు. ఎప్పుడైనావస్తే ఆదరిస్తారా?

జ: ఖాంప్లు... అతిథిగా వచ్చినవారిని ఆదరించనా! ఎందుకా అనుమానం?

జి. చెంచయ్య, నెల్లూరు

ప్ర: నేను కార్డులో ప్రశ్న మొదలుపెట్టగానే కరెంటు పోయింది. కారణం!

జ: దశావతారాలలో మీరు రాసే ప్రశ్నలు చూడలేక, ఖల్కు వినుగువుట్టి వుంటుంది.

ప్రశ్నలు పంపవలసిన చిరునామా

★

Zamin Ryot - Cinema Correspondent,
12 B-Subba Reddy St.,
MADRAS-33.

దయచేసి అడ్రసు ఇంగ్లీషులో వ్రాయు ప్రార్థన

*ప్రశ్నలను నెల్లూరుకుపంపరాదు.

మద్రాసులో మీకు
నెల్లూరు నాజూకుతనం.

శ్రీ ద్వారకా

(లాడ్జింగ్ హౌస్)

46/6, కెథడ్రల్‌రోడ్డు – మద్రాసు-6

(మద్రాసు మ్యూజిక్ అకాడమీ దగ్గరే)

ఫోన్ : 81944

భవదీయుడు

మీ నెల్లూరువాడు

కేతిరెడ్డి అదిశేషారెడ్డి.

ప్రకటన

నా తాలూకు ఆస్తిని, నా చెల్లెలు మడియాల వనమ్మ, ఆమె కుమారులు మడియాల శంకరయ్య - బలరామయ్యలు వక్ర వాక్యముతో వృద్ధుడనైన నన్ను నిర్బంధములో వుంచి మోసవిధముగాను, బలవంతముగాను, అక్రమముగాను నా వలన ఒక సెటిల్‌మెంటు పత్రమును 27-10-67 తేదిన వ్రాయించుకొన్నట్లు నేను వారి నిర్బంధమునుంచి విడుదల అయినతర్వాత తెలిసికొని సదరు పత్రమును రద్దు పరుస్తూ 15-12-67 తేదిన రద్దుపత్రం (Revocation Deed) ను వ్రాయించి రిజిష్టరు చేయించియున్నాను. సదరు ఆస్తి యావత్తు నా స్వాధీనంలోనే వున్నది. సెటిల్‌మెంటు పత్రము చెల్లతగినది కానందున అమలులోకి రాలేదు మడియాల వనమ్మ వగైరాలకు యెట్టి హక్కులుసులేవు. నా ఆస్తిని గురించి మడియాల వనమ్మ వగైరాలవలన లోకులు మోసపోకుండుటకై ఈ ప్రకటన చేయబడినది.

ఇట్లు,
శెట్టిపల్లి సీనయ్య,
బుచ్చిరెడ్డిపాళెం, 18-12-1967.

నోటీసు

రాపూరు తాలూకా, ప్రస్తుతం రాపూరు కాపురస్తుడు కల్యాణం చెంచుసుబ్బయ్యకు తరపున యివ్వబడిన నోటీసు సదరు చెంచుసుబ్బయ్యకు అతని మాతామహి రావిప్రోలు నరసమ్మవల్ల రిజిష్టరు వీలునామాద్వారా రాపూరుతాలూకా, మర్లపూడి మజరా, ఈదుఃఖండ్రిగలో ¼ భాగం భూములు సంక్రమించింది, సదరు చెంచుసుబ్బయ్య హక్కుకలిగి అతని స్వాధీనానుభవములో వుంటూయున్నది. సదరు భూములందు సదరు చెంచుసుబ్బయ్య పినతండ్రియైన కల్యాణం వెంకటసుబ్బయ్యకు గాని, అతని పినతండ్రి సోదరులు కల్యాణం చెంచురామచంద్రయ్య, అ. గున్నయ్యగారలకు యేలాటి హక్కుగాని, అనుభవముగాని లేదు. అయినప్పటికిని వారు సదరు భూములను అక్రమముగా యితరులకు విక్రయించ వలెనని ప్రయత్నించుచున్నారు. అట్టి విక్రయములు ఎంతమాత్రం చెల్లనేరవు. సదరు విక్రయందార్లమీదనూ, కొనుగోలుదార్లమీదనూ మా కక్షిదారుడు అట్టి విక్రయములు జరిగిన యెడల తగు చర్య పుచ్చుకొంటాడని, యిందుమూలకముగా తెలుపడమయినది.

—పి. ఆదినారాయణమూర్తి,
ప్లీడరు, 19-12-67.

కోవూరు డి॥ ము॥ కోర్టులో

E. P. 9 of 67. O. S. 127 of 55.

శ్రీ అల్లూరు చెన్నకేశవస్వామివారి దేవస్థానము —వాదులు.

(1) బత్తిన కమలమ్మ (2) మల్లిరెడ్డి కాంతమ్మ వగైరాలు —ప్రతివాదులు.

ఇందువల్ల యావన్మందికి తెలుపడమేమనగా:- ఈ నెంబరున క్రింది షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టులో 8-1-68 తేదిన పగలు 10 గంటలకు బహిరంగ వేలము వేయుదురు. గాన పాటదారులు యావన్మంది పాటలు పెట్టుకొనేది.

షెడ్యూలు:- నెల్లూరు రి. డి. ఇలాకా, అల్లూరు సబ్‌రిజిష్ట్రారులో చేరిన అల్లూరు గ్రామంలో ప్రతివాదులకు స్వాధీన అనుభవము గల స్థిరాస్తి షెడ్యూలు వివరము:- నెం. 39 రు పట్టా దాఖలా కోరుమాగాణి సర్వే నెం. 262 రు, య 3-54 సెంట్లు, నెం. 39 రు పట్టా దాఖలా కోరుమాగాణి సర్వే నెం. 263 రు, య 2-93 సెంట్లు. కల్లు:- య 6-47 ట్లులో మాగాణిభూమి. సర్కారుపాట రూ. 25,000/- లు.

—యస్. ఎల్. వి రమణారెడ్డి,
అడ్వకేటు - కావలి.

విశాఖ ఎరువులఫ్యాక్టరీ

(4 వ పేజీకొరవ)

వుత్పత్తి చేస్తుంది. నాఫ్తా, సల్ఫర్ (గంధకం) ఫాస్ఫేట్ రాక్ - యిందుకు కావల్సిన ముడిపదార్థాలు.

ఇందులో 'నాఫ్తా' - దగ్గర్లోనేవుండే కాల్టెక్స్ నూనె శుద్ధికర్మాగారంనుంచి లభిస్తుంది. (ఏటా 88,000 టన్నుల నాఫ్తా కావల్సివుందట). ఇక విశాఖపట్నం రేవు ద్వారా ఏటా 73 వేల టన్నుల సల్ఫర్, 2 లక్షలా 35 వేల టన్నుల ఫాస్ఫేట్ రాక్ దిగుమతి అవుతుంటుంది. సరే, నీరు, విద్యుచ్ఛక్తి నిరంతరాయంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సరఫరా చేయుస్తుంది. ఈ దిగుమతి-ఎగుమతులకుగాను కోరమండల్ కంపెనీవారే విశాఖపట్నం హార్బరులో ప్రత్యేకంగా ఒక 'బర్త్'ను కట్టుకొన్నారు-హార్బరువార్ని నమ్ముకుంటే కాదనుకున్నారేమో!

ఈ ఫ్యాక్టరీ నిర్మాణమప్పుడు వొక గమ్మత్తు జరిగింది. 225 టన్నుల రియాక్టర్ వొకదాన్ని యీ ఫ్యాక్టరీలో అమర్చవల్సివచ్చింది. ఇంత పెద్దదాన్ని పైకి ఎత్తించే, 'క్రేన్' విశాఖపట్నం హార్బరులో లేదు. షిప్‌లోనే 'క్రేన్' వుండే వొక నౌక దీన్ని విశాఖపట్నం హార్బరులో దించింది. అట్లా అదిరంగా ఆ రియాక్టరును దించి 'రోలర్స్' పైన అమర్చడం జరిగింది. అలనాడు ఈజిప్టు రాతిగుట్టలనుండి పిరమిడ్ల నిర్మాణానికి రాతిబండల్ని తీసుకొనిపోయినట్లుగా—ఈ రియాక్టరును రోలర్స్‌మీదనుండి 2½ మైళ్ళు వందలాది కార్మికులు దీన్ని నెట్టుకొంటూ ప్రాజక్టు స్థలానికి తీసుకొనిపోవలసి వచ్చింది. దీనికి రెండువారాలు పట్టిందట.

ప్రాజక్టు నిర్మాణ సందర్భంగా దాదాపు 4-5 వేలమంది కార్మికులకు పని దొరికింది. 1961 మార్చిలో లైసెన్సువస్తే 1967 దాకా యీ ప్రాజక్టు నిర్మాణం సాగింది. ఈ ఫ్యాక్టరీలో ప్రస్తుతం 700 మంది దాకా భారతీయులు - ఇందులో ఎక్కువభాగం ఆంధ్రులేనట-పనిచేస్తున్నారు, అనేకానేక వుద్యోగాల్లో. అయితే పైవుద్యోగాల్లోఅంతా అమెరికన్లు, ఇతరులు పనిచేస్తున్నారనుకోండి. ఇంకో నాలుగైదు సంవత్సరాలకు కేవలం యిద్దరంటే యిద్దరు అమెరికన్లు మాత్రమేవుండి, మిగతా అజమాయిషీ అంతా ఇండియన్లకే వదుల్తారట.

దాదాపు 30 మెగావాట్ల కరెంటు-నిరవధికంగా సప్లయి అవుతూవుండాల్సిందేనట. ఒక రెండుగంటలసేపు కరెంటు ఫెయిలయిందంటే కొన్నిరోజులపని ఆగిపోతుందట-కొన్ని లక్షల నష్టం సంభవిస్తుందట. మాచ్‌ఖండ్‌నుంచి, ఎగువ సీలేరునుంచి కరెంటు సప్లయిచేయాలని ఆంధ్రప్రభుత్వం నిర్ణయం తీసుకొన్నది. ఇందులో వొకటే యిప్పటికి పూర్తయింది. గాలికొడితే, చినుకు వానకురిస్తే నిలిచిపోయే మన ఆంధ్ర కరెంటు యీ ఎరువుల ఫ్యాక్టరీని యిబ్బంది పెట్టదనే భావిస్తాము.

ఇప్పుడు ఈ ఫ్యాక్టరీలో తయారయ్యే అమ్మోనియం ఫాస్ఫేట్, యూరియా ఎరువుల్ని వాడినందువల్ల మన పొలాల్లోవుండే పొటాష్ ప్రమాణం తగ్గిపోవచ్చుగనుక; ఇంక కొన్నాళ్లకు యీ ఫ్యాక్టరీలో తయారయ్యే ఎరువుల్లోనే పొటాష్‌ను కలిపే యంత్రపరికరంకూడా అమర్చబడివున్నదట.

ఏమైతేనేం; యీ వొక్క ఎరువుల ఫ్యాక్టరీయే ఆంధ్రప్రదేశ్ అవసరానికి సరిపోదు. యిట్లాంటివి యిక 15 ఫ్యాక్టరీలైనా కావలసివుంటుంది. మన ఆంధ్రప్రదేశ్‌కు యిప్పుడే 12 లక్షల టన్నుల ఎరువు కావలసివుంది. ఇంకా నాగార్జునసాగర్ వగైరాలు పూర్తయితే 30 లక్షల టన్నుల ద్వారా కావలసివుంటుంది.

> **ఈ ఎరువుల ఫ్యాక్టరీ-బకాసురుని ఆహారం!**
>
> 48 కోట్లు ఖరీదైన ఈ ఎరువుల ఫ్యాక్టరీలో తయారయ్యే ఎరువులను బస్తాల్లో కట్టి గోడవున్‌లో భద్ర పర్చేదానికి సంవత్సరానికి 1 కోటి బస్తాలు కావల్సివుందట. ఈబస్తాల ఖరీదే సంవత్సరానికి 26 లక్షల రూపాయలవుతుందట.
>
> తర్వాత ఈ ఎరువును వివిధ ప్రాంతాలకు చేరవేయడానికిరోజుకు 40 రైల్వే వ్యాగన్లయినా కావల్సివుంటుందట. ఇదిగాక మరికొన్ని వందల లారీలు కావల్సివుంది.
>
> ఇక ఫ్యాక్టరీ ముడిపదార్థాలు! ప్రక్కనేవున్న కాల్టెక్సు నుండి సంవత్సరానికి 88 వేల టన్నుల నాఫ్తా కావల్సివుంది; ఇక ఏటా 73 వేల టన్నుల గంధకం; 2 లక్షలా 30 వేల టన్నుల ఫాస్ఫేట్ రాక్ దిగుమతి అవుతూవుండాలి. సరే యిక రోజుకు కొన్నివేల గ్యాలన్ల నీరు, కొన్నివేలయూనిట్ల కరెంటు కావాలి గదా!

ముందు 30 కోట్లవుతుందనుకున్న యీ ఫ్యాక్టరీ యిప్పటికే 48 కోట్లకు పెరిగింది-డివాల్యుయేషన్; యింపోర్టు డ్యూటీల పుణ్యంగా. ఈ 15 ఫ్యాక్టరీలు రావాలంటే యింకెన్ని వందలకోట్లు కావాల్నో కదా! ఆరోజు ముందున్నదనే అనుకొందాం.

ఈ విశాఖ ఎరువులఫ్యాక్టరీవల్ల దీనికి అనుబంధంగా యిందులోవచ్చే వేస్టుల నుండి మరికొన్ని ఫ్యాక్టరీలు, పరిశ్రమలు ఏర్పడేదానికి అవకాశంవుంది. ఇందులో వచ్చే బై ప్రాడక్టులతో వొక చిన్నసైజు సిమెంటు ఫ్యాక్టరీ బ్రతుకుతుంది. చిన్నసైజు ప్లాస్టిక్స్ పరిశ్రమ; పానీయాల పరిశ్రమ (Soft Drinks Industry) ప్రారంభించవచ్చు. ఇక జనపనార గోతాం సంచులు తయారుచేసే ఫ్యాక్టరీ-2 కోట్ల ఫ్యాక్టరీ వొకటి సులభంగా బ్రతుకుతుంది.

ఈమాత్రం దూరదృష్టితో వ్యవహరించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆ పరిశ్రమలకు పునాది కల్గించగల్గుతుందనే భావిస్తాము.

చిత్ర జగత్

(9 వ పేజీ కొరవ)

వచ్చినందుకు మద్రాసు సినీ పరిశ్రమ ఆయనను సన్మానించింది. మంత్రి శ్రీ కరుణానిధి ఇలా ప్రశంసించారు.

'మదర్ ఇండియా'తో సునీల్ సమర్థుడైన నటుడుగా నిరూపణ అయింది. అదృష్టవశాత్తు అభినేత్రి భార్య అయింది. గ్రాండ్‌ప్రిక్స్ బహుమతితో సునీల్ మదర్ ఇండియాకు చేయదగ్గ సేవచేశాడు.

మనది అంటే చిన్నచూపు. దేశంలో ఖ్యాతిరావాలంటే, ఆది విదేశీముద్రలు వేసుకోవాలి. ముందుగా విదేశీయులు ప్రశంసిస్తే మనవారు విధిగా ప్రశంసిస్తారు. దేశంలో బహుమతులు రాకపోవచ్చు. కానీ 'యాదియే' అంతర్జాతీయ బహుమతి పుచ్చుకున్నది. మంచిచిత్రాలు తీస్తే జనం హర్షిస్తారు.

"ఒక నటునితో సినిమా అంటే అర్థం కాదు. అది అర్థికంగా అవజయం పొందింది. మనవారు ఆదరించలేదు. పైవారు ఆదరించారు. వారు ఆదరించడమే కాదు, బహుమతి యిచ్చారు.

రవిచంద్ర ఆర్ట్ పిక్చర్స్

ఇంకా పేరుపెట్టని 'రవిచంద్ర ఆర్ట్ పిక్చర్స్' వారి సాంఘికానికి యిటీవల విజయాగార్డెన్స్‌లో ఎం. సత్యం, వాసంతి పాడిన యుగళగీతం రికార్డుచేశారు. ఈ పాట కొసరాజు వ్రాశారు. శ్రీ చలపతిరావు సంగీతం సమకూర్చారు. పద్మనాభం, గీతాంజలి పై యిది చిత్రీకరిస్తారు.

చిత్రంలో నాగేశ్వరరావు, రాజశ్రీ, కాంతారావు, విజయనిర్మల, రేలంగి, ప్రభాకర్ రెడ్డి, సూర్యకాంతం నటిస్తున్నారు. హైదరాబాదు సారథిలో నిర్మాణం సాగుతోంది. డైరెక్టర్: సి. ఎస్. రావు.

సినిమా పోస్టర్లపై పేడపూసినందుకు శిక్ష

గోడలకు అంటించిన సినిమా పోస్టర్లపై పేడపూసినందుకు, నలుగురు కుర్రాళ్లను హైదరాబాదునగర మేజిస్ట్రేట్ శిక్షించారు ఒక్కొక్కరికి అయిదేసి రూపాయల జరిమానా విధించారు.

"పాప కోసం' దోపిడి దొంగలు

విజయ, సురేష్ కంబైన్స్ వారి 'పాప కోసం' వాహినిలో తయారవుతోంది. దోపిడిదొంగల కథయిది. ఇందులో ఒక కుటుంబాన్ని ముగ్గురు దోచుకుంటారు. ముగ్గురిలో ఒకరు హిందువు, ఒకరు క్రైస్తవుడు, ఒకడు ముస్లిం. ఇంట్లో భార్యాభర్తలను చంపి, సొమ్మును, ఒక పసిపాపను తీసుకువెడతారు. పాపకు జబ్బు చేస్తుంది, తలిదండ్రులకోసం కలవరిస్తుంది. ఆ దొంగలు ఒక నర్సును సంపాదించి, బిడ్డ సంరక్షణబాధ్యత అప్పగిస్తారు. కానీ లాభంలేక పోయింది. ఫామిలీ డాక్టర్ మందిస్తే ఆ బిడ్డ బ్రతుకుతుందని నర్సు చెబుతుంది. ఆ దొంగలు పట్టుబడేటట్లయితే ఆ బిడ్డకు చికిత్సచేస్తానని డాక్టరుచెబుతాడు (ఇది సినిమా కోసం)

వినోబాభావే శరణు వేడుకోమని, వారికి శిక్ష పడదని డాక్టరు హితవు చెబుతాడు. పాపకోసం, దొంగలు పట్టుబడడానికి అంగీకరిస్తారు.

ముగ్గురు దొంగలుగా- త్యాగరాజన్, సత్యనారాయణ, రామదాసు నటించారు. జగ్గయ్య డాక్టరు, దేవిక నర్సు. రాణి, బేబి.

చక్కనికథ. బాగాతీస్తే మంచి చిత్రం కాగలదు. డైరెక్టరు కొత్తవాడు- టి. వి. ఆర్. శేషగిరిరావు.

ప్రేమకోసం

జపాన్‌లో 17 సంవత్సరాల కుర్రాణ్ణి పోలీసులు అరెస్టుచేశారు. అతడు అప్పటికే ఒకహత్య, దొంగతనం చేశాడు. హత్యకు రిహార్సల్ చేస్తూ, ఒంటరిగా, దారినపోతున్న ఒక యువతిని కత్తితోకొట్టి చంపేశాడు. అతను సోనోఫాన్ క్లబ్ సభ్యుడు. ప్రముఖ సేవక్యగాయని సోనోను చంపాలని అతను రిహార్సల్ వేశాడు. అసలు చంపడానికి కారణం, ఆమెను ప్రేమించాడు. ఆమె తనను ఈ జన్మలో పెళ్లాడదని నిర్ణయించుకుని, ఈ అఘాయిత్యానికి పూనుకుని బజారులో రిహార్సల్ ప్రారంభించాడు.

కనిపించని వ్యాధి

ఆస్ట్రేలియానటి క్రిస్టినాకాఫ్‌మన్ (23) తనభర్త నటుడు టోనీకర్టిస్ (41) మానసికంగా వేధిస్తున్నాడన్న సాకుతో, విడాకులకు ప్రయత్నిస్తోంది. ఈ నటీనటులకు యిద్దరు పిల్లలు.

మద్రాసులో అందాలపోటీ

అఖిలభారతస్థాయిలో మద్రాసులో సౌందర్యపోటీ జరుగుతుంది. ఈ పోటీకి రాజ్‌కపూర్, దేవ్‌ఆనంద్, సునీల్‌దత్, ఒక మద్రాసు ఫిలిం డైరెక్టర్, న్యాయనిర్ణేతలుగా వ్యవహరిస్తారు. జనవరిలో జరిగే అంతర్జాతీయ పారిశ్రామిక ప్రదర్శన సందర్భంలో ఈపోటీ జరుగుతుంది.

అంతములేని ఈ భువనమంత సినీరమ పాంథశాల

మద్రాసులోని అమెరికా ప్రచారశాల 'రసన' ఏర్పాటుచేసిన సదస్సులో 'సినిమా- కళ- ప్రచారం' పై జరిగిన చర్చకు అమెరికా రచయిత, సినిమా విమర్శకుడు డొనాల్డ్ రిచీ అధ్యక్షత వహించగా; నిర్మాత, దర్శకుడు మృణాల్‌సేన్; కథకుడు, నటుడు, దర్శకుడు ఎన్. భట్టాచార్య, బి. ఎన్. రెడ్డి, నిర్మల్ ఘోష్ పాల్గొన్నారు. వారి అభిప్రాయాలను చదవండి-

మృణాల్ సేన్:

సినిమా కళా రూపానికి ఇదమిద్ధమైన హద్దులులేవన్నది నిర్వివాదం. కొన్ని కళా సాంప్రదాయాలను అనుసరిస్తాం. ఉన్న సంపత్తిని, సాధనసంపత్తి పరిమితులు ఏర్పరిచాయి. సృజనాత్మక వ్యక్తిని వెలయించడానికి పరికరాలు.

భౌతికమైన వాస్తవాలు తెరకెక్క నవసరం లేదు. ఆ భ్రమ కలిగించవచ్చు, భావనచేసిన కలిగించగలది వాస్తవవతి రూపమే అది కళగా రాణిస్తుంది.

భట్టాచార్య:

సినిమా కళారూపమే. అది వ్యాపార సాధనంకూడా. ప్రతిచిత్రాన్ని కళాఖండం అనలేం. ఒక చిత్రరవు, ఒకపద్యం, పాట, అలా అనిపించవచ్చు. కాని సినిమా అలా కాదు. సినిమా పరిశ్రమ కేవలం కళకాదు. కళలో మానవమేధస్సు కనిపిస్తుంది... అంతవరకు చూస్తే సినిమాకళయే. దీని వెనకనున్న మూర్తి డైరెక్టరు. జనం మెచ్చునిచిత్రం తీస్తే, ఆ నేరం దర్శకునిదే. ప్రజల ప్రమాణాలను శంకించ నవసరం లేదు. చిత్రం కళాత్మకంగావుంటే, జనం మెచ్చకుండా వుండకూడదు. జనానికెవన్నే విధంగా, కళాప్రమాణాలను నిలబెట్టవలసిన బాధ్యత దర్శకునిది. అంతేగాని కళాఖండాలు వేరు, వ్యాపారచిత్రాలువేరుకాదు.

బి. ఎన్. రెడ్డి:

చిత్రాలలో కళ యిది అని ఎలా చెప్పడం? ఇదీ వ్యాపారం. జనానికి కావలసిన వస్తువు అంగడిలో వుండాలి. సినిమా నిర్మాణం బిజినెస్ అయింది. కళాకారులు సాంకేతిక సిబ్బందికలిసి చిత్రవిజయానికి సహకరిస్తారు... అయితే అదే నేడు గొప్ప కళారూపం.. సినిమా అన్ని కళల సమగ్ర రూపం... ఒకనటుడు సృష్టించిందికాదు అది కళాఖండం కాదనరాదు. అయితే కళావిలువలను కాదనరాదు. అయితే కళావిలువలను కాదుచేయకుండా వ్యాపారదృష్టిలో సినిమాలు తీయడమే బాధగావుంది. కళాకారులకు వుచితస్థానంయిస్తే, వారి ప్రజ్ఞాపాటవాలు ప్రదర్శిస్తారు.

ఘోష్

చిత్రాలలో కళాఖండాలు వేరు, వ్యాపార చిత్రాలు వేరుకావాలి. సినిమా వ్యాపారం అయిపోయింది. లాభాలపైననే దృష్టిమళ్లింది. సినిమాలో సౌందర్యం, జీవితసత్యం వున్నాయి. కనుక వాటి అవసరం సమాజానికున్నది. అది మనిషిలో ఆశ రేకెత్తించాలి. అయితే జీవితంలో నిద్రాణమైవున్న కళద్వారా అది ప్రస్ఫుటం కావాలి.

కావలి సబ్ జడ్జివారి కోర్టులో

S. C. No. 210 of 1967.

పుచ్చలపల్లి వెంకట్రామిరెడ్డి —వాది.

పుట్టంరెడ్డి రామిరెడ్డి —ప్రతివాది.

ప్రతివాది అనువారికి:- వాది ఈ నెంబరున సివైన ప్రానోటుబాకీకి దావావేసియున్నందుకు నీకు నోటీసుమిత్తం 19-1-68 తేదికి వాయిదా వేయబడి వున్నది. గనుక యిందువిషయమై నీకుగల ఆక్షేపణలు సదరు వాయిదారోజు పై కోర్టుకు హాజరై తెలుపుకోవలయును.

—వి. రమణారెడ్డి - వాదిఅడ్వకేటు.

పల్లెల వార్తావళి

(5 వ పేజీకొరవ)

కూడ విషయమే మీకు ఆశ్చర్యంగావుంటే, మా విషయం ఇంకెంత ఆశ్చర్యం కల్గి స్తుందో గదా!"

దీనిమీద మా వ్యాఖ్య ఏమీ లేదు గాని; సబ్‌రిజిస్ట్రార్లు ఈ దీర్ఘవ్యాధికి చికిత్స చేసే వారు లేనేలేరా అని ప్రశ్నించవలసి వస్తున్నది.

చిట్టమూరు గోడు

ఒక ఎస్. ఎస్. ఎల్. సి. విద్యార్థి గోడు గోడుమని వాపోతున్నాడు–

"నేను చెన్నూరుపాళెంలో రెండేళ్ల ఫెయిల్ అయ్యాను. ఇక ఎక్కడచేరడమా అని దిక్కుతోచని స్థితిలో క్రొత్తగా పెట్టిన చిట్టమూరులో అయితే సీటు దొరుకుతుం దని ఎవరోచెప్తే, వచ్చాను. హెడ్మాష్టరు గారు నియామకం కాలేదు. అసిస్టెంటు ఇన్‌చార్జిలో వుంటినారు. స్కూలుకుపోతే చేర్చుకోనని తరిమారు. ఒంటరిగా వుండే టప్పుడు రామకుపోయి దర్శించాను, సీటు పొందడానికి పాస్ కావడానికి మం త్రోపదేశం చేశారు. వారు చెప్పినట్లే గొడ్డు గోద అమ్మి పవ్వవత్రి తెచ్చి అర్పించాను. సీటు యిచ్చారు. నా సమస్య తీరిందిగదా అని సంతోషించాను. వారం రోజులకల్లా హెడ్మాష్టరు నియామకం జరిగింది. ఆయనొచ్చి చేరీచేరడంతోనే నన్నువంపించే శాడు. ఇదేమిటయ్యా అని నాకు మంత్రోప దేశం చేసిన మహానుభావుణ్ణి పోయి అడి గాను. నన్నేం చెయ్యమంటావు అని మొహం తేలవేశాడు. ఊరికి తిరిగి పోవ డానికి నాకు ముఖంచెల్లక తిరుగు తున్నాను."

–ఇదీ ఆ విద్యార్థి గోడు: జూన్ ఆఖ రులోగాని, జులై మొదట్లోగాని టి. ప్రభా కర్ అనే విద్యార్థి అచ్చట ఎస్. ఎస్. ఎల్. సి. లో చేరాడా? ఆ సమయంలో పి. పార్థసారధి అనే టీచరు వుంటినాడా? ఈగోడు యధార్థమేమిటో టి. వ. విచా రిస్తుందా?

ఇందుకూరుపేట ఎన్నిక

రూరల్ బ్యాంకుకు ఏడుగురు డైరెక్టర్లు పోటీలేకుండా ఎన్నికైనారు. వై. వి. రెడ్డి, గునుపాటి సుబ్బరామరెడ్డి, బొన్నలగడ్డ నరసింహరావు, కూకటి కోదండరామరెడ్డి, టంగుటూరు లక్ష్మీ నరసారెడ్డి బొల్లిన రామకృష్ణమనాయుడు, పెనుబల్లి రామకృష్ణయ్యనాయుడు– వీరూ ఎన్నికైనవారు.

ఇందుకూరుపేట కరణం శ్రీ సుబ్బ రావు నామినేషన్ విత్‌డ్రా చేసుకోకుండా వుంటే పోటీ అనివార్యమై వుండేదికాని, వారు వుపసంహరించుకున్నారు.

—ఒ. వి.

ఇనమడుగు ఎన్నిక

ఇందుకూరుపేట ఎన్నిక సందడి చప్పుడులేకుండా జరిగిపోతే, ఇనమడుగు రూరల్‌బ్యాంకు ఎన్నిక వేడివేడిగా జరి గింది. అఖరుకు దేవళ్లరామిరెడ్డి – ముంగ మూరు బలరామరెడ్డి వర్గం గెల్చింది; ప్రస్తుత అధ్యక్షుడు చెట్టి గోపాలకృష్ణారెడ్డి వర్గం ఓడిపోయింది.

గెల్చిన డైరెక్టర్లు: ముంగమూరు రాధా కృష్ణారెడ్డి, కొండ్లపూడి వెంకురెడ్డి, మారం రెడ్డి రామిరెడ్డి, సోమంతుల శేషురెడ్డి, వముజాల కృష్ణయ్య.

ఎందులోనైనా మార్పు మేలును కూర్చ గలిగేదైతే వాగవపనిలేదుగదా. —ఒ. వి.

కాంచెరువు యువకులు

గ్రామంలోని యువకులు శ్రీ మంద లవు కొండయ్య అధ్యక్షతన సమావేశమై యువజన సంఘాన్ని నిర్మించుకున్నారు. వి. లక్ష్మయ్య అధ్యక్షుడు. వి. చిన వెంగయ్య ఉపాధ్యక్షుడు, వి. నాగయ్య కార్యదర్శి. డి. వెంకటేశ్వర్లు సహాయ కార్యదర్శి వి. నారయ్య కోశాధికారి. సభలో శ్రీ టి. వెంకటరామయ్య, శ్రీ ఎం. కొండ య్యగార్లు మాట్లాడారు. ఎం. రామయ్య గారి వందనాలతో సభ ముగిసింది.

ఉచ్చి హైస్కూలు

ఏ యూనివర్సిటీ భవనమా అనిపించే టటు భూరి భవనం కలిగిన టి. వ. హైస్కూలులో మధ్యాహ్నంపూట పిల్లలు భోజనం చేయుటకు వసతి లేకపోవడం ఎంతలోటో గమనించారా? ఉండేగదుల్లో ఒకదానిని దీనికి ప్రత్యేకించవచ్చునా; లేక దాత దొడ్ల లక్ష్మినరసారెడ్డిగారే ఒక చిన్న భోజనగృహాన్ని కట్టించి యివ్వడమో జర గడం కోరదగిందిగదా! —శర్మ

ఉచ్చిటీచర్లు

సమితి ప్రాథమికోపాధ్యాయుల సమా వేశం గత 25 తేది శ్రీ ఎం. రాఘవేంద్ర రావు అధ్యక్షతన జరిగింది. ప్రధాన కార్య దర్శి శ్రీ ఎం. రాధాకృష్ణయ్య నేటి–రేపటి కర్తవ్యాలనుగూర్చి ప్రసంగించారట. జె. రామకృష్ణయ్యగారు ప్రతిపాదించిన తీర్మా నాలు ఆమోదింపబడ్డాయట. ఉద్యోగ విర మణ వయస్సును 60 పేండ్లకు పొడిగించ వలసిందిగా 'డిమాండు' చేస్తూ, ఎజా. డి కృష్ణరావు 'చెత్త' రిపోర్టును రద్దుచేస్తూ, కొఠారి కమిషన్ సిఫార్సులను సంఘ సూచనలతో అమలు జరుపవలసిందిగా కోరుతూ తీర్మానించారట. ఎలక్షన్ లీవుల మంజూరు, వెయిటేజి, సీనియారిటీ వగైరా సమస్యలకు సంబంధించికూడా తీర్మానాలు గావించబడినవి.

కోర్కెలు కోరడం బాగనేవుందిగాని, 'డిమాండు', 'చెత్త' వంటి బజర్దస్తీమాటలు వృత్తుత్వోద్యోగులైన ఉపాధ్యాయులు వాడడం ఏమాత్రం బాగలేదండి!

మంత్రి నారాయణరెడ్డి

(5 వ పేజీ కొరవ)

ప్రభుత్వస్థితి కటకటగానే వుంటుందన్నారు. కొత్తపనులు వేటికీ ప్రభుత్వంవద్దిక డబ్బు లేదన్నారు. భవనాలు, రోడ్లు వగైరా స్కీములుండవన్నారు. 1969 లో చతుర్థ పంచవర్ష ప్రణాళిక ప్రారంభం కాబో తుందిగనుక అప్పటిదాకా ఓపిక పట్టి కూర్చోనుండమన్నారు.

తర్వాత కోవూరు పంచాయతీ కార్యా లయ భవనానికి మంత్రిగారు ప్రారంభో త్సవం చేశారు. ఎప్పుడో 1956 లో శంకుస్థాపన చేయబడిన యీపంచాయతీ కార్యా లయ భవనాన్ని యిప్పటికైనా పూర్తి చేసుకోగలిగారు కోవూరు పంచాయతీ వారు! పంచాయతీకి సంవత్సరానికి 80 వేల రూపాయలదాకా ఆదాయం వుంటే ఉద్యోగస్తుల జీతాలక్రిందనే 60, 70 వేల దాకాఖర్చవుతున్నదట. ఇదీ ఆ పంచాయతీ పరిస్థితి!

ఈ పంచాయతీ సభలో అందరూ తగులుకున్నారు మంత్రిగార్ని. కోవూరు మంచినీటి పథకం ఏమైంది?– అని. అరు లక్షలకు కోవూరు మంచినీటిస్కీము తయా రైనాకూడా యింతదాకా అతీగతీ లేదేమి అని అడిగారు.

మంత్రిగారు పాపం ఏం సమాధానం చెప్తారు! వచ్చే బడ్జెట్లో వస్తుందని హామీ యిస్తున్నాను– అని తప్పుకున్నారు. ఈ సంవత్సరం రాష్ట్రమొత్తంమీదనే మంచి నీటి స్కీములకుగాను 25 లక్షలేనట శాంక్షన్ అయింది. 2 లక్షలైనా కోవూ రుకు ఇప్పించాలనుకున్నారటగాని సాధ్య పడలేదట. కోవూరువారు ఒకటి రెండు లక్షలైనా పోగుచేసియిస్తే వచ్చే బడ్జెట్‌లో చేర్చవచ్చునంటున్నారు. వచ్చేబడ్జెటంటే ఎన్నటి కొచ్చే బడ్జెటోగదా!

శ్రీ బెజవాడ పాపిరెడ్డి మాట్లాడుతూ– పంచాయతీలు సమితులమీద; సమితులు పరిషత్తుమీద; పరిషత్తులు రాష్ట్రప్రభుత్వం మీద; రాష్ట్రాలు కేంద్రంమీద; కేంద్రం విదేశాల అప్పులమీద ఆధారపడి బ్రతికేంత వరకు మనకీ తిప్పలు తప్పవేమోనన్నారు; మనం మనమీదే ఆధారపడి; మనకైమనం పనులు చేసుకోకపోతే దేశానికి, మనకూ మోక్షంలేదేమో అన్నారు.

వేమారెడ్డి వెంకురెడ్డిగారు మాట్లాడుతూ తనను ఎం. ఎల్. ఏ. గా ఎన్నుకొన్నం దుకు కృతజ్ఞతలు చెప్పారు!

మధ్యాహ్నం కోవూరు సుందర మహల్‌లో జరిగిన విందు సమయానికి మంత్రి చెంచురామానాయుడుగారుకూడా వచ్చారు. అతర్వాతంతారాజుపాళెంవెళ్లారు. ఓవర్ హెడ్ ట్యాంకుకూడా నిర్మించుకుని డబ్బులేక అంతటితో ఆపివేసిన రాజు పాళెం మంచి పథకం దురవస్థను దర్శిం చారు మంత్రివర్యులు. ఏదో కళ్ళనీళ్ళు తుడిచే మాటలు – త్వరలోనే డబ్బు మంజూరుచేసి పూర్తయ్యేటట్లు చూస్తాం– అని చెప్పారు.

అనంతరం– తలమంచి పంచాయతీ లోని రేగడ చెలిక ప్రాథమిక పాఠశాల భవనానికి మంత్రి నాయుడుగారు ప్రారం భోత్సవం చేశారు. బిల్డింగు నిర్మాణం, పునాదులు గట్టిగానే కనపడ్డవి. కాని ఏమిటో అది పాఠశాల అంటే బాధగానే వుండింది.

రేగడచెలిక ప్రాంతంలో అటవీ శాఖలో చేరిన షుమారు 500 ఎకరాలు వ్యవసాయనిమిత్తం బీదప్రజలకిస్తే పేదైనా పంటలు పండించేదానికి అనువుగావుంటుం దని విజ్ఞప్తుల వర్షం కురిపించారు. మంత్రి చెంచురామా నాయుడుగారు సరేనన్నారు. జిల్లా శాఖాధికారులతో ఆ ప్రదేశాన్ని తనిఖీచేశారు.

రామతీర్థందగ్గిర బకింగ్‌హామ్ కాలవపై వంతెన నిర్మించేదానికి అనువైన స్థలాన్ని, రామతీర్థంనుండి పట్టపాలెంకు రస్తావేసే స్థలాన్ని మంత్రులు దర్శించారు.

—మా. వి.

పంచాంగం

శూన్య మాసము

1967 డిశంబరు 16 తేది మొదలు 1968 జనవరి 14 తేది వరకు శూన్య మాసము. ఇందు దైవకార్యములు ప్రభాత సమయమున ఆచరించవలెను. శుభ కార్యములు చేయరాదు.

మూలకార్తె

డిశంబరు 16 తేది పగలు గం 12-38ని మొదలు 29 తేది పగలు గం 1-32 ని వరకు మూలకార్తె యుండును.

డిశంబరు తిథులు

23 శని	సప్తమి	రా.	2-45 గం.వ.
24 ఆది	అష్టమి	రా.	12-37 గం.వ.
25 సోమ	నవమి	రా.	10-00 గం.వ.
26 మంగళ	దశమి	రా.	8-11 గం.వ.
27 బుధ	ఏకాదశి	సా.	5-10 గం.వ.
28 గురు	ద్వాదశి	మ.	3-08 గం.వ.
29 శుక్ర	త్రయోదశి	మ.	12-46 గం.వ.

—నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి.

PUBLIC NOTICE

★ ★ ★

On instructions from my client Mamidi Ragaiah, resident of Mummayapalem Village, Venkatagiri Tq. Nellore Dist. I hereby inform to the public:-

"That my client's eldest son Mamidi Veeraswami Devara having been addicted to all vices, it is learnt, for the past 3 years he is executing mortgage deeds and promissory notes. It is to inform, therefore, that a charge on my client's property will not hold good even for the past or present mortgage deeds and promissory notes executed by Veeraswami Devara. The said Veeraswami Devara is married and has got two children. Further there is no necessity for him to borrow."

—Baddipudi Venugopal Reddy,
Advocate, Venkatagiri.

గుంటూరు ప్రిన్సిపల్ డిస్ట్రిక్టు మునసబు కోర్టులో

O. S. No. 768 of 1966.

E. P. No. 138 of 1967.

మక్కెన కావయ్య —డిక్రీహోల్డరు.
గద్దె అప్పయ్య — జెడ్జిమెంటు డెట్టరు.

గుంటూరు డి॥ తాడికొండ సబ్ డి॥ నెలపాడు గ్రామములోని ప్రతివాదికి సం పూర్ణ హక్కుభుక్తములు గలిగి, జప్తుకాబడి వేలము కావలసిన స్థిరాస్థి వివరము:-

(1) డి॥ నెం. 66-B రు, య 3–24 సెంట్లుకు హద్దులు:- [తూ] గుజ్జర్లపూడి సుబ్బయ్య భూమి [ద] గుజ్జర్లపూడి సుబ్బ య్య - దేవయ్యలభూమి [ప] తరిగొప్పుల సీతారామయ్యభూమి [ఉ] కామినేని వెంక ట్రామయ్య భూమి. యీ హద్దుల మధ్య య 3–24 సెంట్లు మెరకభూమి మాత్రం సర్కారుపాట రూ. 6480/- లు.

(2) డి॥ నె. 148-A రు య 1–17 ట్లు
డి॥ నె. 148-B రు య 1–09 ట్లు

—మొత్తం:- య 2–26 ట్లు

కలసివున్నందున హద్దులు:- [తూ] గుజ్జర్ల పూడి సుబ్బయ్యభూమి [ద] నాతాని వెంక టేశ్వరరావు భూమి [ప] గంగినేని హను మాయమ్మ భూమి [ఉ] డొంక. ఈహద్దుల మధ్యగల య 2–26 సెంట్లు మెరకభూమి మాత్రం సర్కారుపాట రూ. 4520/- లు.

సదరు పై ఆస్తిపైగల 2–8–60 తేది గల రూ. 1000/- లు అప్పార్టీనవు తార ట్టుకు లోబడి యాలము కావలయును. పై ఆస్తి పై కోర్టువారిచే 8-1-68 తేదిన పగలు 10 గం॥కు బహిరంగముగా వేలం వేయబడును. వేలం షరతులు వేలంరోజున పై కోర్టువారిచే తెలుసుకొనవచ్చును.

—యం. కృష్ణమోహనరావు,
డిక్రీహోల్డరు అడ్వకేటు.

బాపట్ల అడిషనల్ సబ్‌కోర్టులో

S. C. No. 217 of 1966.

వద్దిపులును పెదపిచ్చయ్య అండ్ కంపెనీ, చీరాల —వాది.
తిరువీధి పెదకోటిలింగం సాకిన - కొత్తపాలెం —ప్రతివాది.

వాది - ప్రతివాదిపై రూ. 900/- లు రాబట్టుకొనుటకు దావా దాఖలు చేసినం దుకు ప్రతివాది ఆక్షేపణలు 3-1-68 తేదిన పగలు 11 గంటలకు పై కోర్టులో హాజరై తెలియపరచు కొననిచో ప్రతివాది పరోక్షమందు తీర్మానించబడును.

—యం. వి. రామమూర్తి.
వాది అడ్వకేటు.

జమీన్ రైతు

సంవత్సరం చందా	రు. 12–00
6 మాసములకు	,, 7–00

అంతకు తక్కువకాలమునకు పంపబడదు.

నెల్లూరు జిల్లాజడ్జివారి కోర్టులో

O. P. No. 73 of 1967.

వేమా రత్నయ్యవగైరా —పిటిషనర్లు.

నెల్లూరుజిల్లా, నాయుడుపేట గ్రామస్తు లకు బహిరంగముగా తెలియ జేయడమే మనగా:- పై నెంబరున పిటిషనర్లు నాయు డుపేట గ్రామ కాపురస్తురాలైన ముద్దిడి శెట్టి సుబ్బమ్మగారి తాలూకు ఆస్తులకు సం బంధించి తమపేరటికి సక్సెషన్ సర్టిఫికెట్టు ఇప్పించవలసినదిగా కోర్టు పై నెంబరున ఈ కోర్టులో పిటిషను దాఖలుచేసినందుకు గాను పైకోర్టువారు ఇందువిషయమై ఎవరి కైనను ఏ విధమైన ఆక్షేపణలున్నయెడల తెలుపుకోవలసినదిగా పత్రరుపు చేస్తూ 6-1-68 తేదికి వాయిదావేసియున్నారు. కాబట్టి ఇందువిషయమై ఎవరికైనను ఏవిధ మైన ఆక్షేపణలున్న యెడల పై తేదిన పగలు 10 గంటలకు స్వయంగాగాని లేక వకీలుగారి ద్వారాగాని హాజరై తెలుపుకో వలసినది. లేనియెడల పరోక్షములో తీర్మా నించబడునని ఇందువల్ల బహిరంగముగా తెలియజేయడమయినది.

—వి. వీరాస్వామినాయుడు,
పిటిషనర్ల అడ్వకేటు, గూడూరు.

తెనాలి డి॥ ము॥ కోర్టులో

S. C. No. 340 of 1965.

E. P. No. 49 of 1967.

శ్రీ తమ్మన లక్ష్మీనారాయణ —వాది.
శ్రీ చంద్రమౌళి సత్యనారాయణరావు —ప్రతివాది (జెడ్జిమెంటుడెట్టరు.)

పై నెంబరులో ప్రతివాది తాలూకు దిగువ షెడ్యూలుదాఖలా స్థిరాస్తిని వాది (డిక్రీ హో. కు)కి రావలసినబాకీ వసూలు పరిచించే నిమిత్తము 12–2–1968 తేదిన పగలు 11 గంటలకు కోర్టువారి సమక్ష ములో వేలం వేయించవలసినదిగా కోర్టు వారు ఉత్తర్వు దయచేసినారుగాన కావల సినవారు సదరుతేదిన పైకోర్టులో జరుపు వేలంలో పాల్గొని పాటపెట్టుకోవచ్చునని యిందుమూలముగా అందరికి తెలియ జేయడమైనది.

షెడ్యూలు:- తెనాలి టవున్ సర్వే దాఖలా 2-వ వార్డు, 14-వ బ్లాకు టి. ఎస్. నె. 449/1 రు, య 0–69 ట్లులో సర్వే దాఖలా టి. ఎస్. నె 449/1 ఎ రు ఎ 0–28 ట్లు పూరాకు హద్దులు [తూ] ముంగమూరి నాగభూషణం వగైరాల జాయింటు గల్లీ; [ద] వరూ పూర్ణచంద్రరావు వగైరాల స్థలం; [ప] బండ్ల పుల్లయ్య స్థలం [ఉ] ఆలపాటి వెంకటకృష్ణయ్య డాబాయిల్లు, స్థలం. యిందులోని 13222 చ॥ అ॥ 1128 . 27 చతురపు మీటర్ల నివేశన స్థలం; యిందులోని 1 గట్టాడి పూరియింటితోసహా సర్కారు పాట రూ. 2000/-లు. వేలం వాయిదా 12–2–1968 తేది.

—లక్కరాజు త్రివిక్రమరావు,
డిక్రీహోల్డరుతరపు ప్లీడరు.

కావలి సబ్‌కోర్టులో

S. C. No. 147 of 1967

వేములు వెంకటేశ్వర్లు —వాది.
పొదర్తి కొండయ్యగుప్త —ప్రతివాది.

పొదర్తి కొండయ్యగుప్త అనువారికి:- ఈ నెంబరు వాది సిమీద దావావేసినందుకు నోటీసు నిమిత్తం 20–1–1968 తేదికి వాయిదా వేసియున్నది. గనుక నీకుగల ఆక్షేపణలు పునముము 10 గంటలకు తెలుపుకోవలెను.

—యం. కృష్ణమూర్తి, అడ్వకేటు.

హైదరాబాదు లేఖ

రాపూరు రాయబారం—

అభ్యర్థిత్వ సమస్య

(మొదటిపేజీకొరవ)

యంలో డాక్టర్ చెన్నారెడ్డిగారి అనుచర వర్గాన్ని వదిలివేయడంచూస్తే, ముఖ్యమంత్రి, చెన్నారెడ్డి మధ్య ఎడబాటు తధ్యంలా తోస్తున్నది. మొత్తం 46 మంది సభ్యుల్లో ఒక్క చెన్నారెడ్డిగారే వున్నారు. వారికి సన్నిహితులైన టి. హయగ్రీవాచారి లాంటివారు లేరు. చెన్నారెడ్డిగారి పేరును కూడా చివరినమయంలో అసంతృప్తివర్గం నాయకుడు పిడతల రంగారెడ్డి గట్టిగా వాదించినందుననే చేర్చారట. ప్రదేశ్ కాంగ్రెసనభ్యుల నిర్ణయంలో డాక్టర్ చెన్నారెడ్డినిర్వహించినపాత్ర బ్రహ్మానందరెడ్డిగారికి సంతృప్తిని కలిగించలేదు. అదే ఆ కా. కా. సంఘ సభ్యుల నిర్ణయంలో వ్యక్తమైందంటున్నారు విషయజ్ఞులు. జిల్లా కాంగ్రెస్ సభ్యుల ఎంపికపై ఏర్పాటుచేయబడిన వుపసంఘంలో కూడా డా. చెన్నారెడ్డిగారు లేరు.

ఇలా నిర్లక్ష్యంచేబడడం సహించేరకం కాదు డా. చెన్నారెడ్డి. ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుని ఎన్నిక సమయంలో, చెన్నారెడ్డిగారి వైఖరి బయటపడవచ్చునని ఆశించవచ్చును.

ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షపదవికి అభ్యర్థిని నిర్ణయించడంకూడా ముఖ్యమంత్రి నెదుర్కొంటున్న జటిలమైన సమస్య. కాకానిగారిని మళ్ళీ యెన్నుకోవడం తిమ్మారెడ్డి, సిద్దారెడ్డిగార్ల కంతగా యిష్టంగా లేదని తెలుస్తున్నది. వీరిద్దరూ ప్రదేశ్ కాంగ్రెస్‌ను నిర్వహించిన రోజుల్లో నిధుల నిర్వహణపట్ల కాకాని అవలంబించిన వైఖరి వీరికి నచ్చలేదట. కాకానిగారిలో లౌక్యం లోపించడంకూడా ఆయన అందరికి అంగీకారయోగ్యులు కాకపోవడానికి ఒక కారణమని చెబుతున్నారు. తిమ్మారెడ్డిగారి అభిప్రాయాన్ని మన్నించి కాకానిగారిని గాంధీభవనంనుంచితొలగించినా ఆయనకు మరోపదవిని వెదకడం కష్టమవుతుంది. ఆయన నిర్వహించగలిగింది ఒక్క ఖాదీ బోర్డు అధ్యక్షపదవి. కాని ఆస్థానంలో నున్న భాట్టంగారికేపదవి నివ్వాలో సమస్యగా తయారవుతుంది. చివరికి కాకాని గారినే ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులుగా ముఖ్యమంత్రి నిర్ణయించవచ్చును. ఐతే అందుకాయన అసంతృప్తివర్గం ఆమోదాన్ని కూడా ముందుగా పొందేయత్నం చేయవలసి వుంటుంది. లేకపోతే పోటీ తప్పక పోవచ్చును. అసంతృప్తివర్గంవారు అప్పుడే తెలంగాణాకు చెందినవారిని యీసారి ప్ర. కా. అధ్యక్షులుగా ఎన్నుకోవాలని ప్రచారం ప్రారంభించారు. దీన్ని దుర్కొనాలంటే జె. చొక్కారావుగారిని యిందుకు ఎంపిక చేయవలసివుంటుంది.

★

నెల్లూరు జిల్లాలోని ముఖ్యమంత్రివర్గల వారంతా కలిసి ముఖ్యమంత్రిగారి వద్దకు రాయబారంవెళ్ళి రాపూరు స్థానానికి పి. సి. సుబ్బారెడ్డిగారి కుటుంబానికి చెందిన వారినికాక స్థానికులైన మరెవరినైనా కాంగ్రెస్ అభ్యర్థిగా ఎంపిక చేయాలని గట్టిగా కోరారు. ఏ పరిస్థితుల్లోనైనా ఆనం సంజీవరెడ్డిగారిని అభ్యర్థిగా నిర్ణయించ కూడదని వీరు కోరారు. ఆనం సంజీవరెడ్డి విషయంలో ముఖ్యమంత్రి వారితో ఏకీభవించినప్పటికీ, "పి. సి."గారి సతీమణినికాని, ఆయన కుమారునిగాని ఎంపిక చేయవలసి ఉంటుందేమో! ఇందుకు కేంద్ర పార్లమెంటరీ బోర్డు కూడా అనుకూలంగా ఉండవచ్చునన్న భావాన్ని ముఖ్యమంత్రి వ్యక్తం చేసినట్లు కూడా తెలుస్తున్నది.

—

కూనిరాగాలు

లోకకవిష్ణై

(2 వ పేజీకొరవ)

తత్వం కాదు లోకలిస్టుది. రాసిరాని, మళ్లీ రానిండే రాని రంపానపెడ్తేనేకదా కాలేటివారు యూరినల్స్ కట్టించారు, గోడలకు తెల్లసున్నం వేయించారు.

నెల్లూరు 'నాయిస్‌న్యూసెన్సు'గూర్చి మళ్లీ మూడోసారి వ్రాయొద్దన్నారు. నిజమే. ఎన్నిసార్లు వ్రాసినా నెల్లూర్లో సినిమా బండ్ల నాయిస్‌న్యూసెన్సు మటుమాయమైతే గదా! పబ్లిక్ వీధుల్లో సినిమాబండ్లు మైక్లు పెట్టుకొని రికార్డులువేస్తూ బ్యాండుమేళాలు వాయించుకొంటూ చెవులు గిల్లెట్టుకూ వెళ్తూనేవున్నయ్. గత వారంలో కాబోలు వొక్కసారి టంకరోడ్డుమీద సినిమాబండ్లు ఆగంచేస్తూ వెళ్తుంటే వొక సబ్‌యిన్‌స్పెక్టరుగారు పట్టుకొన్నారు. మళ్ళీ మామూలుగానే పోలీసులు వదిలేస్తున్నారు. పదిరోజుల క్రితం ఏదో దిక్కుమందులాయన పబ్లిక్ ట్రాంకురోడ్డులో సొంచేసుకొని మైకు పెట్టుకొని సర్వరోగ నివారణి మందులు అమ్మకం చేసుకొంటూ అరుస్తూనే వుండినాడు— ఇరవైనాల్గుగంటలు. వీటిన్ని గూర్చి పదేపదే ఎత్తిచూపుతూ వ్రాస్తూ వుండాల్సిందే. ఒకటికి పదిసార్లు వ్రాస్తేనే గాని మన అధికారుల బధిరత్వం పోయేటట్లులేదు!

ʻ ʻ ʻ

కలెక్టరాఫీసులో వుండే కక్కసులు, యూరినల్స్ దర్శించేయోగం లోకలిస్టుకు పట్టింది మొన్నీమధ్య. క్రింది వుద్యోగులకు గామ కేటాయించిన యీ కక్కసులు జిల్లా గణాంకశాఖాధికారి కార్యాలయం దగ్గర వుండే వొక పాత కట్టడంలో వున్నవి. అంతా గబ్బుగొడ్తున్నది. కాలుపెడ్తే నే కక్కొస్తున్నది. మానవమలం అంతా అక్కడ కుక్కివేయబడి ఎండిపోయివుంది. దీన్ని శుభ్రంచేసి ఎన్ని సంవత్సరాలైందో! కుళాయి తెగి పడిపోయి ఎన్నేళ్లు కావస్తున్నదో! అక్కడెక్కడా సిటిచుక్కలేదు.

ఐదీ-సిత్యమూ పంచలాది వుద్యోగులు తిరిగే, వేలాదిప్రజలు వచ్చిపోయే నెల్లూరు కలెక్టరాఫీసులోవుండే కక్కసుల దుర్భరమైనస్థితి! ఇట్లాంటి ప్రాథమికమైన పరిశుభ్రతలే పాటించలేని మన అధికార కార్యాలయాలు ఇక పరిపాలనలో పరిశుభ్రతలేమి పాటించగలుగుతారు? కలెక్టరుగారూ యీ గబ్బు పోగొట్టండి, పుణ్యం వుంటుంది!

ఇంకో చోద్యం! కలెక్టరాఫీసు ఆవరణలో వొక వ్యాను— జిల్లా ప్లానింగ్ డెవలప్ మెంటు శాఖవారి వ్యాను— మోకాటిలోతు మట్టిలో కూరుకొనిపోయి పడివుంది, గత కొన్ని సంవత్సరాలుగా. దీన్ని బాగు చేయనూలేదు; కండెమ్‌చేసి వేలంపాటలో అమ్మనూలేదు. లోపల కొన్ని మెషినరీ భాగాలు; సీట్లు మాత్రం మటుమాయమైనాయి. మన ప్లానింగ్ డెవలప్ మెంటును అవహాస్యంచేస్తూ దిష్టిబొమ్మగా యిదిట్లా పడివుండాల్సిందేనా? కావలి ఆర్. డి వో. ఆఫీసు ఆవరణలో కూడా వొక చెవర్‌లెట్ కారు ఇట్లా ఎంతోకాలంగా ఎండకుఎండుతూ, వానకుతడుస్తూ పడివుంది. దానిగతి చూడండి.

—

ఈవారం విశేషాలు

(2 వ పేజీకొరవ)

దానిని ప్రతిపాదించడానికే అనుమతి నిరాకరించడంజరిగింది 144 - 123 వోట్ల తేడాతో. ఇది జరిగిన వొకగంటకు శాసనసభనుండి శాసనమండలికి జరగాల్సినవొక ఎన్నికలో ప్రభుత్వపక్షం— అంటే ఐక్యపక్ష ప్రభుత్వ అభ్యర్థి 193-204 వోట్ల తేడాతో వోడిపోయాడు.

ఇట్లా ప్రభుత్వపక్షానికి వరసగా రెండుసార్లు ఘోర పరాజయమే సంభవించింది. పరిస్థితి యిట్లనే కొనసాగితే ఉత్తరప్రదేశ్ కూడా 'గోయిందా' కొట్టేట్లున్నది. ఈ గొడవలతో వేగలేక ముఖ్యమంత్రి చరణ్ సింగ్ మళ్ళీ రెండోసారిగా రాజీనామా యివ్వబోతే మళ్ళీ దళంలోని పార్టీలన్నీ ఏకగ్రీవంగా రాజీనామా వుపసంహరించుకోమని గోలపెట్టాయి! కమ్యూనిస్టులు చరణ్‌సింగ్ మంత్రిత్వం నుండి నిజంగానే వైదొలగారు. ఎస్. ఎస్. పి. లు యింకా బెదిరిస్తూనే వున్నారు. చరణ్‌సింగ్ నిజంగానే వాపోవాల్సి వచ్చింది— I am a very unhappy man- అని. ఇదంతా చూస్తుంటే ఉత్తరప్రదేశ్‌కు మూడినట్లే వుంది

బీహార్‌గొడవ

బీహార్ పరిస్థితికూడా దినదినగండంలోనే పడినట్లున్నది. దాల్మియానగర్‌లో వుండే వొక చక్కెరఫ్యాక్టరీ మూసివేతను ఆధారం చేసుకొని ఎస్. ఎస్. పి. మంత్రులు నల్గురు రాజీనామాలిచ్చేస్తామని బెదిరింపుకుదిగారు. ముఖ్యమంత్రి వాళ్ళనెట్లా బుజ్జగించి రక్షణతప్పించుకొన్నారు. ఆ గండం గడిచిందిగదా అనుకుంటే కమ్యూనిస్టుమంత్రులు రాజీనామా లిస్తామంటూ రంగంలోకిదిగారు. రోజుకొకగొడవ పట్టుకుని తగవులకు దిగుతుంటే యిక ప్రభుత్వాలేమిచేస్తాయి? శాంతంగా పనిని చేయడానికి వీలులేని ప్రభుత్వాలు వుంటేనేం వూడితేనేం? హర్యానాకు పట్టినగతే బీహీకిపడ్తుందా?

పశ్చిమబెంగాల్ బడబాగ్ని

పశ్చిమబెంగాల్‌లో రావణాసురుని కాష్టంలాగా బడబాగ్ని కాలుతూనేవున్నది. అజయ్‌ముఖర్జీ బృందం తమ బలాన్ని శాసనసభలో ఋజువుచేసుకోలేక వీధుల మీదకుపడి కార్చిరికంగా ప్రవర్తిస్తున్నారు. 18 తేది నుండి రాష్ట్రవ్యాప్తంగా శాసనోల్లంఘనం-అనేపేరుతో దిద్దుపెట్టారు. దాడులు, సంఘర్షణలు, పోలీస్‌కాల్పులు, భాష్పవాయు ప్రయోగాలు, అరెస్టులు యధాలిధిగా సాగుతున్నాయి. ఈ గందరగోళంలో విద్యార్థులుకూడా సమిథలుగా తయారయ్యారు.

144 సెక్షన్ను బహిరంగంగా ధిక్కరించి స్వైరవిహారానికి దిగిన మాజీముఖ్యమంత్రి అజయ్‌ముఖర్జీ, మరిముగ్గురు మంత్రుల్నికూడా అరెస్టు చేయాల్సివచ్చింది. తమ ఓటమిని అంగీకరించేదానికి యిష్టంలేక యిట్లా అడ్డంపడి దౌర్జన్యానికి దిగితే యిక దిక్కులేదా? బెంగాల్ రాజకీయాలు యిట్లా అల్లరిపాలు కావల్సిందేనా?

—

విద్యానగర్

(5 వ పేజీ కొరవ)

వున్నతంగా— ఏ అన్నామలైవలెనో, ఏ బెనారస్‌వలెనో, ఏ పిలానీవలెనో, ఏ మణిపాల్‌వలెనో, లేక వాటికిమించో వొకనాడు విద్యానగరం భాసిల్లాలనే ఆశ, తన సంకల్పం నెరవేరగలదనేనమ్మకం ద్యోతకమవుతవి. కళాశాలకు రెండులక్షల రూపాయలు డిపాజిట్ కడితే, సంవత్సరానికి పదివేలరూపాయల వడ్డీమాత్రంవస్తుందని; ఈ నూరు ఎకరాలు కౌలుకుయిస్తే ఏటా 50 వేల రూపాయలు ఆదాయం రాగలదని; అందువల్ల ఈ క్షేత్రాన్ని స్వీకరించి దాని అభివృద్ధికి సహాయపడవలసిందిగా శ్రీ బాలకృష్ణారెడ్డి వైస్‌ఛాన్సలర్‌గారిని కోరారు. దీనిని అనుభవవ్యవసాయశాస్త్రవంతులైన శ్రీ వేమారెడ్డి శ్రీనివాసులు రెడ్డికి కౌలుకిస్తున్నామని, వారు సంవత్సరానికి ఎకరాకు రూ. 500 లవంతున సంస్థకు యివ్వగలరని ప్రకటించారు. ప్రయత్నమనేదివుంటే మనిషి సాధించలేని కార్యమంటూ వుండదనుటకు నర్సరీ స్కూలు మొదలు కళాశాలలవరకు వాకాడులో వెలసిన 19 సంస్థలే నిదర్శనమంటూ; తన ఈ కృషికి దైవబలము, సహృదయులప్రోత్సాహ ఆశీర్వాదబలాలు తోడైనవని చెప్పారు.

డాక్టరు వామనరావు, డిప్యూటీడైరెక్టరు శ్రీ సుబ్బరాజు, ఛేర్మెన్ చంద్రశేఖరరెడ్డి గారలు బాలకృష్ణారెడ్డి గారి సేవా త్యాగాలకు, దీక్షా దక్షతలకు నమోవాకములర్పిస్తూ, ఈ భీమేశ్వర వ్యవసాయ క్షేత్రం సన్య సంపన్నమై, విద్యానగర ధనాగారంగా శోభించాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్ష లందజేస్తూ మాట్లాడారు.

ఈ వ్యవసాయ క్షేత్రాన్ని పదరపెడుతుంటే బయల్పడిన 2½ అడుగుల ఎత్తున్న భీమేశ్వరుని, 1½ అ. నాగప్రతిష్ఠ విగ్రహాలను అందరూ చూచారు.

—వా. బి.

జమీన్‌రైతు

సంవత్సరం చందా	రు. 12-00
6 మాసములకు	,, 7-00

అంతకు తక్కువకాలమునకు పంపబడదు.

21-12-67 గురువారంనుండి

నెల్లూరు శ్రీ లీలామహల్‌లో

గోల్డ్‌ఫింగర్



జేమ్సుబాండ్ నటించిన

అసలైన గూఢచారి కలర్‌చిత్రం

==గమనించండి==

మీ వ్యవసాయోత్పత్తికి సాధన యంత్రములు:	మీ వ్యవసాయ సస్యరక్షణ క్రిమిమారక రసాయనములు,
ఎస్కార్టు ట్రాక్టర్లు—అందుకు సరియగు సాధనములు,	సిబావారి
రాజదూత్	కుమాన్—కొసాన్—థిమాన్
మోటారుసైకిళ్లు—స్కూటర్లు	క్రాన్—సువాన్ అత్యంత ఉపయోగకరములు
ప్రఖ్యాతిగాంచినవి.	ప్రఖ్యాతిగాంచినవి.
నెల్లూరు—చిత్తూరు—కడప, కర్నూలు—జిల్లాలలో అధికారము పొందిన సేల్సు, సర్వీసు, స్పేరుపార్ట్సు డీలర్లు.	పలయవారు నెల్లూరుజిల్లా డీలర్లు:
రావు సన్స్	ఫారం కెమికల్సు
H. O. VIJAYAWADA-3.	H. O. GUNTUR-3.

Nellore Branch:

రామసుబ్బయ్యవీధి—నెల్లూరు-1.

Grams: Farming. Phone: 634.

క్రిస్టమస్ - రంజాన్ - పొంగల్ పండుగలకు అనేక నరికొత్త రకములు

మోడరన్ స్టోర్సు

ట్రంకురోడ్డు - నెల్లూరు

డీలర్సు:-

బెన్ని - మెట్టూరు - D.C.M

ఫోన్ : 421

G E C

'అన్సమ్' బల్బులు, ట్యూబ్‌లైట్లు, రేడియోలు, ట్యాన్సిస్టర్లు, మోటార్లు 'X tralite' ఫ్యాన్లు, 'EXIDE' బ్యాటరీలు, వాటర్ హీటర్లు Etc., Etc.,

రావు అండ్ గుప్తా

ట్రంకురోడ్డు - నెల్లూరు

జిల్లాఅంతటా సబ్‌డీలర్లు కావలెను

Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)